# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 78 | హైదరాబాద్ | సోమవారం 08-09-2025 | పేజీలు : 12 | వెల : 1.00





ఏ క్షణంలో అయినా వెనుజువెలాపై అమెరికా దాడి!

# ఆరోగ్య శాఖలో... అవినీతి అనారోగ్యం..




వైద్యం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు..కానీ ఆ హక్కును కాలరాస్తున్నారు కొందరు అవినీతి వైద్యశాఖ అధికారులు, ఉద్యోగులు..ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే..అడుగడుగునా లంచాలు ఇవ్వాల్సిందే.. ఏదైనా అత్యవసరం అయితే అక్కడ విధులు నిర్వహించే వైద్యులు నడుపుతున్న ప్రవేట్ ఆసుపత్రులకు వెళ్లి లక్షలు చెల్లించాల్సిందే.. తగిన సౌకర్యాలున్నా వాటిని ఉపయోగించడంలో కొందరు వైద్యులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.. ప్రజలు కట్టే పన్నులతో లక్షల్లో జీతాలు తీసుకుంటున్న డాక్టర్లు.. అవి సరిపోవన్నట్లు ప్రైవేట్ ప్రాక్టీస్ చేస్తున్నారు.. జలగల్లా పీడిస్తూ జనాలను దోచుకుంటున్నారు.. ప్రభుత్వాలు సైతం వీరిపట్ల ఉదాసీనత ప్రదర్శిస్తుండటంతో వారిని నిలువరించేవారు లేక ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నకిలీ మందులను రోగులకు ఇస్తున్నారు.. అసలు మందులను దారిమళ్లిస్తున్నారు.. మెడికల్ మాఫియాతో చేతులు కలిపిన ప్రభుత్వ వైద్యులు తమ బాధ్యతలను అక్రమ సంపాదనకు అమ్ముకుంటున్నారు.. ఇక ఎలాంటి నిబంధనలు పాటించకుండా నడుస్తున్న ప్రైవేట్ వైద్యశాలలను అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు.. ఆసుపత్రుల్లో అగ్నిప్రమాదాలు జరిగి ఆహుతైన ఎన్నో ప్రాణాలు.. అలాంటి ఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నా వీరికి పట్టదు.. కార్పొరేట్ వైద్యం కర్కశంగా వేస్తున్న విషపు కాట్లు అమాయకుల జీవితాలను అర్ధాంతరంగా ముగిసిపోయేలా చేస్తున్నాయి.. ధన్వంతరి వారసులం అని చెప్పుకుంటున్న వైద్యులు సిగ్గుతో తలదించుకోవాలి.. ప్రజల కోసం ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలు కళ్ళు తెరవాలి.. మహోన్నతమైన ఆరోగ్యశాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు, డాక్టర్లు ఇసుమంతైనా ఇంగితజ్ఞానం తెచ్చుకుని పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

- అమాయకుల ప్రాణాలతో ఆటలాడుతున్న అత్యున్నత వ్యవస్థ..
- లంచాల మత్తుతో ఐసీయూలో పడుకున్న అధికారగణం..
- మెడికల్ మాఫియాతో అంటకాగుతున్న దుర్మార్గం..
- నకిలీ మందులు, నకిలీ వైద్యాల పరంపర..
- కార్పొరేట్ వైద్య సంస్థలకు వంతపాడుతున్న ప్రభుత్వాలు..
- ప్రభుత్వ వైద్యాన్ని అటకెక్కించిన దౌర్భాగ్యం..
- బ్రతికే హక్కును కోల్పోతున్న సామాన్యులు, నిరుపేదలు..
- ప్రభుత్వ డాక్టర్లకు లక్షల్లో జీతాలిస్తూ.. అలక్ష్యంతో నిర్వహణ..
- గవర్నమెంట్ ఆసుపత్రి అంటేనే పారిపోతున్న ప్రజానీకం..
- కమిటీలు, కమిషన్లు, లక్షల్లో కలెక్షన్లు ఇదే ప్రస్తుత పరిస్థితి..
- తీవ్రమైన అనారోగ్యం ఏర్పడితే.. ఆస్తులు అమ్ముకోవాల్సిందే..
- ఎన్నో దేశాల్లో వైద్యం ఉచితం.. మనకేమో ఇది పెద్ద ప్రసహనం..
- అవినీతిలో కూరుకుపోయిన వైద్యశాఖ ప్రక్షాళన కోసం పోరాటం సాగిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..




## నేటి భారతం

- మీరు మరొకరిలా చేయగలరా లేదా అన్నది కాదు ముఖ్యం..
- మీరు మీ పూర్తి సామర్థ్యం వెలికి తీయగలరా లేదా అన్నదే ప్రశ్న.
- మీరు కేవలం మీ శరీరం మీదే కృషిచేసి, దానిని స్థిరంగా కూర్చోబెట్ట గలిగితే అది సరిపోదు.
- మీరు మీ మనసునీ, భావోద్వేగాలనూ, శక్తినీ కూడా స్థిర పరచాలి.
- ఒక్కటి గుర్తుపెట్టుకోండి.. మీరేమి చేస్తున్నా సరే, అది అందరి శ్రేయస్సుకా లేక అది మీ కొరకా అని ఒకసారి సరిచూసుకోండి.
- ఒకవేళ అది మీకోసమే అయితే మీరది చేయకూడదు.
- ఇది మీకు నచ్చకపోయినా ఇదే సత్యం.. ఇదే అవసరం..




## ఒవైసీకి థాంక్స్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి

- ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం మద్దతు
- మద్దతు ప్రకటించిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ
- ఒవైసీకి ఫోన్ చేసి మద్దతు కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సోషల్ మీడియా వేదికగా ఒవైసీకి ధన్యవాదాలు తెలిపిన సీఎం
- ఇంకా ఏ నిర్ణయం తీసుకోని బీఆర్ఎస్ పార్టీ

## గురుకులాలను నరక కూపాలుగా మార్చారు

: రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్

- కాంగ్రెస్ పాలనలో గురుకులాల పరిస్థితి దయనీయం అంటూ హరీశ్ రావు ఫైర్
- సీఎం రేవంత్ రెడ్డి హామీలు నీటిమూటలయ్యాయని విమర్శ
- కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శమని వ్యాఖ్య
- సిబ్బంది జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్



రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థల పరిస్థితిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గురుకులాలు నరక కూపాలుగా మారాయని ఆయన తరువాయి 12లో




## చంద్రగ్రహణం ఎఫెక్ట్..

మూతపడిన తిరుమల శ్రీవారి ఆలయం

- నేడు చంద్రగ్రహణం
- సుమారు 12 గంటల పాటు నిలిచిపోనున్న శ్రీవారి దర్శనం
- రేపు తెల్లవారుజామున 3 గంటలకు తిరిగి తెరుచుకోనున్న ఆలయం

## రాష్ట్రపతికి ప్రధాని బ్రీఫింగ్

మోదీ పాటిస్తున్న సంప్రదాయం.. రాజీవ్ గాంధీ విస్మరించిన వైనం!

- విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ప్రధాని మోదీ భేటీ
- ప్రతి పర్యటన తర్వాత రాష్ట్రపతికి వివరించడం మోదీకి అలవాటు
- మోదీ తీరును రాజీవ్ గాంధీతో పోల్చిన ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త గురుమూర్తి
- నాటి రాష్ట్రపతి జైల్ సింగ్‌ను రాజీవ్ అవమానించారని ఆరోపణ
- ఆ తర్వాతే రాజీవ్ ప్రభుత్వం కుంభకోణాల్లో కూరుకుపోయిందని గురుమూర్తి వ్యాఖ్య
- రాజ్యాంగ వ్యవస్థల పట్ల మోదీ గౌరవాన్ని ఇది చూపిస్తోందని విశ్లేషకుల అభిప్రాయం



దేశ ప్రధాని ఒక ముఖ్యమైన విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన తర్వాత, ఆ వివరాలను రాష్ట్రపతికి తెలియజేయడం అనేది ఒక గౌరవప్రదమైన సంప్రదాయం. అయితే, ఈ చిన్న ప్రోటోకాల్‌ను పాటించడం, విస్మరించడం మధ్య దేశ రాజకీయాలపై ఎంతటి ప్రభావం ఉంటుందో చరిత్ర స్పష్టంగా చూపిస్తోంది. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ ఈ సంప్రదాయాన్ని నిబద్ధతతో పాటిస్తుండగా, ఇదే విషయాన్ని విస్మరించి నాటి ప్రధాని రాజీవ్ గాంధీ తీవ్ర తరువాయి 12లో

## స్థానిక సమరమే లక్ష్యం..

15న కామారెడ్డిలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై విజయోత్సవ వేడుక
- హాజరుకానున్న రాహుల్ గాంధీ, ఖర్గే, సీఎం సిద్ధరామయ్య
- స్థానిక ఎన్నికలే లక్ష్యంగా బీసీ వర్గాలను ఆకట్టుకునే వ్యూహం
- లక్ష మందికి పైగా జనసమీకరణకు పార్టీ ప్రణాళిక




## వరంగల్‌లో థ్రిల్లర్ సీన్..

భారీ వర్షంతో వరదలో చిక్కుకున్న బస్సులు.. ప్రయాణికుల ఆర్తనాదాలు!






## ట్రంప్ దుందుడుకు చర్యలు...

ఐటీ సంస్థలకు కేంద్రం భరోసా 11లో

# సంపాదకీయం

## మనిషి 150 ఏళ్లు బతకొచ్చా...

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య అమరత్వం గురించి చర్చకు రావడం ఆసక్తిని రేపుతున్నది. అవయవ మార్పిడి ద్వారా ఎవరికైనా అమరత్వం సాధ్యమేనా? ఈ ఆసక్తికర చర్చ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య జరిగింది.బీజింగ్‌లో మిలిటరీ కవాతు సందర్భంగా వీరిద్దరూ కలుసుకున్న వేళ చర్చకు వచ్చిన అనూహ్యమైన అంశమిది.పుతిన్ మాట్లాడిన విషయాలను ఆయన అనువాదకుడు మాండరిన్ భాషలో జిన్‌పింగ్‌కు వివరించారు."మానవ అవయవాల మార్పిడి పదేపదే జరుగుతోంది. దీనివల్ల వయసు మీద పడుతున్నా యవ్వనవంతులు అవుతున్నారు. బహుశా వృద్ధాప్యాన్ని దూరంగా ఉంచొచ్చు""ఈ శతాబ్దంలో మనిషి 150 ఏళ్లవరకు జీవించడం కూడా సాధ్యం కావచ్చని అంచనా వేస్తున్నారు" అని కూడా ఆయన చెప్పారు.షాంఘై సదస్సు సందర్భంగా బీజింగ్‌లో నిర్వహించిన మిలిటరీ కవాతు సందర్భంగా భేటీ అయిన ఈ ఇద్దరు అవయవాల మార్పిడి అంశంపై హా ట్ మైక్‌లో చర్చించుకున్నట్లు తెలుస్తోంది. పుతిన్ మాట్లాడిన విషయాలను ఆయన అనువాదకుడు మాండరిన్ భాషలో జిన్‌పింగ్‌కు వివరించడం గమనార్హం.'ఇటీవలే మానవ అవయవాల మార్పిడి పదేపదే జరుగుతోంది. దీనివల్ల వయసు మీద పడుతున్నప్పటికీ యవ్వనవంతులుగానే కనిపిస్తున్నారు. బహుశా వృద్ధాప్యాన్ని దూరం చేసి అమరత్వం సాధించేందుకు అవయవాల మార్పిడి ఉపయోగపడుతుందేమో' అని పుతిన్ వివరించారు. అయితే ఈ విషయాలేవి బయటికి రాకుండా వారిద్దరు చిరునవ్వుతో ఏదో సరదా సంభాషణ జరుగుతున్నట్లుగా నటించారు.కానీ సామాజిక మాధ్యమం పుణ్యమా అని వీరి మాటలు బయటకు రావడం గమనార్హం. ప్రస్తుతం పుతిన్, జిన్‌పింగ్‌ల వయస్సు 72 ఏళ్లు. ఈ ఇద్దరు తమ దేశాలకు శాశ్వత అధ్యక్షులుగా ఉండాలని తాపత్రయపడేవాళ్లే. తన అధికారం నిలబెట్టుకోవడం కోసం పుతిన్ 2036 వరకు, అంటే అతనికి 83 సంవత్సరాలు వచ్చే వరకు రష్యాకు అధ్యక్షుడిగా ఉండేలా రాజ్యాంగాన్ని మార్చేయడం గమనార్హం.మరోవైపు జిన్‌పింగ్ కూడా 2018లోనే చైనా అధ్యక్ష పదవికి కాలపరిమితి తొలగించి బతికున్నంత వరకు తానే అధ్యక్షుడిగా ఉండేలా వీలు కల్పించుకున్నారు. బతికినంత కాలం తామే అధ్యక్షులుగా కొనసాగాలని భావించిన వీళ్లు అమరత్వం గు రించి మాట్లాడుకోవడం పెద్ద విషయమే కాదు. మరి అవయవ మార్పిడి తో అమరత్వం సాధ్యమేనా అన్న విషయం ఆరా తీస్తే.. అవయవ మార్పిడి ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలబడ్డాయి.ఎన్‌హెచ్‌ఎస్ బ్లడ్ అండ్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రకారం.. గత 30 సంవత్సరాల్లో ఒక్క యూకేలోనే అవయవ మార్పిడి ద్వారా లక్ష మంది ప్రాణాలను రక్షించినట్టు తె లుస్తోంది.జర్నల్ ఆఫ్ మెడికల్ ఎకనామిక్స్‌లో ప్రచురితమైన పరిశోధన ప్రకారం మూత్రపిండాల సగటు ఆయుర్దాయం 15 నుంచి 20 సంవత్సరాలు, కాలేయం 20 సంవత్సరాలు, గుండె 15 సంవత్సరాలు, ఊ పిరితిత్తులు 10 సంవత్సరాలు అని తేలింది.పుతిన్, జిన్ పింగ్‌లు కూడా బహుశా బహుళావయాల మార్పిడి గురించే మాట్లాడుకొని ఉంటారు. చివరగా ఇదే సైనిక కవాతు ప్రదర్శనలో ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ పాల్గొన్నారు. అయితే పుతిన్ భేటీ అనంతరం చోటుచేసుకున్న పరిణామాలు ఆశ్చర్యపరిచాయి.కిమ్ వెళ్లిపోగానే.. వారు కూ ర్చున్న ప్రదేశం వద్దకు ఇద్దరు వ్యక్తుల్లో ఒకరు కిమ్ కూర్చున్న కుర్చీని అదే పనిగా శుభ్రం చేస్తే, మరొకరు ఆయన వాడిన గ్లాస్‌ను జాగ్రత్తగా తీసుకెళ్లిపోయాడు.కిమ్‌కు సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు ఆ ప్రాంతంలో లే కుండా, ఆయన డీఎన్ఏ ఎవరికీ చిక్కకుండా ఇలా వ్యవహరించి ఉ ంటారు. ఇప్పుడు శరీరం తిరస్కరించని అవయవాలను సృష్టించే పనిలో శాస్త్రవేత్తలు నిమగ్నమయ్యారు. ఇందుకోసం జన్యుమార్పిడి చేసిన పందులను దాతలుగా వినియోగిస్తున్నారు.మానవ శరీరానికి సరిపోయే ట్రాన్స్‌ప్లాంటెడ్ అవయవాన్ని తయారుచేసేందుకు సీఆర్ఐఎస్‌పీఆర్ అని పిలిచే జన్యు ఎడిటింగ్ సాధనంతో పందిలోని కొన్ని జన్యువులను తొలగించి, మానవ జన్యువులను జోడించారు.ఇందుకోసం ప్రత్యేకమైన పందులను పెంచుతున్నారు. వాటి అవయవాల సైజు మనుషులకు సరిపోవడమే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు.ఈ రంగం ఇంకా ప్రయోగాత్మక దశలోనే ఉన్నా, గుండె, కిడ్నీ ఆపరేషన్లు జరిగిపోయాయి. ఈ ఆపరేషన్ల కోసం అంగీకరించిన ఇద్దరు వ్యక్తులు ట్రాన్స్‌ప్లాంటేషన్ మెడిసిన్ రంగంలో మార్గదర్శకులుగా నిలిచిపోతారు. వారిద్దరూ మరణించినప్పటికీ ఒక జాతికి చెందిన కణాలు, కణజాలాలు, అవయవాలను మరో జాతిలోకి ప్రవేశపెట్టడానికి ఉపయోగపడే అడ్వాన్స్ జెనోట్రాన్స్‌ప్లాంటేషన్‌కు సహాయకారులుగా నిలిచారు.మరోపక్క మానవ కణాలనుంచే కొత్త అవయవాలను సృష్టించే పద్ధతి కూడా పెరుగుతోంది. శరీరంలోని ఏ కణంలోనైనా, కణజాలంలోనైనా పెరిగే సామర్థ్యం స్టెమ్ సెల్స్‌కు ఉంది.డిసెంబర్ 2020 లో యూకే పరిశోధకులు (యుసిఎల్ ఫ్రాన్సిస్ క్రిక్ ఇన్‌స్టిట్యూట్) మానవ రోగ నిరోధక వ్యవస్థలో ముఖ్యభాగమైన థైమస్‌ను సృష్టించడంలో విజయం సాధించారు. మూలకణాలు, బయో ఇంజినీరింగ్ స్కాఫోల్డ్ సాయంతో దీన్ని రూపొందించారు. దీనిని ఎలుకలకు అమర్చినప్పుడు, ఇది బాగా పనిచేస్తున్నట్టు కనిపించింది.రోగి కణజాలం నుంచి మూలకణాలను ఉపయోగించి మానవ పేగులోని ఒక భాగాన్ని పెంచినట్లు లండన్‌లోని గ్రేట్ ఆర్మండ్ స్ట్రీట్ హాస్పిటల్ శాస్త్రవేత్తలు తెలిపారు.ఈ సాంకేతికత ఏదో ఒక రోజు పిల్లల పేగులలో సమస్యలను పరిష్కరించడానికి బాటలు పరుస్తుంది. కానీ ఈ పరిశోధన వ్యాధుల చికిత్స కోసమే కానీ, ప్రజల ఆయుర్దాయాన్ని 150 సంవత్సరాలకు పెంచడానికి కాదు.గతంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్‌తో భేటీ అయిన అనంతరం ఇలాంటి జాగ్రత్తలే తీసుకున్నారని సమాచారం.ఆయన మలాన్ని తీసుకెళ్లడానికి ప్రత్యేకంగా ఒక సూట్‌కేసుతో బాడీగార్డులు రావడం గ మనార్హం. తమ ఆరోగ్యానికి సంబంధించిన విషయాలు బయటపడ కుండా ఉండేందుకే ప్రపంచ నేతలు ఇలా జాగ్రత్తలు పాటిస్తున్నారేమో!

## గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక పూజలు

### కాలనీ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు

**మేడిపల్లి, భారత శక్తి ప్రతినిధి, సెప్టెంబర్ 7 :**మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం చెంగిచెర్ల MLR కాలనీ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో,కన్నుల పండుగగా నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఆఖరి ఘట్టమైన నిమజ్జన కార్యక్రమం సందర్భంగా కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణను ప్రారంభించారు, అనంతరం గణపతి లడ్డు వేలం పాటలో పాల్గొని లడ్డు దక్కించుకున్న భక్తులకు వినాయక లడ్డును అందించారు. లడ్డు దక్కించుకున్న వారు...



పిల్లి అనూష శ్రీకాంత్ 4,86,000 కు లడ్డున కైవసం చేసుకున్నారు. అలాగే ఈ సంవత్సరం గణపతి ఉత్సవాలకు పెద్ద, చిన్న విగ్రహం దాత...వినాయక చవితి రోజు ప్రసాదం దాత మూల రాధిక క్రాంతి కుమార్ రెడ్డి 5th లెఫ్ట్, స్వామివారికి నిమర్జనం రోజు డీజే స్పాన్సర్ ఇస్లావత్ దుర్గా మాధవరావు 9%ష్ర% లెఫ్ట్. కేతిరెడ్డి స్వర్ణలత శశిధర్ రెడ్డి పట్టు వస్త్రము 38,000 దక్కించుకున్నారు. బొబ్బల రజిత శ్రీనివాస్ రెడ్డి 52వేలకు గణనాథుని హుండి దక్కించుకున్నారు. వారికి వారి కుటుంబ సభ్యులకు గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాం. ఈ సందర్భంగా శ్రీ విఘ్నేశ్వరుని సకల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆ గణనాథున్ని వేడుకున్నట్లు తెలిపారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులుకేతిరెడ్డి శశిధర్ రెడ్డి కన్వీనర్, దేవరాజ్, కో కన్వీనర్, విజయేందర్ రెడ్డి, అనంతరెడ్డి ట్రెజరర్, అలగింజీ కిషోర్ నాయుడు, బొబ్బల శ్రీనివాసరెడ్డి, మూల క్రాంతి రెడ్డి, దుర్గాప్రసాద్, యజ్ఞ దత్తు, నవీన్, రామ్ కుమార్, సతీష్ కుమార్, శివారెడ్డి, ఉపేందర్, విజయ్, రాజారెడ్డి, రాములు, రాజు యాదవ్, అమరేందర్ రెడ్డి, వివిధ కాలనీలా అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మునగనూరు శివసాయి రాం కాలనీ రోడ్ నెంబర్ 3లో ఘనంగా నిమజ్జనం ఏర్పాట్లు..





లమునగనూరు, (భారత శక్తి) సెప్టెంబర్ 7 : శివ సాయిరాం కాలనీ రోడ్ నెంబర్ 3 లో ఘనంగా నిమజ్జనం ఏర్పాట్లను కాలనీ మహిళలు అత్యంత సంతోషకరంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. మహిళలు డ్రెస్ కోడ్ తో ఆనందంగా కోలాటాలు, డాన్సులు, ఆటపాటలతో మునిగితేలారు.

## రామకృష్ణ మట్ ఆధ్వర్యంలో పోల్కంపేట్ రైతువేదికలో మెడికల్ క్యాంప్..

కామారెడ్డి జిల్లా, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 07: జిల్లాలో అధిక వరదలు సంభవించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆహ్వానం మేరకు వరుసగా రెండవ రోజు ఆదివారం జిల్లాలో రామకృష్ణ మట్ ఆధ్వర్యంలో లింగంపేట మండలంలోని పోల్కంపేట్ రైతువేదికలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో పోల్కంపేట్, పోల్కంపేట్ తండా, కోమటిపల్లి పోతాయిపల్లి, కన్నాపూర్, సుమారు 252 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి దగ్గు, జలుబు,నొప్పులు, బిపి, షుగర్ తదితర వ్యాధులకు మెడిసిన్ అందించారు.

ఈ కార్యక్రమంలో రామకృష్ణ మట్ ప్రతినిధులతో పాటు ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి, స్థానిక తాసిల్దార్ ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి పట్టణంలోని జి.ఆర్ కాలనీలో రామకృష్ణ మట్ వారు వైద్య శిబిరం నిర్వహించి జిఆర్ కాలనీకి చెందిన 63 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలందించారు.



రామారెడ్డి మండల కేంద్రంలో రామకృష్ణ మట్ వారు నిర్వహించిన వైద్య శిబిరంలో 125 మందికి వైద్య సేవలు అందించారు.

## జంగంపల్లిలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల

### పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రుల పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి



కామారెడ్డి జిల్లా, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 07: కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం జంగంపల్లిలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వారు విద్యార్థినులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రులువిద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, విధిగా మెనూ పాటించాలని అధికారులకు సూచించిన మంత్రులు, పాఠశాలలో బుష్ క్లియర్ చేయాలని తెలిపారు.



విద్యార్థులకు పాఠ్యప్రణాళిక ఎక్కడి వరకు పూర్తయింది అడిగి తెలుసుకున్నారు.ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని నిర్దేశించుకొని విజయం దిశగా సాగాలని సూచించారు. విద్యార్థినులు మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లో నైపుణ్యాలు నేర్చుకోవాలని, క్రీడల్లో రాణించాలని సూచించారు. విద్యార్థులకు విధిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.

## బాలాపూర్ గణేష్ లడ్డూ ను దక్కించుకున్న లింగాల దశరథ గౌడ్




బాలాపూర్, మహేశ్వరం, సెప్టెంబర్ 7 ( భారత శక్తి ప్రతినిధి ):బాలాపూర్ గణేష్ ఉత్సవాల్లో భాగంగా జరిగిన లడ్డూ వేలంలో 35 లక్షల రూపాయల విలువైన లడ్డూను విజయవంతంగా దక్కించుకున్న హైదరాబాద్ కర్మాన్ ఘాట్ ప్రాంతానికి చెందిన లింగాల దశరథ్ గౌడ్.ఈ సందర్భంగా ఆయన ఈరోజు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్. రాంచంద్రరావుని గౌరవప్రదంగా, మర్యాదపూర్వకంగా కలుసుకుని లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి పుణ్యకార్యాల్లో మరింత భాగస్వామ్యం అవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంపాపేట్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మునగనూరు శివ సాయిరాం కాలనీ నూతన కమిటీ ఏర్పాటు



మునగనూరు, ( భారత శక్తి) సెప్టెంబర్ 7 : మునగనూరు శివ సాయిరాం కాలనీలో నూతనంగా ఏర్పాటు చేయబడిన కమిటీకమిటీ సభ్యులుగా అధ్యక్షుడు కె. సోమయ్య, ఉపాధ్యక్షుడు లాహు జనరల్ సెక్రటరీ శివ కుమార్ రెడ్డి,జాయింట్ సెక్రటరీ కోటేశ్వర్ రావు, కోశాధికారి :రామేశ్వర్ రెడ్డి, కమిటీ సబ్యులు సందీప్,క్రాంతి,వెంకటేష్, రాజ్ కుమార్, భరత్ కుమార్, బి. రవీంధర్ నాయక్, ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా నిమజ్జనం ఏర్పాట్లు..



మునగనూరు, (భారత శక్తి )సెప్టెంబర్ 7 : మునగనూరు శివ సాయిరాం కాలనీలో జరిగిన నిమజ్జనం ఏర్పాట్లు,ఆటపాటలు, కోలాటాలు, చిన్న పెద్ద ఆడ మగ అనే తేడా లేకుండా కాలనీవాసులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కాలనీ మహిళలు డ్రెస్ కోడ్ తో కోలాటంలో, పాల్గొన్నారు. ఈ కోలాట కార్యక్రమంలో అందరి ని ఉత్తేజపరిచిన డాన్స్ మాస్టర్ సోమ నరసయ్య తను డాన్స్ తో మహిళ లందరిని కోలాటంలో ఉత్తేజపరిచి, నిమజ్జనం ఏర్పాట్లలలో పాలుపంచుకున్నారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గుత్తా లక్ష్మి వెంకటరెడ్డి, మునగనూరు కౌన్సిలర్లు తాళ్లపల్లి సంగీత మోహన్, వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, నక్క రాధిక శ్రీనివాస్ గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు

## ఈనెల 15వ తారీఖున కామారెడ్డిలో జరిగే బీసీ బహిరంగ సభతో కేంద్రం దిగి రావాలి..



కామారెడ్డి జిల్లా, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 7 : కామారెడ్డి పట్టణంలోని శుభం కన్వెన్షన్ హాలులో నిర్వహించిన బీసీ బిల్లు సభ గురించి ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథులుగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సీతక్క, పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, వాకిటి శ్రీహరి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,బీసీ ఉద్యమానికి ఊపిరి పోసింది సీఎం రేవంత్ రెడ్డి అని తెలిపారు. బీసీ డిక్లరేషన్ బిల్లు కామారెడ్డి లోని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది, మరి అదే కామారెడ్డిలో అమలు చేసి సంబరాలు చేసుకుంటుంది. కామారెడ్డిలో ఇచ్చిన వాగ్దానం అమలు కాబోతున్న సందర్భంగా కామారెడ్డి ప్రజలది, నా అదృష్టంగా భావిస్తున్నాం,ఈ భారీ బహిరంగ సభను బీసీలు అనే కాకుండా ప్రతి ఒక్కరు హాజరై దీన్ని విజయవంతం చేయాలి,ఈ సభలో జాతీయ నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం పాల్గొంటుంది న్నారు. బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ తోనే ఎన్నికలకు పోతాం దేశానికే ఆదర్శంగా నిలబడతాం,బిజెపి మెడల్ వంచుతాం, బీసీ రిజర్వేషన్ అమలు చేసి చూపెడతాం,ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ,కామారెడ్డి పట్టణం భారీ వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొందని, సీఎంతో పాటు తాను కూడా ఏరియల్ సర్వేకు వచ్చానని, వాతావరణం అనుకూలించక ఇక్కడ దిగలేకపోయా మన్నారు.నేను పిసిసి అధ్యక్ష బాధ్యతలు చేపట్టి 15వ తేదీన సంవత్సరం కావస్తుంది. అదే 15వ తేదీన బీసీ రిజర్వేషన్ అమలుపై సంబరాలు జరిపేందుకు సభ నిర్వహిద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని గుర్తు చేసారు.1930 తర్వాత కుల సర్వే జరిగింది, తెలంగాణలో మాత్రమేనన్నారు. కుల సర్వేలో బిసిలు 56.33 శాతం, ఎస్టీలు 15 శాతం, ఎస్సిలు 10 - 20 శాతం, అగ్రవర్ణాలు 10 -15 శాతం ఉన్నట్టు శాస్త్రీయ బద్దంగా చేపట్టిన సర్వేలో తేలిందన్నారు. కాంగ్రెస్ పార్టీలబిసిలు కాకుండా ఇతర నాయకులు ఉన్నా బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలిపారని, అది కాంగ్రెస్ పార్టీ సిద్దాంతమని పేర్కొన్నారు.స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు విద్య, ఉపాధి లో 42 శాతం కల్పిస్తూ తీర్మానం చేసిందన్నారు. ఈ బిల్లు చట్టం కాకుండా బీజేపీ నాయకులు అపుతున్నారని ఆరోపించారు. బీసీ బిల్లు ఆపుతున్న నాయకుల భరతం పట్టడానికి, వారి భాగోతం బయట పెట్టడానికే కామారెడ్డి సభ నిర్వస్తున్నామన్నారు. బిజెపికి దేవుడి పేరు లేనిదే వాళ్లకు ఓట్లు రాలవన్నారు. శ్రీరాముడు, శివుడు, ఆంజనేయుని పేర్లతో తప్ప అభివృద్ధిపై ఓట్లు అడిగే పరిస్థితి లేదన్నారు. ఆరు గ్యారెంటీలపై హామీ ఇస్తే ప్రజలు గెలిపించారని తెలిపారు. అదే సభలో బిసిలను ఆదుకుంటామని చెప్పామని, మూడు చట్టాలు తెచ్చామన్నారు. బీసీ బిల్లు ఆపాలని కేంద్రంలోని నాయకులు చూస్తున్నారు. ఆపినా ఆపకపోయినా అసెంబ్లీలో బీసీ బిల్లుపెట్టి బీసీ గుండెల్లో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చివరస్థాయి వరకు నిలిచిపోతారన్నారు. చిత్తశుద్ధితో ప్రయత్నం చేశామని, మూడు బిల్లులు ఇచ్చామని, స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని మంత్రులు చెప్తే తాము నచ్చజెప్పి స్థానికంగా ఎంత ప్రామాణికమో బీసీలకు 42 శాతం అంతకంటే ప్రామాణికమని చెప్పి రిజర్వేషన్లు అమలు చేసాకే ఎన్నికలకు వెల్దామని చెప్పామన్నారు. బండి సంజయ్ పుట్టుకతోనే మునూరు కాపు అయినా ఏది కూడా బీసీ బిడ్డగా లేదని, అందుకే ఆయన దేశ్ ముఖ్ లా వ్యవహరిస్తున్నారని చెప్పారన్నారు. తానేదో సెక్యూరిటీ కోసం ఈ మాటలను అంటున్నానని బండి సంజయ్ అన్నారని, బండి సంజయ్ రా, ఇద్దరం సెక్యూరిటీ వదిలి జనాల్లో తిరుగుదాం. ప్రజలు ఎవరిని గుర్తిస్తారో చూద్దామని సవాల్ విసిరారు. ఇవాళ మోదీని పట్టుకుని బిల్లు ఆపుతారేమో మరొక మూడేళ్ల తర్వాత ప్రధానిగా రాహుల్ గాంధీ అవుతారు, బాజాప్త బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని అన్నరు. జిల్లా కోడలిగా కవితను అభిమానిస్తామని, లిక్కర్ రాణిగా తెచ్చిన చెడ్డపేరు జిల్లా అంతా బాధపడేలా ఉందన్నారు.ఈరోజు బిఆర్ఎస్ లో జరుగుతున్న గొడవ అంత పంపకాల్లో అవకతవకవల్ల ఇక బిఆర్ఎస్ పార్టీ కథ ముగిసినట్టేనన్నారు.ఈ నెల 15 న కామారెడ్డిలో నిర్వహించే సభ ప్రతిష్టాత్మకమైందని, ఒక్కో కార్యకర్త 100 మందిని తీసుకువచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణంలో ఈ నెల 15 న నిర్వహించే సభ కనీవినీ ఎరుగని రీతిలో ఉంటుందని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జనగణన, కులగణన శాస్త్రీయ బద్దంగా చేశామని తెలిపారు ప్రతిపక్షాలు ఎన్ని కారుకూతలు కూసినా, కుట్రలు చేసినా, గుడ్డ కాల్చి మీద వేసినా చిత్తశుద్ధితో బీసీ బిల్లు తీర్మానం చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా ముందుకు వెళుతున్నామన్నారు. సభను విజయవంతం చేయడానికి లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని కోరారు.మంత్రి సీతక్క మాట్లాడుతూనిజాయితీ, నిబద్ధతతో బీసీ రిజర్వేషన్ అమలు,నీతి, నిజాయితితో, నిబద్ధతతో బీసీ రిజర్వేషన్ అమలు చేస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. రాష్ట్రం పంపిన బిల్లును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకుంటూ రాజకీయం చేస్తుందన్నారు. కులగణనలలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొనలేదన్నారు. సోషల్ ఇంజనీర్, సోషల్ జస్టిస్ జరగాలని బీసీలకు పదవుల పంపకం చేశామని, బీసీలంతా కంకనబద్ధులై సభకు తరలిరావాలని కోరారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,బీసీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదిస్తూ తీర్మానం చేసామన్నారు. తీర్మానాన్ని ఆమోదం కోసం గవర్నర్ కు పంపిస్తే అక్కడినుంచి రాష్ట్రపతి ఆమోదం కోసం వెళ్ళిందని, బిల్లు ఆమోదం చేయకుండా కేంద్రం మోకాలడ్డు పెడుతోందని తెలిపారు. బీసీల రాజకీయ ఎదుగుదలకు సబంధించిన బిల్లును కేంద్రం ఆపొద్దన్నారుమంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, హామీని నిలబెట్టుకున్నాం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని కామారెడ్డి ద్వారా ఎన్నికల్లో ప్రకటించామని, ఇచ్చిన హామీ ప్రకారం తీర్మానం చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. బిల్లు ఆమోదం కోసం గవర్నర్ కు పంపితే దానిని కావాలని రాష్ట్రపతికి పంపారన్నారు. బిల్లు ఆమోదం కోసం జంతర్ మంతర్ వద్ద ధర్నా కూడా చేసామని, బీసీ బిల్లుకు ఇతర పార్టీలు మద్దతిచ్చినా బీజేపీ అడ్డుపడుతోందన్నారు. బీసీల బిల్లుకు కేంద్రం చట్టం తేవాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లు పోరాటం కోసం సమరభేరి మోగించాలని కామారెడ్డిలో సభ నిర్వహిస్తున్నామని, ఈ సభ ద్వారా కేంద్రానికి సంకేతం పంపాలన్నారు. బీసీల బలం చూపేలా సభ విజయవంతం చేయాలని కోరారు.మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ, ఈ నెల 15న కామారెడ్డిలో నిర్వహించే బీసీ సభ దద్దరిల్లిపోవాలని, దాంతో కేంద్రం గుండెల్లో రైళ్లు పరుగెత్తలని మంత్రి వాకాటి శ్రీహరి అన్నారు. బీసీల ఐక్యత మరోసారి చాటి చెప్పాలన్నారు.ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, మదన్ మోహన్ రావు, లక్ష్మీకాంత్ రావు, ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, వెడ్మాబొజ్జు, స్వయంకృషి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, ఆకుల లలిత, అరికెలా నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు నేతలకు లిక్కర్ లింక్...

**తిరుపతి, సెప్టెంబర్ 7**

లిక్కర్ లింకులు మొత్తం ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వైసీపీ చుట్టూ తిరుగుతున్నాయి. రోజుకొకరు విచారణకు హాజరు కావడం?. ఒకరి తర్వాత ఒకరు అరెస్ట్ అవుతుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న టెన్షన్ వైసీపీ శ్రేణుల్లో పెరిగిపోతుందంట. దీంతో నెక్స్ట్ ఎవరన్న చర్చ జిల్లాలో పొలిటికల్ సర్కిల్లో సాగుతోంది. అయితే అసలు లిక్కర్ కేసులో వీరికి సంబంధం ఉందా అని ఆశ్చర్యం కలిగేలా నేతలు అరె-



స్టు అవ్వడంతో ఇప్పుడు హాట్ టాపిక్ మారింది. ఆ క్రమంలో వైసిపి లోని కొందరు సీనియర్లు సైతం అసలు ఈ జిల్లాలో ఎవరెవరికి లింకులు ఉన్నాయి అని ఆరా తీస్తున్నారంట.. వైసీపీ హయాంలో రూ.3,500 కోట్ల లిక్కర్ స్కాం. ఏపీ లిక్కర్ స్కాం కేసులో సిట్ దూకుడు పెంచింది. రూ. 3500 కోట్లపైగా స్కాం జరిగినట్లు గుర్తించిన సిట్ అధికారుల దర్యాప్తులో పలువురు జైలుపాలవుతున్నారు. ఇప్పటికే ధనంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డితో పాటు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, చాణక్య, పైలా దిలీప్, బాలాజీ గోవిందప్ప ఈ కేసులో అరెస్ట్ అయ్యారు. పోలీసుల కస్టడీలో విచారణ ఎదుర్కుంటున్నారు. వారితో పాటు మరో 39 వరకు సిట్ నిందితులుగా చేర్చింది. ఎన్నికల సమయంలో లిక్కర్ నిధులు పంచారని అభియోగాలు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు అరెస్టు అయ్యారు.వారిద్దరూ అరెస్టు తరువాత రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని సిట్ అరెస్టు చేసింది. ఇక చెవిరెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లిక్కర్ కేసులో నిందితుడిగా ఉన్నారు. లిక్కర్ స్కామ్ లో వచ్చిన ముడుపులను చంద్రగిరి సహా పలు నియోజకవర్గాల్లో ఎన్నికల సమయంలో పంచారని అభియోగాలను ఎదుర్కొంటున్నారు. అయితే ఈ కేసులో ఉన్న వారందరిలో చిత్తూరు జిల్లాకు చెందిన వారే ఎక్కవగా ఉండటం గమనార్హం. జిల్లాలకు చెందిన మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి బాలాజీతో పాటు కిరణ్ కూమార్ రెడ్డి, సైఫ్ అహ్మద్‌లపై కేసు నమోదు అయ్యింది. ఇప్పటికే అరెస్టు అయ్యి జైల్లో ఉన్న వీరందరినీ సిట్ విచారించింది. ఎప్పటికప్పుడు కొత్త పేర్లు వస్తుండటంతో వైసీపీలో కలవరం. ఇక అక్కడితే ఆగుతుందని జిల్లా నేతలు భావిస్తున్న తరుణంలో ఎప్పటికప్పుడు కొత్త పేర్లు బయట వస్తుండడంతో ఎప్పుడు ఏంఎమిా జరుగుతుందనే టెన్షన్ ఇటు నేతల్లోను కేడర్ నెలకొందట. ఇక తన వరకు ఇక కేసు రాదనుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి సైతం నెల క్రితం అయనకు సిట్ నోటీసులు ఇవ్వడంతో అనారోగ్య కారణాల వల్ల వాట్సాప్ లో పంపిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. అయితే దానికి సంతృప్తి చెందని సిట్ అధికారులు నేరుగా నారాయణ స్వామి ఇంటికి వచ్చి అరుగంటల పాటు విచారణ జరిపారు. దాంతో ఇక మాజీ డిప్యూటీ సీఎం, వైసీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన నారాయణస్వామి ఇక అరెస్టు అవుతారనే ప్రచారం జోరుగా సాగింది. అయితే సిట్ విచారణలో మద్యం పాలసీ మార్పులో ఆయన పాత్ర , అన్ లైన్ ద్వారా మద్యం బుకింగ్ లు మార్చి మ్యాన్ వల్ చేయడం, ప్రభుత్వ మద్యం దుకాణాల ఏర్పాటు, డిజిటల్ చెల్లింపులు ఎందుకు చేయలేదు అన్న అంశాలపై వందకు పైగా ప్రశ్నలు అడగటంమే కాకుండా టెక్నికల్ టీమ్స్ ద్వారా అయన గాడ్జెట్స్ ను పరిశోధించారు. రెవెన్యూ అధికారుల సమక్షంలో అయన వాంగ్మూలం రికార్డు చేసినట్లు తెలిసింది. అయితే అయన చాలా ప్రశ్నలకు అంతా పైవారు చెప్పమన్నట్లు చేశానని చెప్పుకొచ్చారంట. ఆ క్రమంలో మొత్తం వ్యవహారం సీరియస్ అయ్యింది. అయితే నారాయణస్వామి ఎవరిపేర్లు చెప్పాడరనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.. విజయానందరెడ్డికి సిట్ నుండి పిలుపు. ఇక నారాయణ స్వామిని విచారణతో మాత్రమే సరి పెట్టడంతో అందరూ ఉపిరి పీల్చుకున్నారు.. అయితే ఊహించని విధంగా చిత్తూరు వైసీపీ ఇన్చార్జి విజయానందరెడ్డికి సిట్ నుండి పిలుపు రావడంతో విచారణ హాజరయ్యారు. వైసీపీ హయాంలో మద్యం డిపోల నుంచి షాపులకు తరలించేందుకు ఆయన కాంట్రాక్టు పొందారనే సమాచారం. పొరుగు రాష్ట్రాల్లో రవాణా చేసే ట్రాన్స్ పోర్ట్ కంపెనీలకు ఇస్తున్న మొత్తం కన్నా ఎక్కువకు ఈ కాంట్రాక్టు దక్కించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో చెవిరెడ్డి సూచనల మేరకు లిక్కర్ ముడుపుల్ని వైసీపీ అభ్యర్థులకు విజయానందరెడ్డి చేరవేసినట్లు సిట్ గుర్తించింది.

వీటన్నింటిపై సుదీర్ఘంగా సిట్ అధికారులు ప్రశ్నించినట్లు టాక్ నడుస్తోంది. అలా జిల్లాలో నగరిలో రోజాకు ,తిరుపతి, కాళహస్తి, పూతలపట్టు, పీలేరు, జీడి నెల్లూరుకు అ నగదు చేరవేసినట్లు అనుమానిస్తున్నారంట. వీటిపై ఆయన మొదట తనకు ఏమీ తెలియదని, మద్యం సరఫరా కాంట్రాక్టు మాత్రమే చేశానని బుకాయించారంట. అయితే సిట్ అధికారులు చూపిన ఆధారాలతో గుట్టు విప్పక తప్పలేదంట. విజయానందరెడ్డిని సిట్ అధికారులు మరోసారి విచారణకు రావాలని చెప్పినట్లు సమాచారం.

కీలక నేతల విచారణలతో వైసీపీ శ్రేణుల్లో టెన్షన్. చిత్తూరు జిల్లాలో వరుసగా వైసీపీ నేతలు సిట్ విచారణ హాజరవుతుండటంతో తర్వాత ఏం జరుగుతుందని టెన్షన్‌లో ఉన్నారట జిల్లా సీనియర్ నేతలు, క్యాడర్. జిల్లా సీనియర్ నేతల పరిస్థితి ఇలా ఉంటే మరోవైపు పార్టీ ప్రముఖులు సైతం అసలు కొన్ని విషయాలు తమకే తెలియని విధంగా ఉన్నాయంటూ ముక్కున వేలు వేసుకుంటున్నారట. ఆ క్రమంలో అసలు జిల్లాలో ఏం జరిగిందన్న విషయాన్ని కొందరు పార్టీ సీనియర్లు జిల్లా నేతల నుంచి పూర్తిస్థాయి సమాచారాన్ని అడిగి తెలుసుకుంటున్నట్లు సమాచారం. ఇక వీరితో పాటు తిరుపతి మాజీ ఎమ్మెల్యే, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డికి సైతం లిక్కర్ స్కామ్‌లో భాగం ఉందంటూ టిడిపి నేత పట్టాభి చేసిన వ్యాఖ్యలు జిల్లా వైసీపీలో మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయంట. ఇక ఎన్నికల సమయంలో మద్యం డిపోల నుండి వేలాది మద్యం బాటిళ్లను జిల్లాలో పంపిణీ చేశారని, అలా పంపిణీ చేసిన వాటిలో నగరిలోనే అతిపెద్ద స్థాయిలో మద్యం డంప్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారని దానిని వెనుక ఎవరు ఉన్నారో తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు కూటమి నేతలు. ఇలా రాష్ట్రంలోనే అతిపెద్ద లిక్కర్ స్కామ్ గా చెబుతున్న కేసులో వం-సగాచిత్తూరు జిల్లాకు సంబంధించిన నేతలే చిక్కుకోవడంతో పార్టీ శ్రేణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారట

# కోళ్లకు అంతు చిక్కని వ్యాధి

విజయనగరం, సెప్టెంబర్ 7, అప్పటివరకు ఆ కోళ్లు అటూ ఇటూ తిరుగుతున్నాయి. ఒక్కసారిగా కుప్పకూలిపోతున్నాయి. ఒకటి కాదు రెండు కాదు.. వారం రోజుల వ్యవధిలో



లక్షల కోళ్లు మృత్యువాత పడ్డాయి. అంతుచిక్కని వ్యాధి తో చనిపోతున్నాయి కోళ్లు. దీంతో పౌల్ట్రీ ఫామ్ వ్యాపారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. విజయనగరం జిల్లాలో కొత్తవలస మండలం విశాఖకు సరిహద్దు ప్రాంతంగా ఉంది. ఆ ప్రాంతంలో వందలాది కోళ్ల ఫారంలు ఉంటాయి. బ్రాయిలర్ కోళ్ల జోన్ గా కూడా ఉంది. విజయనగరం జిల్లాకు సంబంధించి కొత్తవలస, వేపాడ, లక్కవరపుకోట.. విశాఖ జిల్లాకు సంబంధించి కోటపాడు, దేవరపల్లి మండలాల్లో వందల సంఖ్యలో కోళ్ల ఫారం లు ఉంటాయి. అయితే గత వారం రోజులుగా లక్షల కోళ్ళు మృత్యువాత పడటం ఆందోళన కలిగిస్తోంది.రామలింగాపురం లోని ఓ కోళ్ల ఫారంలో రెండు రోజుల వ్యవధిలో 38వేల నాటు కోళ్లు చనిపోయాయి. దీంతో ఇది వైరస్ అని తేలిపోయింది. ముందుగా బ్రాయిలర్ కోళ్లు లక్షలాదిగా చనిపోయాయి. ఇప్పుడు ఆ వైరస్ నాటు కోళ్లకు సైతం సోకింది. దీంతో ఫారంలలో కోళ్లు చనిపోవడంతో ఖాళీగా కనిపిస్తున్నాయి. రామలింగా పురానికి చెందిన రాంబాబు ప్రియాంక ఆగ్రో ఫారం పేరుతో 13 రేకుల షెడ్లలో 40 వేల నాటు కోళ్లను పెంచుతున్నాడు. అవన్నీ చనిపోవడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యాడు. వాస్తవానికి బ్రాయిలర్ కోళ్లతో పోల్చుకుంటే నాటు కోళ్లు వ్యాధులకు తట్టుకుంటాయి. అటువంటి కోళ్లు ఇప్పుడు మృత్యువాత పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది.సాధారణంగా డిసెంబరు, జనవరిలో కోళ్లు చలికి తట్టుకోలేవు. ఆ సమయంలో ఎక్కువగా చనిపోతుంటాయి. లక్ష కోళ్ళు ఉన్న ఫారంలో 20 నుంచి 50 కోళ్లు ప్రతిరోజు చనిపోవడం సర్వసాధారణం. కానీ అంతకుమించి చనిపోతే మాత్రం ఆలోచించదగ్గ విషయం. కోళ్ల ఫారం నిర్వహకులు దాదాపు 20 వరకు వ్యాక్సినేషన్లు చేస్తారు. ఐ డ్రాప్స్ సైతం వేస్తారు. కానీ ఇప్పుడు అంతు చిక్కని వైరస్ తో కోళ్లు చనిపోతుండడంతో సర్వత్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. మరోవైపు పశుసంవర్ధక శాఖ అధికారులు స్పందించారు. చనిపోయిన కోళ్లకు సంబంధించి శాంపిల్స్ ను సేకరించారు. విజయవాడ ల్యాబ్ కు పంపించారు. అక్కడ నుంచి వచ్చిన నివేదికల ప్రకారం చర్యలు తీసుకోనున్నారు. మరోవైపు చనిపోయిన కోళ్లను పూడ్చి పెట్టాలని.. ఖాళీ చేసిన ఫారాల్లో షెడ్లను శుభ్రం చేయాలంటున్నారు అధికారులు. వ్యాధి సోకిన కోళ్ల వ్యర్థాలను పొలాల్లో ఎరువు కింద కూడా వాడొద్దని సూచిస్తున్నారు. అయితే ఒకేసారి లక్షల కోళ్లు మృత్యువాత చెందడంతో కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. ఇక్కడి కోళ్ల ఫారాలు ప్రముఖ కంపెనీల హేచరీలతో ఒప్పందం చేసుకుంటాయి. కోడి పిల్లలతో పాటు దాణాను కూడా అందిస్తాయి. అయితే ప్రస్తుతం కోడి ఉత్పత్తి అవుతున్న తరుణంలో ఈ వైరస్ రావడంతో భారీగా నష్టపోయారు ఫారం యజమానులు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

# రెండు కోట్లు దాటిన లడ్డూ

**హైదరాబాద్, సెప్టెంబర్ 7**

వినాయక చవితి ఉత్సవాలు అంటేనే ముందుగా ముంబై తరువాత అందరికీ గుర్తుకు వచ్చేది మన భాగ్యనగరమే. మరీ ముఖ్యంగా ఖైరతాబాద్ భారీ గణనాధుడు, బాలాపూర్



గణపతి లడ్డూ వేలం పాట. తెలుగు రాష్ట్రాల్లో గణేశుడు అంటే ఖైరతాబాద్, వినాయక లడ్డూ అంటే బాలాపూర్ గణేష్ లడ్డూ గుర్తుకు వస్తుంది. బాలాపూర్ గణేష్ లడ్డూ వేలంలో రికార్డు ధర పలకడం దశాబ్ధాల చరిత్ర. అయితే గత కొన్నేళు గా హైదరాబాద్‌లోని ఇతర ప్రాంతాల్లో కూడా లడ్డూ వేలం పాటలు ఆసక్తిని రేపుతున్నాయి. తాజాగా రాజేంద్రనగర్‌లో జరిగిన గణేశుడి లడ్డూ వేలంపాట చరిత్ర సృష్టించింది.హైదరాబాద్‌లో గణపతి లడ్డూ వేలంలో రికార్డ్ సృష్టించింది. రాజేంద్రనగర్ సన్ సిటీలోని రిచ్‌మండ్ విల్లాలో ఏకంగా రూ.2.32 కోట్లు పలికింది. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీర్తి రిచ్మండ్ విల్లాస్‌లో నిర్వహించిన వేలంపాటలో గణపతి లడ్డూ ఏకంగా రూ. 2.32 కోట్లకు అమ్ముడుపోయింది. శుక్రవారం జరిగిన ఈ వేలంపాటలో గత ఏడాది రికార్డును తిరగరాస్తూ ఈ భారీ ధర పలికింది. ఏటా ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ఈ వేలంపాటకు స్థానిక భక్తులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా హాజరవుతుంటారు. ఈ సారి రూ. కోటి నుంచి వేలం మొదలుపెట్టినట్లు సమాచారం. గతేడాది ఇదే కమ్యూనిటీలో లడ్డూ రూ.1.87కోట్లు పలికింది

# తగ్గేదెలే అంటున్న కడప రెడ్డమ్మ..

**కడప, సెప్టెంబం7**

మూడు దశాబ్దాల తర్వాత తొలిసారి కడప గడ్డ మీద టీడీపీ జెండా ఎగిరింది. వైసీపీకి కంచుకోట లాంటి నియోజకవం-





గంలో పాగా వేయగలిగినా? ప్రస్తుతం కడప సెగ్మెంట్‌లో పార్టీ పరిస్థితి అయోమయంగా మారిందట. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి సైకిల్ గుర్తు మీద విజయం సాధించారు రెడ్డప్పగారి మాధవి. నాడు ఆమె గెలుపు కోసం కృషి.. నానా తంటాలు పడ్డ డివిజన్ ఇన్చార్జ్‌ల్లో ఎక్కువ మంది ఇప్పుడు ఎమ్మెల్యేకు శత్రువులుగా మారినట్టు చెప్పుకుంటున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కష్టించి పని చేసిన తమను కాదని, మాధవి కొత్త వ్యక్తులకు ఇన్చార్జ్ బాధ్యతలు అప్పగిస్తున్నారంటూ మండిపడుతున్నారట డివిజన్ నాయకులు. ఎన్నికలకు ముందు కడప నగర అధ్యక్షుడితో పాటు పలు డివిజన్స్‌కు ఇన్చార్జ్‌లను నియమించింది టీడీపీ. కానీ మాధవి ఎమ్మెల్యే అయ్యాక మె-ంత్తం మేటర్ మారిపోయిందట. గతంలో పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా తనకు అనుకూలమైన వారిని మాత్రమే ఇన్చార్జ్ పోస్టుల్లో నియమించినట్టు చెప్పుకుంటున్నారు. అదే ఇప్పుడు కేడర్‌లో అయోమయానికి ప్రధాన కారణమైందట. మూడు దశాబ్దాల తర్వాత ఇక్కడ పార్టీ జెండా ఎగరేసినా తమకు మాత్రం ఎటువంటి ప్రయోజనం లేదని ద్వితీయ శ్రేణి నాయకులు ఆవేదన ఉన్నట్టు తెలుస్తోంది.గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న తమను కాదని కొత్తవారికి ప్రాధాన్యత ఇవ్వడంపై ఆగ్రహంగా ఉన్నారట. నిన్న మొన్నటి వరకు కుర్చీ గోలతో వివాదాల్లోకి ఎక్కిన కడప ఎమ్మెల్యే? ఇప్పుడు మరో విషయంలో నేను మోనార్క్‌ని అంటున్నట్టు సమాచారం. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తాను చెప్పిన వ్యక్తులే కడప కార్పొరేటర్లుగా పోటీ చేస్తారని ఆమె బహిరంగంగా అంటున్నారట. ఆ స్టేట్‌మెంట్స్ కారణంగా?టీడీపీలో వర్గ విభేదాలు పెరుగుతున్నాయంటున్నారు. అంతా ఆమె ఇష్టమేనా? పార్టీకంటూ ఒక నిర్ణయం ఉంటుంది కదా.. అంటూ స్థానిక తెలుగుదేశం నాయకులే గుసగుసలాడు కుంటున్నారు. దశాబ్దాలుగా పార్టీని నమ్ముకుని ఉన్న తమను కాదని కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వడంపై సీనియర్ నేతలు కూడా పెదవి విరుస్తున్నారు. కడప కార్పొరేషన్ లో ఖాళీగా ఉన్న రెండు కార్పొరేటర్ స్థానాలకు ఉప ఎన్నికల నిర్వహణ కోసం ఇక ఎప్పుడైనా? నోటిఫికేషన్ రావచ్చునుకుంటున్న టైంలో? ఎమ్మెల్యే వైఖరి చర్చనీయాంశమైంది.

ఎమ్మెల్యే మాధవితో పాటు ఆమె భర్త, పార్టీ జిల్లా అధ్యక్షుడు వాసు నగరంలోని పలు డివిజన్స్‌లో పర్యటన చేస్తూ అప్పుడే మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని కూడా మొదలు పెట్టేశారట. వాస్తవానికి మున్సిపల్ పాలక మండలికి ఇంకా ఏడు నెలల గడువుంది. ఆలోపే? రెండు కార్పొరేటర్ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారంతో? అప్పుడే ఎన్నికల హడావిడి మొదలైంది. అదే సమయంలో మాధవి కూడా తాను చెప్పిన వ్యక్తులే అభ్యర్థులుగా ఉంటారని ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. అలాగైతే?ఇన్నాళ్లు పార్టీని నమ్ముకుని పనిచేసిన తమ పరిస్థితి ఏంటన్నది పలువురు సీనియర్స్ క్వశ్చన్. పార్టీ ఆదేశాలు పాటించకుండా? తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే పై అధిష్టానానికి ఫిర్యాదు చేయాలని ద్వితీయ శ్రేణి టిడిపి నాయకులు భావిస్తున్నారట. కడప టీడీపీ హడావిడి, వర్గపోరుకు పార్టీ పెద్దలు ఎలాంటి ట్రీట్‌మెంట్ ఇస్తారో చూడాలి

# 10న అనంతపురంలో సూపర్ సిక్స్ విజయోత్సవ సభ

**అనంతపురం, సెప్టెంబర్ 7**

ఏపీ సీఎం చంద్రబాబు వైసీపీ ఓటు బ్యాంక్ పై ఫోకస్ పెట్టారా? వైసీపీకి బలమైన ప్రాంతంలో చెక్ చెప్పాలని భావిస్తున్నారా? అందులో కొంత సక్సెస్ అయ్యారా? అదే ఊపును కొనసాగించాలనుకుంటున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఈనెల 10న అనంతపురం జిల్లాలో సూపర్ సిక్స్ విజయోత్సవ సభను నిర్వహించనున్నారు. తద్వారా రాయలసీమ జిల్లాలకు బలమైన సంకేతాలు పంపించనున్నారు. గతంలో రాయలసీమ అంటే తెలుగుదేశం పార్టీకి మైనస్ అని



చెప్పుకునేవారు. కానీ గడిచిన ఎన్నికల తర్వాత పూర్తి సీన్ మారింది. ఇదే స్ఫూర్తిని 2029 ఎన్నికల వరకు చాటాలని చంద్రబాబు స్ట్రాంగ్ గా నిర్ణయించుకున్నట్లు సమాచారం. 2019 ఎన్నికల్లో రాయలసీమలోతెలుగుదేశం పార్టీ గెలిచింది కేవలం మూడు స్థానాల్లో మాత్రమే. కుప్పం నుంచి చంద్రబాబు, హిందూపురం నుంచి నందమూరి బాలకృష్ణ, ఉరవకొండ నుంచి పయ్యావుల కేశవ్ మాత్రమే గెలిచారు. అటు తరువాత ప్రతి ఎన్నికలోను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తూ వచ్చింది. అయితే 2019 నుంచి 2024 మధ్య రాయలసీమ ప్రజల్లో ఒక రకమైన అభిప్రాయం ఏర్పడింది. దాని ప్రభావం 2024 ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. స్వల్ప సంఖ్యలో మాత్రమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఓ ఆరు చోట్ల మాత్రమే రాయలసీమలో ఆ పార్టీ ప్రభావం చూపింది. టిడిపి కూటమి దాదాపు రాయలసీమలో స్వీప్ చేసింది. అప్పటినుంచి చంద్రబాబుతో పాటు నారా లోకేష్ స్పెషల్గా దృష్టిపెట్టారు రాయలసీమపై. ఒకవైపు రాజకీయంగా.. ఇంకోవైపు అభివృద్ధి పరంగా రాయలసీమపై ఫుల్ ఫోకస్ చేశారు తండ్రీ కొడుకులు. దాని సత్ఫలితాలు వస్తుండడంతో ఇప్పుడు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయడం ప్రారంభించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా కడప నడిబొడ్డులో మహానాడు నిర్వహించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సవాల్ చేశారు. ఒక విధంగా చెప్పాలంటే పులివెందులతో పాటు ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో గెలుపునకు అదే నాంది అయింది. వైసిపి ఆరోపిస్తున్నట్టు అధికార పార్టీ దుర్వినియోగం చేసినా.. కనీసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు రాకపోవడం గమనార్హం. ఇదే పట్టు కొనసాగించాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. అందుకే కృష్ణా జలాలను రాయలసీమకు తీసుకెళ్లి సస్యశ్యామలం చేయాలనుకున్నారు. ఇంకోవైపు పెద్ద ఎత్తున పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కూడా భావిస్తున్నారు. పనిలో పనిగా ఈ నెల 10న అనంతపురంలో సూపర్ సిక్స్ విజయోత్సవ సభను నిర్వహించాలని భావిస్తున్నారు. వాస్తవానికి ఈ సభను ఉభయగోదావరి జిల్లాలో ఏర్పాటు చేయాలని భావించారు. కానీ రాయలసీమలో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలంటే అక్కడే నిర్వహించడం కరెక్ట్ అని ఒక నిర్ణయానికి వచ్చారు.

# అమెరికా యూ టర్న్ దిశగా అడుగులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్7**

భారత్‌పై సుంకాలు విధించినందుకు డొనాల్డ్ ట్రంప్ మనోవేదనకు గురవుతున్నారు. భారత్‌తో పాటు చైనాకు అమెరికా దూరమయ్యాయని, చైనాకు దగ్గరయ్యాయని మధనపడుతున్నారు. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎాఅూ సదస్సులో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షులు జిన్‌పింగ్‌ల ఫోటోను తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో షేర్ చేశారు ట్రంప్.సుంకాలతో దెబ్బతీసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్ దూరమయినందుకు



బాధపడుతున్నారు. భారత్‌తో పాటు రష్యా తమకు దూరమైనట్టు అని భావిస్తునట్టు తెలిపారు. చైనాకు ఈ రెండు దేశాలు దగ్గరయ్యాయని అన్నారు. ఇటీవల చైనాలో జరిగిన ఎాఅూ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌ల ఫోటోను తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో షేర్ చేశారు ట్రంప్. మూడు దేశాల మధ్య మైత్రీ చాలా కాలం కొనసాగుతుందని భావిస్తునట్టు పేర్కొన్నారు ట్రంప్. టియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎాఅూ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్ సుంకాలకు విరుగుడుపై లోతుగా చర్చించారు. దీనిపై స్పందించారు ట్రంప్.'భారత్, రష్యా నుంచి పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తుందని చాలా నిరాశ చెందాను. నేను వారికి ఆ విషయాన్ని తెలియజేశాను. మేము భారతదేశంపై చాలా పెద్ద సుంకం విధించాము. 50 శాతం సుంకం, చాలా ఎక్కువ సుంకం." అంటూ ట్రంప ప్రశ్చాత్తాపపడు తున్నారు. భారత్‌పై సుంకాలు విధించినందుకు లోలోన ఆయన బాధపడుతున్నారు. తన తీరు తోనే బద్దశత్రువులైన భారత్, చైనాలో ఏకమైనట్టు ట్రంప్ ఆవేదన చెందుతున్నట్టు తెలుస్తోంది. భారత్, రష్యా, చైనా లాంటి శక్తివంతమైన దేశాలు ఏకం కావడం అమెరికాకు చాలా నష్టమనే భావన ఆ దేశం లోని పలువురు ఆర్థిక, రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.తనపై విమర్శలు వెల్లువెత్తడంతో ట్రంప్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తనకున్న వ్యక్తిగత సంబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు. ""నేను నరేంద్ర మోదీతో చాలా బాగా కలిసిపోతాను. ఆయన చాలా గొప్పవాడు. ఆయన రెండు నెలల క్రితం ఇక్కడి వచ్చి వెళ్లారు" అని ట్రంప్ అన్నారు. భారతదేశం మరియు అమెరికా మధ్య "చాలా ప్రత్యేకమైన సంబంధం" ను అధ్యక్షుడు పునరుద్ఘాటించారు, అప్పుడప్పుడు విభేదాలు ఉన్నప్పటికీ తాను, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ "ఎల్లప్పుడూ స్నేహితులుగా" ఉంటామని స్పష్టం చేశారు.భారతదేశంతో సంబంధాలను పునరుద్ధరించుకోవడానికి మీరు సిద్ధంగా ఉన్నారా అని విలేకరులు అడిగినప్పుడు, "నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను. భారత ప్రధాని మోదీతో స్నేహంగా ఉంటాను. ఆయన గొప్ప ప్రధానమంత్రి. నేను ఎల్లప్పుడూ స్నేహితులుగా ఉంటాను, కానీ ఈ ప్రత్యేక సమయంలో ఆయన ఏమి చేస్తున్నారో నాకు నచ్చడం లేదు. కానీ భారతదేశం-అమెరికా మధ్య చాలా ప్రత్యేకమైన సంబంధం ఉంది. చింతించాల్సిన అవసరం లేదు.

మనకు అప్పుడప్పుడు ఇలాంటి క్షణాలు ఉంటాయి." అంటూ పేర్కొన్నారు.డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యల భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు.

"ఈ పోస్ట్‌పై ప్రస్తుతానికి ఎటువంటి వ్యాఖ్యలు చేయలేను" అని అన్నారు. ఇదిలావుంటే, గత నెలలో న్యూఢిల్లీపై ట్రంప్ విధించిన 50 శాతం సుంకాల తర్వాత భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలు సంవత్సరాలలో అత్యంత కనిష్ట స్థాయికి దిగజారాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంపై భారత్‌పై అమెరికా 25 శాతం బేస్ సుంకాలను, మరో 25 శాతం లెవీని విధించింది.అమెరికాలోని ప్రముఖ టెక్నాలజీ సంస్థల అధిపతులు, సీఈవోలకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విందు ఇచ్చారు. వైట్‌హౌస్‌లో మెలానియా ట్రంప్ ఆధ్వర్యంలో జరిగిన ఏఐ ఈవెంట్ అనంతరం ఈ డిన్నర్ ఏర్పాటు చేశారు. దీనికి టిమ్‌కుక్, సుందర్ పిచాయ్, జుకర్‌బర్గ్, సత్యనాదెళ్ల వంటి పలువురు టెక్ దిగ్గజాలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా అమెరికాలో పెట్టుబడుల గురించి ట్రంప్ వారిని సూటిగా ప్రశ్నించారు. ఇన్నాళ్లూ మీరు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టింది చాలు. ఇక స్వదేశానికి తిరిగిరండి..ఎంత పెట్టుబడి పెడతారు? అంటూ యాపిల్ సీఈవో టిమ్ కుక్‌ను ట్రంప్ అడిగారు.

# బంగారం, వెండి ధరలు తగ్గుతాయా

ముంబై, సెప్టెంబర్ 7

బుధవారం జరిగిన 56వ సమావేశంలో జీఎస్టీ కౌన్సిల్ తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలను ప్రకటించింది. జీఎస్టీని ప్రస్తుత నాలుగు-శ్లాబ్ నిర్మాణం 5, 12, 18, 28 శాతం నుండి 5, 18 శాతం రెండు-శ్లాబ్ నిర్మాణానికి కుదించారు. కానీ,



హై-ఎండ్ కార్లు, పొగాకు, సిగరెట్లు వంటి కొన్ని ఎంపిక చేసిన వస్తువులకు ప్రత్యేక 40 శాతం స్లాబ్ ప్రవేశపెట్టారు. ఈ కొత్త జీఎస్టీరేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి వస్తాయి.జూలై 1, 2017న ప్రవేశపెట్టినప్పటి నుండి జీఎస్టీ వ్యవస్థ అతిపెద్ద సంస్కరణను చూసింది.

చాలా రోజువారీ గృహావసర వస్తువులు తక్కువ పన్ను శ్లాబులలోకి వచ్చే అవకాశం ఉంది, కొత్త రేట్లు అమల్లోకి వచ్చిన తర్వాత చౌకగా ఉంటాయి. జీఎస్టీ స్లాబ్ మార్పుల తర్వాత బంగారం, వెండిపై జీఎస్టీ రేటు మారలేదు.బంగారం, వెండి ఆభరణాలపై జీఎస్టీ 3 శాతం వద్దే ఉంది. తయారీ ఛార్జీలపై అదనంగా 5 శాతం ఉంటుంది. అదే సమయంలో బంగారు నాణేలు, కడ్డీలు 3 శాతం జీఎస్టీని కలిగి ఉంటాయి. అందువల్ల జీఎస్టీ 2.0 సంస్కరణలు బులియన్ల డిమాండ్‌పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపవు. మీరు భారతదేశంలో 10 గ్రాముల బంగారు ఆభరణాలను కొనుగోలు చేసినప్పుడు, మీరు బంగారం విలువపై 3 శాతం జీఎస్టీ, తయారీ ఛార్జీలపై అదనంగా 5 శాతం జీఎస్టీ చెల్లిస్తారు.

## గ్రానైట్ లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**చంద్రగిరి సెప్టెంబర్ 7**

ఆర్టీసీ బస్సు ఒక గ్రానైట్ లారీని ఢికొన్న ఘటనలో 30 మందికి గాయాల కాగా వారిలో ఐదుగురికి కి తీవ్ర గాయాలు అయ్యాయి. నాయుడుపేట ?పూతలపట్టు ప్రధాన రహదారిలోని చంద్రగిరి మండలం, అగరాల పంచాయితీ సమీపంలో ఘటన జరిగింది. శనివారం తెల్లవారుజామున ముందు వెళ్ళుతున్న గ్రానైట్ లారీని ఆర్టీసీ బస్సు ఢీకొంది. బస్సు 48 మంది ప్రయాణికులతో బెంగళూరు నుండి తిరుపతికి వస్తుంది. ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిద్రలోకి జారుకోవడంతోనే ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. క్షతగాత్రులను రూయా ఆసుపత్రికి తరలించారు.

## ప్రియురాలితో కలిసి భర్త ఘాతుకం భార్యకు గడ్డిమందు తాగించిన వైనం

**విజయనగరం సెప్టెంబర్ 7**

ప్రియురాలితో కలిసి కట్టుకున్న భర్తే తనను చంపడానికి యత్నించాడని ఓ మహిళ వాపోయింది. వంగర మండలంలోని జగన్నాథవలసకి చెందిన చిన్నారావు, సాయికుమారికి ఈ ఏడాది ఫిబ్రవరి 16న పెళ్లయింది. తన భర్తకు వివాహేతర సంబంధం ఉండడంతో తరచూ ఇద్దరి మధ్య గొడవలు జరిగేవన్నారు. ఈ క్రమంలోనే గురువారం రాత్రి ప్రియురాలితో కలిసి బలవంతంగా గడ్డిమందు తాగించాడని తెలిపింది. ప్రస్తుతం బాధితురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.

## నా రాజకీయ జీవితం తెరచిన పుస్తకం లాంటిది

### కవిత ఆరోపణలు ఆమెకు వదిలేస్తున్నా: హరీష్ రావు



**హైదరాబాద్ సెప్టెంబర్ 7**

మాజీ మంత్రి హరీష్ రావు లండన్ నుంచి శంషాబాద్ ఎయిర్పోర్ట్ చేరుకున్నారు. అక్కడ మీడియాతో హరీష్ రావు మాట్లాడుతూ గంత కొంతకాలంగా ప్రతిపక్ష పార్టీలు నాపై ఆరోపణలు వారికి విజ్ఞప్తి అని అన్నారు. 20 సంవత్సరాల్ల రాజకీయ జీవితం తెలంగాణ ప్రజాలకు తెరచిన పుస్తకం లాంటిది. తాను పై రాజకీయ పార్టీలు చేస్తున్న వాక్యాలు కవిత కూడ చేస్తున్నారు, వారు వాఖ్యాలు ఎందుకు చేస్తున్నారో, వారికే వదిలేస్తునాము. కెసిఆర్ పరిపాలనలో పది సంవత్సరాలు పార్టీ కోసం క్రమశిక్షణగా రాష్ట్రం అభివృద్ధిలో ప్రజల కోసం ఆరాటపడిన వ్యక్తిని ప్రజలకే తెలుసు. ఈరోజు రాష్ట్రంలో ఎరువులు దొరకక రైతులు రోడ్డు ఎక్కుతున్నారు మరి కొన్ని ప్రాంతాలలో వరదలకు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత మాకు కేసీఆర్ కి ఎంతో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ద్రోహుల చేత చిక్కిందన్నారు. రు. రాబోయే రోజులలో కలిసికట్టుగా పనిచేసి ప్రజల సమస్య తీర్చడానికి అధికారంలోకి వస్తామని అన్నారు

==========================

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఢీకొట్టిన బస్సు

**కుత్బుల్లాపూర్.. సెప్టెంబర్ 7**

జీడిమెట్ల బస్ డిపో వద్ద తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొంది. దాంతో తెలంగాణ తల్లి విగ్రహం పూర్తిగా ధ్వంసం అయింది. గద్దెపై రెండు 2కాళ్లు మాత్రమే మిగిలాయి. విరిగిన తెలంగాణ తల్లి విగ్రహానికి జిహెచ్ఎంసి సిబ్బంది ఓ బ్యానర్ చుట్టి పక్కన పడేసారు. జీడిమెట్ల పోలీసుల అదుపులో ట్రావెల్ బస్సు ఓనర్ వున్నాడు. యాక్సిడెంట్ తర్వాత డ్రైవర్ బస్సుతో పాటు తప్పించుకుని విజయవాడకు పారిపోయాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసారు.

==========================

## రంగధాముని చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం

**హైదరాబాద్, సెప్టెంబర్7**

కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేడు వినాయక నిమజ్జనాలు జరుగుతున్న రంగధాముని చెరువును పరిశీలించారు. నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథులు గంగమ్మ గుడి కి చేరుతున్న సందర్భంగా ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు నిమజ్జనం అయిన వినాయకుల తొలగింపు తో పాటు వ్యర్థాలను తీసివేస్తున్న జిహెచ్ఎంసి సిబ్బందిని ప్రశంసించారు. ఈరోజు సుమారు 5 వేలకు పైగా వినాయక నిమజ్జలాలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జనాన్ని ప్రశాంతంగా ముగిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు

==========================

## పేదలపై భారం పడకుండా జీఎస్టీని తగ్గించిన ప్రధాని నరేంద్రమోదీ

మంథని **సెప్టెంబర్ 7**

పేదలపై భారం పడకుండా నరేంద్రమోదీ జీఎస్టీని తగ్గించారని దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు లాభం చేకూరుతుందని మంథని బిజెపి నాయకులు అన్నారు. శనివారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంథని పట్టణ బిజెపి నాయకులు మంథని నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సంయుక్త నిర్ణయం మేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మన దేశ పేద ప్రజల నిత్యవసర వస్తువులపై 28 శాతం నుంచి జీరో పర్సెంట్ వరకు వస్తువులపై జిఎస్టి తగ్గించి చరిత్రలో నిలిచారన్నారు.

దేశ ప్రజలు సురక్షితంగా సుభిక్షంగా ఉండాలంటే బిజెపి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. పేద ప్రజలపై జిఎస్టి సుంకాన్ని తగ్గించిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మంథని నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. పేద ప్రజలపై వివిధ టాక్స్ ల పేరుతో ప్రజలను పట్టి పీడిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంలోని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాన్ని స్ఫూర్తిగా తీసుకొని పేదలకు మరింత చౌకగా నిత్యవసర వస్తువులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు సూచించారు.

# కుటుంబ బంధంలో దళపతి

**హైదరాబాద్, సెప్టెంబర్ 7**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ బంధంలో చిక్కుకున్నట్లే కనిపిస్తుంది. తన రక్తం పంచుకుని పుట్టిన వాళ్లే తనకు రాజకీయంగా ఇబ్బందులు పెడుతున్నా ఏమీ చేయలేని నిస్సహాయత స్థితిలోకి కేసీఆర్ వెళ్లారనే అనుకోవాలి. ఎందుకంటే కల్వకుంట్ల కవితను సస్పెండ్ చేసినంత మాత్రాన కవిత చేసిన ఆరోపణలు పార్టీని బాగా డ్యామేజీ చేశాయి. ఒకప్పుడు చాణక్యుడిగా, వ్యూహాలను రచించడంలో దిట్టగా పేరు తెచ్చుకున్న కేసీఆర్ కనీసం తన కుటుంబ సభ్యులను కంట్రోల్ చేసుకోలేకపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పేగు బంధంతోటే ఆయన కఠిన చర్యలు తీసుకోలేకపోతున్నారని ఖచ్చితంగా అర్థం చేసుకోవచ్చు. మిగిలిన నేతలను పార్టీకి పంపించిన కేసీఆర్ కవిత విషయంలో ఒక అడుగు వెనక్కు వేసినట్లే అవుతుంది... నిజానికి ఇకపై ఏ జరిగే ఎన్నికల్లోనైనా బీఆర్ఎస్ దే విజయం అని భావించారు. తాను ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో ఉన్నప్పటికీ తనపట్ల ఆదరణ, ఇమేజ్ చెక్కు చెదరలేదని నమ్మారు. కానీ కవిత ఇష్యూతో ఆ నమ్మకం సడలిపోయింది. ఒకవైపు అనారోగ్యం, మరొకవైపు కుటుంబ పరంగా పార్టీలో తలెత్తిన విభేదాలు కేసీఆర్ ను మరింత కుంగదీస్తున్నాయనే అనుకోవాలి. ఈ ఘటన కేవలం కుటుంబంతో సరిపోదన్నది ఆయనకూ తెలుసు. భవిష్యత్ లో నేతలు ఎవరూ తనను కేర్ చేయరన్న విషయమూ ఆయనకు అర్థం అయింది. పార్టీ పై పట్టు చేజారిపోతున్నట్లే కనిపిస్తుంది. కఠిన నిర్ణయం



తీసుకోలేక.. చూస్తూ ఉండలేక ఫామ్ హౌస్ లోనే గులాబీ బాస్ మదనపడుతున్నాడు. తెలంగాణలో ప్రస్తుత ప్రభుత్వం అను- సరిస్తున్న వైఖరి ఆటోమేటిక్ గా తన వైపునకు మళ్లుతుందని, విజయం తథ్యమని భావించారు. అందుకే ఆయన అసెంబ్లీ సమావేశాలకు కూడా హాజరు కాకుండా దూరంగా ఉన్నారు. కానీ కల్వకుంట్ల కవిత కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని చెప్పడంతో ఉన్న ఇమేజ్ అంతా ఒక్కసారిగా పడిపో?యింది. హరీశ్ రావు, సంతోష్ రావుల కన్నా కేసీఆర్ కే ఈ విషయంలో ఎక్కువ చెడ్డపేరు వచ్చిందని చెప్పాలి. కల్వకుంట్ల కవితను తొలినాళ్లలోనే కంట్రోల్ చేసి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోవచ్చని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు.

శృతి మించిపోయే వరకూ వేచి ఉండటంతో జరగాల్సిన నష్టం జరిగిపోయిందని, దీని నుంచి బయటపడటం ఇక కష్టమేనని అంటున్నారు నిజానికి కవిత ఆరోపించినట్లుగా కేసీఆర్ ఎవరి మాట వినరు. ఎవరో చెబితే ఆయన తన నిర్ణయాన్ని అమలు పర్చే రకం కాదు. తనకంటూ ఒక ఆలోచన ఉంటుంది. ఆ ఆలోచన ప్రకారమే కేసీఆర్ వెళతారు. హరీశ్ రావు కానీ, సంతోష్ రావు కానీ, జగదీశ్ రెడ్డి కానీ ఆయన నిర్ణయాలను అమలు పర్చేవారే. అంతే తప్ప ఆయనను ప్రభావం చేసే శక్తి ఎవరికీ లేదు. అందుకే కవిత చేసిన వ్యాఖ్యల్లో ఆయనను ఎవరో మభ్యపెడుతున్నారని కానీ, లోబర్చుకున్నారని కానీ తెలంగాణ సమాజం భావించే పరిస్థితి ఉండదు. రక్తపు చుక్క పడకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న కేసీఆర్ రక్త సంబంధంతో ఇప్పుడు తన పార్టీకే ముప్పు తెచ్చుకున్నారన్న కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి.

## నిమజ్జనోత్సవాలు భేష్..

### జిల్లా కలెక్టర్, కమిషనర్లకు అభినందనలు

- శానిటేషన్ సిబ్బంది నుండి కరెంట్ సిబ్బంది వరకు అంతా బాగా పనిచేశారు
- ప్రసాదాల వితరణ సంస్థల సేవలు అభినందనీయం

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ , సెప్టెంబర్ 7**



కరీంనగర్ లో గణేశ్ నిమజ్జన ఉత్సవాలను దిగ్విజయంగా పూర్తి చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాల నిర్వహణకు పాటుపడిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సహా పోలీస్, మున్సిపల్, శానిటేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి, ఫిషరీస్ సహా అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం ఒక ప్రకటన విడుదల చేశారు. హిందువులంతా ఒకే వేదికపై వచ్చి ధార్మిక వాతావం- ణంలో నిమజ్జనోత్సవాలను జరుపుకోడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వచ్ఛందంగా కౌంటర్లు ఓపెన్ చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రసాదాల వితరణ, మంచి నీళ్ల కౌంటర్లను ఏర్పాటు చేసి సేవ చేసిన వివిధ సంస్థలు, వ్యాపారులు, సంఘాలు, ధార్మిక సంస్థలకు అభినందనలు తెలియజేశారు. హిందూ ఐక్యతకు, ప్రశాంత వాతావరణంలో హిందువులంతా ఏకమై పండుగల ఉత్సవాల నిర్వహించడంలో కరీంనగర్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు.

## జాగృతి కవిత చేరుతుందా...

**హైదరాబాద్, సెప్టెంబర్ 7**

భారత రాష్ట్రసమితి(బీఆర్ఎస్)పై సంచలన తిరుగుబాటు చేసి.. పార్టీ సస్పెండ్‌కు గురైన కల్వకుంట్ల కవిత ఇప్పుడు తన స్వచ్ఛంద సంస్థ జాగృతి పేరుతో రాజకీయం చేయాలని భావిస్తోంది. అయితే ఈ ఆలోచనలను కూడా ఆదిలోనే తుంచేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. శత్రుశేషం ఉండొద్దన్న కారణంతో తన తోడబుట్టిన చెల్లెలు కల్వకుంట్ల కవితపై రాజకీయంగా కఠిన వైఖరి అవలంబిస్తున్నారుబీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు, సీఎం కేసీఆర్ వ్యక్తిగత సహాయకుడు సంతోష్‌కుమార్‌పై కవిత అవినీతి ఆరోపణలు చేశారు. దీంతో వెంటనే ఆమెపై సస్పెన్షన్ వేటు వేశారు. ఈ చర్య కేవలం కవితను రాజకీయంగా ఒంటరిని చేయడానికే కాక, ఆమె పార్టీలోని ప్రభావాన్ని తగ్గించే లక్ష్యంతో జరిగినట్లు కనిపిస్తోంది. కేటీఆర్, తన తండ్రి కేసీఆర్‌తో కలిసి ఎర్రవలి ఫామ్ హౌస్‌లో సుదీర్ఘ చర్చలు జరిపిన తర్వాత, కవిత రాజకీయ కదలికలను అడ్డుకోవడానికి కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు సమాచారం.తెలంగాణ జాగృతి సంస్థ, కవిత రాజకీయ గుర్తింపుకు ప్రధాన ఆధారంగా ఉంది. అయితే, కేటీఆర్ ఈ సంస్థను కవిత చేతిలో నుంచి లాగేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా, జాగృతి స్థాపనలో కీలక పాత్ర పోషించిన రాజీవ్ సాగర్, రాజారాం యాదవ్, మఠం బిక్షపతి వంటి నేతలను కేటీఆర్ రంగంలోకి దింపారు. ఈ నేతలు హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో కవితపై తీవ్ర విమర్శలు చేశారు. రాజీవ్ సాగర్, జాగృతి సంస్థలో కవితకు ఎలాంటి హక్కు లేదని, సంస్థ బీఆర్ఎస్‌కు అనుబంధంగా ఏర్పడిందని, దాని నిర్వహణకు తమకే అర్హత ఉందని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు కేటీఆర్ ఆధ్వర్యంలో జాగృతిని స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో భాగమని స్పష్టమవుతోంది.కవిత బీఆర్ఎస్‌కు, ఎమ్మెల్సీ పదవికి



రాజీనామా చేసిన వెంటనే జాగృతిలో చీలిక రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కేటీఆర్ కవితను రాజకీయంగా ఒంటరిని చేయడానికి జాగృతి సంస్థను స్వాధీనం చేసుకోవడం ఒక కీలక అడుగుగా కనిపిస్తోంది. ఈ చీలిక జాగృతి సంస్థ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చింది. కేటీఆర్ చర్యలు, బీఆర్ఎస్‌లో తన ఆధిపత్యాన్ని సుస్థిరం చేసుకోవడానికి, కవిత రాజకీయ ప్రభావాన్ని పూర్తిగా తగ్గించడానికి ఉద్దేశించినవిగా కనిపిస్తున్నాయి. జాగృతి సంస్థను స్వాధీనం చేసుకోవడం ద్వారా, కవిత రాజకీయ గుర్తింపును బలహీనపరచడం కేటీఆర్ లక్ష్యంగా ఉన్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ ఆదేశాలకు కట్టుబడి ఉన్నామని రాజీవ్ సాగర్ వంటి నేతలు చెప్పడం, కేటీఆర్ వ్యూహంలో కేసీఆర్ మద్దతు ఉందనే సంకేతాన్ని ఇస్తోంది. ఈ నేపథ్యంలో, కేటీఆర్ చర్యలు బీఆర్ఎస్‌లో రాజకీయ నియంత్రణను తన చేతిలో ఉంచుకోవడానికి ఒక బలమైన ప్రయత్నంగా కనిపిస్తున్నాయి


# గ్రేటర్‌లో 11 లక్షల మందికి చీరలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 7**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ దసరా, బతుకమ్మ ఉత్సవాల నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో కనీవినీ ఎరుగని రీతిలో ఈ సంవత్సరం బతుకమ్మ వేడుకలు నిర్వహించేందుకు రెడీ అవుతోంది. మూడు రోజులు పాటు కార్నివాల్ తరహాలో బతుకమ్మ వేడుకలు నిర్వహించేందుకు ప్రభుత్వం రెడీ అయ్యింది. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా నగరంలోని 11 లక్షల మందికి బతుకమ్మ కానుక ఇవ్వనుంది..గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఒక్కరు, ఇద్దరు కాదు ఏకంగా 11 లక్షల మందికి దసరా పండుగ కానుక ఇచ్చేందుకు రెడీ అవుతోంది. ఆడపడుచులకు దసరా పండుగ కానుకతో పాటుగా.. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ స?ష్టించేలా కార్యక్రమాలు రూపొందిస్తుంది. ఇంతకు జీహెచ్ఎంసీ ఏం చేయబోతుంది అంటే.. ఈ సంవత్సరం నిర్వహించబోయే బతుకమ్మ ఉత్సవాలను గిన్నిస్ బుక్ రికార్డుల్లోకి ఎక్కించడమే లక్ష్యంగా జీహెచ్ఎంసీ ఏర్పాట్లు చేస్తోందిఈ సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలను భారీ ఎత్తున నిర్వహించేందుకు జీహెచ్ఎంసీ రెడీ అవుతోంది. దీనిలో భాగంగా ఏకంగా 11 లక్షల మందితో బతుకమ్మ సంబురాలు నిర్వహించబోతుంది. అలానే వీరందరికి బతుకమ్మ చీరలను కూడా పంపిణీ



చేయనున్నారు. ఈక్రమంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న 11 లక్షల మంది స్వయం సహాయక సభ్యులకు పంపిణీ చేయడం కోసం సర్కార్ 11 లక్షల బతుకమ్మ చీరలను కేటాయించనుంది. బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం కోసం సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించ బోతున్నారని తెలుస్తోంది. ఇప్పటి వరకు కేరళలో నిర్వహించే ఓనం పండుగ మాత్రమే ఇలాంటి రికార్డు క్రియేట్ చేయగా.. ఈసారి బతుకమ్మ ఉత్సవాలతో ఆ రికార్డును బ్రేక్ చేసేందుకు జీహెచ్ఎంసీ రెడీ అయినట్లు తెలుస్తోంది. ఈ నెల 21 నుంచి బతుకమ్మ ఉత్సవాలు, నవరాత్రులు మొదలవుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో సెప్టెంబర్ 27న సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్నివాల్ ఉత్సవాలు నిర్వహించబోతున్నారు. ఆ మరుసటి రోజు అనగా సెప్టెంబర్ 28న ఎల్బీ స్టేడియంలో బతుకమ్మ గిన్నిస్ వరల్డ్ రికార్డు కార్యక్రమం నిర్వహిస్తారు. 11 లక్షల మంది ఈ వేడుకలో పాల్గొంటారు. ఆ తర్వాత సెప్టెంబర్ 29న పీపుల్స్ ప్లాజా వద్ద ఉత్తమ బతుకమ్మ పోటీలు నిర్వహించబోతున్నారు. అలానే సెప్టెంబర్ 30వ తేదీన ట్యాంక్‌బండ్ వద్ద అంగరంగ వైభవంగా పూల పండుగ నిర్వహించనున్నారు. బతుకమ్మ వేడుకల నేపథ్యంలో నగరంలోని సుమారు 30 సర్కిళ్ల నుంచి మహిళలను శిల్పకళా వేదిక వద్దకు తరలించేందుకు గాను.. 150 బస్సులను వినియోగించబోతున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. ఈ బతుకమ్మ కార్యక్రమంలో భాగంగా అప్పర్ ట్యాంక్ బండ్ పై స్పెషల్ పరేడ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అలానే రాష్ట్రంలోని పలు చేతివృత్తుల వారు తయారు చేసిన కళాఖండాలు, ఇతర ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శించడమే కాక విక్రయించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో పాటు నెక్లెస్ రోడ్డులో మూడు రోజుల పాటు.. తెలంగాణ వంటకాలతో స్పెషల్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించేందుకు అధికారులు ప్లాన్ చేస్తున్నారు.



## రాత్రికి రాత్రే సమాధుల మయం

**హైదరాబాద్, సెప్టెంబర్ 7**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో లాభాల కోసం కొంతమంది ఎంతటి దారుణ చర్యలకు వెళ్తారో ఈ సంఘటన మరోసారి నిరూపించింది. స్థానికంగా ఒక కుటుంబానికి చెందిన ఆరు సమాధులను రాత్రికి రాత్రే మాయం చేసిన ఘటన వెలుగులోకి రావడంతో గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మొదట ఆ భూమి యజమానులు తమ పొలంలోని ఒక భాగాన్ని శంకరయ్య అనే రియల్ ఎస్టేట్ వ్యాపారికి విక్రయించారు. అయితే ఆ స్థలంలో పెద్దల సమాధులు ఉండటంతో ఆ చిన్నభాగాన్ని అమ్మకుండా మినహాయించారు. తరువాత శంకరయ్య ఆ భూమిని రవి అనే మరో వ్యాపారికి అమ్మేశాడు. కానీ సమాధులు తాను కొన్న స్థలంలో అడ్డుగా ఉన్నాయన్న కారణంతో.. రాత్రివేళల్లో ఆ సమాధులను తవ్వించి నిర్మాణాల ఆనవాళ్లను తొలగించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా, సమాధులలోని హస్తికలను సైతం ఎత్తుకుపోయారని బాధితులు చెబుతున్నారు. దాదాపు 24 ఏళ్లుగా తమ కుటుంబానికి చెందిన పూర్వీకుల సమాధులు ఇక్కడే ఉన్నాయని బాధితులు తెలిపారు. అలాంటి పవిత్ర స్థలాన్ని ధ్వంసం చేయడం మానవీయ విలువలకు విరుద్ధమని.. ఆ చర్యతో తాము తీవ్ర మనోవేదనకు గురయ్యామని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తమ భూమిని తిరిగి అప్పగించాల్సిందిగా.. అలాగే ఈ దారుణానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై గ్రామ ప్రజలు కూడా స్పందించారు. సమాధులు కేవలం మట్టి గుట్టలు కాదు, అవి మన పూర్వీకుల జ్ఞాపకాలు.. మన చరిత్రలో భాగం" అని స్థానికులు పేర్కొన్నారు. లాభాల కోసం పితృదేవతల సమాధులను ధ్వంసం చేయడం నేరమే కాకుండా సమాజాన్ని కలవరపరిచే చర్య అని వారు అభిప్రాయపడ్డారు రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రస్తుతం వేగంగా విస్తరి స్తున్నప్పటికీ.. ఆ రంగంలో నియంత్రణ లేకపోతే ఇలాంటి అనైతిక ఘటనలు మరింత పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## వణికిస్తున్న విషజ్వరాలు

నిజామాబాద్, సెప్టెంబర్ 7

కామారెడ్డి జిల్లాలో డెంగ్యూ పంజా విసురుతుంది. మరోవైపు చిన్నారులకు సర్ది దగ్గు వైరల్ జరాలతో సతమతమవుతున్నారు. జిల్లా కేంద్ర ఆస్పత్రి ఉన్న సరిపడ మందులు కూడా అందుబాటులో ఉండడం లేదు. మరోవైపు వైద్య సేవలు కంటి తుడుపు చర్యలుగా చేపడుతున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. ప్లేట్ ప్లేట్లు తగ్గి ఆసుపత్రుల పాలవుతున్నారు.సరైన అవగాహన



లేక వ్యాధి బారిన పడుతున్నారని వైద్యులు అంటున్నారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే వైరల్ పేవర్, డెంగ్యూ, గూనియా లాంటి ప్రాణాంతక వ్యాధులు దరిచేరవని వైద్యులు పేర్కొంటున్నారు. ప్రభుత్వాసుపత్రులకు వస్తున్న రోగులను కొందరు వైద్యులు ప్రైవేట్ క్లినిక్లు ఏర్పాటు చేసుకొని అక్కడికి రెఫర్ చేస్తున్నట్లు రోగుల ఆరోపిస్తున్నారు.కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగ్యూ బారిన పడి రోగులు చికిత్స పొందుతుండగా మరి కొంతమంది రోగులు ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సమయానికి రావడంలేదని రోగు లు ఆరోపిస్తున్నారు. వచ్చిన రోగులకు వైద్య సేవలను కంటి తుడుపు చర్యగా సేవలందిస్తున్నారని రోగులు పేర్కొంటున్నారు. ప్రైవేట్ క్లినిక్ ఏర్పాటు చేసుకొని ఎక్కువ శ్రద్ధ ప్రైవేట్ ఆస్పత్రులపైనే వైద్యులు మొగ్గు చూపుతున్నారని రోగుల ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు కామారెడ్డి జిల్లా కేంద్ర ఆస్పత్రికి ఓపి రోగులు 500 వరకు వస్తుండగా అడ్మిట్ మాత్రం 50 వరకు మాత్రమే రోగులు చేరుతున్నారు.మిగతా రోగులు ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్సలు పొందుతున్నారు. ప్రైవేట్ అస్పత్రి లలో ప్రైవేటు పరీక్షలు చేయిస్తూ వేల రూపాయలు దండుకుంటున్నారు. ఒక్కో పరీక్ష కు 50 శాతం డబ్బులు రేపర్ చేసిన వైద్యునికి మిగతా 50 శాతం డబ్బులు పరీక్ష కేంద్రం నిర్వాహకులకు పంచుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి.పర్యవేక్షించాల్సిన వైద్యాధికారులు పట్టించుకోకుండా నెలసరి మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

## సిటీలో పెరుగుతున్న గే యాప్ కల్చర్

హైదరాబాద్, సెప్టెంబర్ 7

హైదరాబాద్‌లో కొత్త కల్చర్ వెలుగులోకి వచ్చింది. కొందరు యువకుల మధ్య అనైతిక సంబంధాలు స్వలింగ సంపర్కానికి దారి తీస్తున్నాయి. అయితే గే యాప్‌ల ద్వారా ఈ కల్చర్ శరవేగంగా విస్తరిస్తోంది. చెప్పాలంటే.. గే యాప్‌ల ద్వారా పరిచయాలు, పార్టీలు చేసుకుంటోన్న వైనం ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది. పోలీసులు దర్యాప్తులో సైతం సంచలనాలు వెలుగులోకి వచ్చాయి. పలు గే డేటింగ్ యాప్స్‌లో.. వందలాది మంది స్వలింగ సంపర్కులు రిజిస్టర్లయినట్లు వెలుగులోకి వచ్చింది. యాప్స్ ద్వారా పెద్ద ఎత్తున డ్రగ్స్ విక్రయాలు.. పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, ఈ రాకెట్‌ను నడిపిన ప్రధాన నిందితుడు ఎం. రామకాంత్ అలియాస్ కిరణ్ (44), చిలకలగూడకు చెందిన ఒక ప్రైవేట్ ఉద్యోగి, అతని సహచరుడు ముదవత్ ప్రసాద్ (30), ఎల్‌బీ నగర్‌కు చెందిన ఒక వాక్యూమ్ టెక్నీషియన్. వీరిద్దరూ బెంగుళూరులోని ఒక నైజీరియన్ సరఫరాదారు నుండి ఎండీఎంఏ (ఎక్స్‌టసీ)ను గ్రాముకు 4,000 నుండి 10,000 రూపాయలకు కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో 7,000 నుండి 15,000 రూపాయలకు విక్రయించేవారు. ఈ డ్రగ్స్‌ను వారు గ్రిండర్ యాప్‌లో కోడ్ వర్డ్స్ లేదా సింబల్స్ ద్వారా విక్రయించేవారు. ఉదాహరణకు, డ్రగ్స్ అవసరమైతే 'రాకెట్' లేదా 'పావురం' వంటి సింబల్స్‌ను వారి ప్రొఫైల్‌లలో ఉంచేవారు. యాప్స్ ద్వారా వేగంగా విస్తరిస్తున్న కల్చర్ రామకాంత్, కర్నూలు స్వస్థలంగా గల వ్యక్తి, హైదరాబాద్‌కు 2000లో వచ్చాక స్వలింగ సంపర్క కార్యకలాపాలలో పాల్గొనడం ప్రారంభించాడు. మొదట ఇందిరా పార్క్, సంజీవయ్య పార్క్ వంటి ప్రజా స్థలాల్లో పరిచయాలు చేసుకున్న అతను, తర్వాత గ్రిండర్ యాప్‌కు మారాడు. అతను డ్రగ్స్‌ను సరఫరా చేయడమే కాక, స్వయంగా వినియోగించేవాడు. యువతను ఆకర్షించడానికి డ్రగ్స్‌ను ఉపయోగించేవాడు. ఈ క్రమంలో అతను హెచ్‌ఐవీ సోకినప్పటికీ, అసురక్షిత లైంగిక కార్యకలాపాలలో పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరు డ్రగ్ పెడ్లర్లతో పాటు నైజీరియన్ అరెస్ట్ సమాచారం ఆధారంగా, ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్, చిలకలగూడ పోలీసులు సీతాఫలమండిలోని రామకాంత్ ఫ్లాట్‌పై దాడి చేసి, 100 గ్రాముల ఎండీఎంఏ, 10 మొబైల్ ఫోన్‌లు, ఒక వెయిటింగ్ మెషీన్‌ను స్వాధీనం చేసుకున్నారు, ఇవన్నీ సుమారు 15 లక్షల రూపాయల విలువైనవి. ఈ దాడిలో ఇద్దరు పెడ్లర్లతో పాటు, ఒక జనరల్ సర్జన్, ఐటీ రిక్రూటర్, సెక్స్ వర్కర్ సహా ఏడుగురు వినియోగదారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ వినియోగదారులలో ఒకరు హెచ్‌ఐవీ పాజిటివ్‌గా గుర్తించబడ్డారు. ఇది ఆరోగ్య సమస్యలపై తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. గే యాప్స్‌తో పరిచయాలు,



పార్టీలు గే పార్టీలో డ్రగ్స్ వినియోగం పెరుగుతోందంటున్న పోలీసులు.. గ్రిండర్ వంటి గే డేటింగ్ యాప్స్ స్వలింగ సంపర్కుల సమాజంలో పరిచయాలను సులభతరం చేయడానికి ఉపయోగపడుతున్నప్పటికీ, ఈ రాకెట్ వంటి సంఘటనలు ఈ యాప్స్ దుర్వినియోగం కావడం వల్ల సామాజిక, ఆరోగ్య సమస్యలను లేవనెత్తుతున్నాయి. పోలీసులు గుర్తించిన ప్రకారం, ఈ రాకెట్‌లోని నిందితులు జిమ్‌కి వెళ్లే యువతను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకున్నారు. డ్రగ్స్ వినియోగం, అసురక్షిత లైంగిక కార్యకలాపాల కలయిక హెచ్‌ఐవీ వంటి రోగాల వ్యాప్తికి దారితీస్తుందని పోలీసులు హెచ్చరించారు. ఈ రాకెట్‌లోని ప్రధాన నిందితులు గతంలో 2024 జులైలో ఇదే తరహా ఆరోపణలతో అరెస్టయ్యారు, కానీ బెయిల్‌పై విడుదలైన తర్వాత మళ్లీ డ్రగ్ వ్యాపారాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం, వారిపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) చట్టం, 1985 కింద కేసు నమోదు చేయబడింది. రామకాంత్, ప్రసాద్‌ను జుడీషియల్ రిమాండ్‌కు పంపగా, వినియోగదారులకు రిహాబిలిటేషన్ కోసం నోటీసులు జారీ చేయబడ్డాయి. గే పార్టీలో డ్రగ్స్ వినియోగం పెరుగుతోందంటున్న పోలీసులు పోలీసులు యువతను డ్రగ్స్, అసురక్షిత కార్యకలాపాల నుండి దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ రాకెట్‌తో సంబంధం ఉన్న మరిన్ని వ్యక్తులను గుర్తించేందుకు రామకాంత్ ఫోన్ రికార్డులు, సోషల్ మీడియా కార్యకలాపాలను పరిశీలిస్తున్నారు. ఇలాంటి ఇతర రాకెట్‌లు ఉన్నాయనే అనుమానంతో దర్యాప్తు కొనసాగుతోంది. గే పార్టీలలో డ్రగ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై నిఘా మరింత కఠినతరం చేయాలని అధికారులు భావిస్తున్నారు.

## ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభం

విశాఖపట్నం సెప్టెంబర్ 7

విశాఖలో ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా ప్రారంభమైంది. పర్యాటకశాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా విశాఖ నగరంలోని వివిధ హోటళ్ల భాగస్వామ్యంతో మూడు రోజులపాటు ఈ ఉత్సవాన్ని



నిర్వహిస్తోంది. స్టార్ హోటళ్ల నుంచి సాధారణ హోటళ్ల వరకు అందరూ ఇందులో పాల్గొని వివిధ ఫుడ్ స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ ఫుడ్ ఫెస్టివల్కు సుమారు 38,000 మంది వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.భారీ సంఖ్యలో నగరవాసులు ఈ ఫుడ్ ఫెస్టివల్కు తరలివచ్చి వివిధ రకాల వంటల రుచులను ఆస్వాదిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్, పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెయిన్ కోర్సు ఆహార పదార్థాల తయారీలో డాల్ఫిన్ హోటల్స్ మొదటి బహుమతిని కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను విశేషంగా అలరించాయి.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖ ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ వైజాగ్లో ప్రజలకు ఉపయోగపడే ఏ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినా విజయవంతమవుతుందని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని చేపట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.ఇంత భారీ ఎత్తున విశాఖలో ఫుడ్ ఫెస్టివల్ను నిర్వహించుకుని దాదాపు 6 సంవత్సరాలు కావొస్తోందని, భవిష్యత్తులో ఇటువంటి మరెన్నో కార్యక్రమాలను విశాఖను వేదికగా చేసుకుని నిర్వహించనున్నాం పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు.ఆంధ్ర, విదేశీ రుచులను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పాకశాస్త్ర నిపుణులను ప్రశంసించారు.

## అందమైన ఆహారం వెనుక..
## అంతులేని కల్తీ ఆహార విక్రయం

హైదరాబాద్, సెప్టెంబర్ 7

నోరూరించే రుచికర ఆహారం తిందామని హోటల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు ఆశ్రయిస్తున్న ప్రజల ఆరోగ్య చెలగాటమాడుతూ వ్యాపారం నిర్వహిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారు హోటల్లు ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులు. ఉప్పల్ నియోజకవర్గంలోని పెద్ద పెద్ద హోటల్ నుంచి చిన్న చిన్న హోటల్లు రెస్టారెంట్ ఫాస్ట్ సెంటర్లు అందరూ ఒకటే బాటగా నాణ్యత లేని ఆహార పదార్థాలు వంటకాలు తయారుచేసి అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారు మల్లాపూర్ నాచారం చిల్కానగర్ ఉప్పల్ ప్రాంతాలలో రోడ్ సైడ్ ఫుడ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కుప్పలు తెప్పలుగా ఎక్కడపడితే అక్కడ పెట్టి నాణ్యత లేని ఆహార పదార్థాలు తయారు చేస్తూ అనారోగ్యంతో చెలగాటమాడుతున్నారు. శు భ్రతను గాలికి వదిలేసి ప్రధానంగా మాంసాహారం విక్రయాలను నిర్వహించి హోటలు రెస్టారెంట్లు ప్రజల ప్రాణాలతో చెలగాటమా డుతున్నారు. కొంతమంది యజమానులు లైవ్ లో మటన్ చీకులను స్వయంగా కొనుగోలు చేసి వాటిని తమ తమ హోటల్ రెస్టారెంట్ విక్రయిస్తూ 80 శాతం నిబంధనలు పాతర వేసి వంటకాలు తయారు చేస్తూ భోజనం భోజన ప్రియులకు షాక్ ఇస్తున్నారు.రంగు సాసులతో కలిపి వంటకాలు చూస్తూ వారి బిల్లు చెల్లించి వెళ్తున్నారు. పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కల్తీ ఆహార విక్రయాలపై అటు జిహెచ్ఎంసి కానీ నిఘా పెట్టాల్సిన విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కానీ వీటి జోలికి వచ్చిన




దాఖలాలే లేవు. చనిపోయిన రోగాల బారిన పడిన గొర్రె మేక మాంస విక్రయాలు భారీ ఎత్తున జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారని ఆరోపలు సైతం వినపడుతున్నాయి. చనిపోయిన మేక కోడి మాంసాలను ఫ్రిజ్లో నిలువ నిలువ చేస్తూ ఆయా మటన్ చికెన్ లతోనే ఆహార వంటకాలు తయారుచేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడు తున్నాయి ఈ ఫాస్ట్ ఫుడ్ రెస్టారెంట్లు. చిన్న చిన్న హోటల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు రోడ్ సైడ్ వ్యాపారాలు సాగించేవారు ఆహార పదార్థాలకు తమదైన స్టైల్ లో పేర్లు పెట్టి భోజనం లేని ఆకర్షిస్తూ నాణ్యతలేని భోజనానికి సప్లై చేస్తూ ప్రజలు అనారోగ్య బారిన పడుతుంటే వీరు మాత్రం నాణ్యతలేని భోజనాన్ని పెట్టి జేబులు నింపుకుంటు న్నారు. అసలే వేసవి కాలం రావడంతో రంగురంగులుగా కలర్లు సాసులతో ఫాస్ట్ ఫుడ్ తయారుచేసి సప్లై చేయడం వల్ల ఫాస్ట్ ఫుడ్ ప్రియులు అనారోగ్యపాలు పడుతున్నారని పలువురు వాపోతున్నారు.

## మైక్రో ఫైనాన్స్‌తో దోచేస్తున్నారు

ఖమ్మం, సెప్టెంబర్ 7

:పినపాక నియోజక వర్గం పా రిశ్రా మికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాం తం ఇక్కడ పలుపరిశ్రమలు, సింగరేణి సంస్థ లున్నాయి. వేలాది మంది పేదలు ఆయా పరిశ్రమలలోకి పనులకు వెళ్తుంటారు. పేద, దిగువ మధ్య తరగతి, ఆదివాసి జనాభా గ ణనీయంగా ఉన్న ఏజెన్సీ ప్రాంత గ్రామాల పై మైక్రో ఫైనాన్స్ సంస్థలు గురి పెట్టాయి. పదేళ్ల క్రితం పేద కుటుంబాలను చిన్నా భి న్నం చేసిన సంస్థలు ఇటీవల కాలంలో తిరిగి మళ్లీ చాపకింద నీరులా తమ వ్యాపార కార్యక్రమాలనుమొదలు పెట్టాయి. దీంతో గ్రా మాల్లో మళ్లీ మైక్రో ఫైనాన్స్ (సూక్ష్మ వడ్డీ వ్యాపారం) పడగ విప్పుతూ అధిక వడ్డీలతో పేదలపై బుస కొడుతున్నాయి. అమాయక పేద ప్రజల అవసరాలే ఆసరాగా అధిక వడ్డీలకు రుణాలిచ్చి వారి నడ్డి విరుస్తున్నాయి. పోట పోటీగాపాగా.. అడ్డగోలు వసూళ్లు చేస్తున్నారు. స్పందన, కీర్తన,అన్నపూర్ణ ,బంధన్, ముథూట్, బజాజ్, పిన్ కే ర్, ఐఐ ఎఫ్ఎల్ ఇలా పేర్లు వేరై నా మైక్రో ఫైనాన్స్ వ్యాపారమే వారి లక్ష్యం. పదుల సంఖ్యలో గ్రామా లలో కార్యాలయాలను ఏర్పాటు చేసుకొని పాగా వేశాయి. అవి రూ.8 వేల నుంచి రూ .50 వేల వరకు మహిళలకు రుణాలు ఇస్తున్నాయి. పేద, మధ్య తరగతి జనాలే టార్గెట్ గా చేసి, ఐదు నుంచి పది మంది.సభ్యులతో గ్రూపులు ఏర్పాటు చేసి ఎలాంటి షూరిటీ లేకుండానే ఆధార్,పాన్ కార్డుల తోనే లోన్లు ఇస్తూనే దగాకు తెరలేపుతున్నాయి. ఒక సభ్యురాలికి రూ.50 వేలు అప్పు ఇచ్చే సమయంలోనే ప్రాసెసింగ్ ఫీజు, డాక్యుమెంటేషన్,ఇన్సూరెన్స్ పేర్లు చెప్పి రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు కోత పెడుతున్నాయి. అవసరాన్ని బట్టి వందకు రూ.3 నుంచి రూ.5 చొప్పున




వడ్డీవసూలు చేస్తున్నాయి. కిస్తీ లేటైతే రోజుకు రూ. వంద చొప్పున ఫైన్ వసూలు చే స్తున్నాయి. దీంతో పేదలు వాటిని ఆశ్రయించి అధిక వడ్డీలకు బలవుతున్నారు.కొన్ని మైక్రో ఫైనాన్స్ సంస్థలు అ మాయక మహిళలకు రుణాలు ఇచ్చి వారి నుంచి వాయిదాల రూపంలో వడ్డీ డబ్బులనుఅధికంగా వసూలుచేస్తున్నాయి. ఒకటి, రెండు రోజులు వడ్డీ చెల్లింపులు ఆలస్యమైతే పెద్ద మొత్తం లో జరిమానాలు విధిస్తూ వారి నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నాయి. అధిక వడ్డీపై మహిళలు ప్రశ్నిస్తే సంస్థల ప్రతి నిధులు దురుసుగా ప్రవర్తిస్తు, మహిళలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రుణాలు తీసుకున్న వారితో పాటు గ్యారెంటీగా ఉన్న వారిని వేధింపులకు గురి చేయడంతో కొంత మంది వీరి ఆగడాలు భరించలేక గ్రామాలను వదిలి వెళ్లిన సంఘటనలువెలుగు చూస్తున్నాయి. కొడుకు చదువు.. కూతురి విదేశీ విద్య.. లేక పెళ్లి ఇంకా ఆసుపత్రి ఖర్చులు.. లేదా పెట్టుబడులు అవసరం ఏదైనా ఆదుకోడానికి మేమున్నా మంటూ అండగా నిలుస్తారు. అవసరం ఎంతైనా సాయం చేస్తారు. వారం వారం చెల్లించాలంటూ సున్నితంగా చెబుతారు. వారి వలలో పడితే ఇక అంతే సంగతులు.. చెల్లింపు ల్లో ఏమైనా తేడా జరిగిందా పరువు గోవిందా.. కుటుంబం పరువు నిండా గంగలోకలిసిపోయినట్టే. ఇలా పరు వుకు భయపడి మళ్లీ వాళ్లదగ్గరే ఇంకొంచం పెద్ద మొత్తంలో వడ్డీకి తీసుకుని ఆ అప్పును తీర్చడానికి కొత్త అప్పు చేస్తూ , వాటికి వడ్డీలు ఆపైన చక్రవడ్డీలు అపరాధ రుసుంలుచెల్లిస్తూ చివరకు ఆర్థికంగా నష్టపోతున్నారు. సిబ్బంది వసూళ్ల కోసం తమ ప్రాంతాల్లోకి వస్తున్నారంటే నే రుణాలు తీసుకున్నవారు వణికిపోతు న్నారు.

ఇక్కడి గిరిజనంలో ఉన్న అమాయ కత్వాన్ని ఆసరా చేసుకుని తక్కువ వడ్డీ పేరిట అప్పులు అంటగట్టడం, ఆనక చెల్లించలేక సతమతమౌతున్న పరిస్థితుల్లో గ్రూపు లో ఉన్న ఇతరుల నుంచి వత్తిడి పెట్టడం.. పరువు తీస్తా మంటూ బెదిరింపులకు పాల్పడడం షరా మామూలుగా మారింది. గతం లో ఈ మైక్రో ఫైనాన్స్ సంస్థలపై ప్రభుత్వం నిషేధం విధించి నప్ప టికీ.. మారిన పరిస్థితుల్లో సరళీ కరణ ముసుగులో మళ్లీ సూక్ష్మ రుణ సంస్థల వసూళ్ల పర్వం కొనసాగుతునే ఉంది. ఉన్నఫళం గా అప్పు ఇస్తుండ దమేసమాన్యులు వీరి పాలి ట పడి బలై పోవడానికి మార్గంగాఉంది. ఏజెన్సీ ప్రాంతంలో ఎలాంటి అనుమతులులేకుండానే కోట్ల రూపాయల లావాదేవీలు జరుపుతూ స్థానికంగా గ్రామాల్లో బోర్డులు పెట్టి మరీ తమ కార్యకలాపాలు నిర్వహిస్తుండడం గమనార్హం.

## తెలంగాణ, దక్షిణ భారత దేశానికి
## గేమ్ చేంజర్ గా ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి

ఖమ్మం, సెప్టెంబర్ – 7


ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, శనివారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పరిశీలించారు. మంత్రి, అధికారులకు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ ఆలస్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. ధంసలాపురం ఆరోఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హై టెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని అన్నారు. కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే



శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరు పై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు వేస్తే రైతాంగానికి ఉపయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున్ సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు ఉన్నందున 365 రోజుల పాటు హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని, రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 3500 కోట్లతో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా
## దేశ సార్వభౌమత్వ రక్షణ కోసం
## ప్రజలు సిద్ధమవ్వాలి

పొన్నూరు: అమెరికా టారిఫ్ పెంపుపై గుంటూరు జిల్లా వామపక్షాల పిలుపు లో భాగంగా శనివారం పొన్నూరు పట్టణం లోని ఐలాండ్ సెంటర్లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనా రాయణ, పొన్నూరు పట్టణ



సిపిఐ కార్యదర్శి ఆరేటి రామారావు లు మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుడు భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50%కు పెంచిన నిర్ణయం రాష్ట్ర ఆక్వా, టెక్స్టైల్స్, గార్మెంట్స్ రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని విమర్శించారు. రొయ్యల ధరలు పడిపోవడంతో తీరప్రాంత రైతులు కష్టాల్లో ఉన్నారని, మిల్లులు, గార్మెంట్ ఫ్యాక్టరీల్లో వేలాది కార్మికులు ఉపాధి ప్రమాదంలో ఉందని, అలాగే వీసా నిబంధనల కఠినతరం వల్ల విద్యార్థుల భవిష్యత్తు కూడా సంక్షోభంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కి ఎదురు చెప్పలేని పరిస్థితి లో మన కేంద్ర ప్రభుత్వం ఉందని, అందువల్లే మనదేశంలో పండించిన ఆక్వా రంగం పత్తి మ-త్స్యాలు వంటి సరుకు రవాణా అమెరికాకు నిలిపివేయటం జరిగిందని అన్నారు. అదే చైనా దేశ దిగుమతులపై టారిఫులు విధిస్తానని బెదిరించిన వెంటనే చైనా అధ్యక్షుడు స్పందిస్తూ మీరు ఎంత శాతం టాక్స్ మా దిగుమతులపై వేస్తే మీ దిగుమతులపై కూడా మేము అంతకు రెట్టింపు వేస్తామని బెదిరించడంతో అమెరికా అధ్యక్షుడు ట్రంపు మిన్న కొండిపోయాడన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దేశ సార్వభౌమత్వ రక్షణ కోసం ప్రజలు నడుం బిగించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు షేక్ గౌస్, దేవరకొండ శ్రీనివాసు, నాగరాజు, సాంబయ్య, బాబురావు, బుచ్చిబాబు, సుబ్బయ్య, ముక్కాల రాజు, శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ క్రీడాకారులకు శాప్ ఛైర్మన్ అభినందన

తిరుపతి: సెప్టెంబర్ – 7



నేషనల్ కరాటే, కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్‌లో రాణిస్తున్న తిరుపతికి చెందిన పలువురు క్రీడాకారులను శాప్ ఛైర్మన్ రవినాయుడు అభినందించారు. ఈ సందర్భంగా కిక్‌బాక్సింగ్ క్రీడాకారిణులు దొడ్డ విద్యశ్రీ, దొడ్డ విష్ణు ప్రియ, సి.జానవి, కరాటే క్రీడాకారుడు డి.అభినాథ్‌లు ఆయా అసోసియేషన్ల ప్రతినిధులతో కలిసి శాప్ ఛైర్మన్‌ను శనివారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు వారు సాధించిన విజయాలను వివరించారు. చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఆగస్టు 27 నుంచి 31వ తేదీ వరకూ జరిగిన చిల్డ్రన్స్ అండ్ క్యాడెట్స్ నేషనల్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్, ఆగస్టు 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకూ హర్యానాలోని కురుక్షేత్ర యూనివర్సిటీలో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని శాప్ ఛైర్మన్ రవినాయుడు ప్రోత్సహిస్తూ భవిష్యత్తులో మరింతగా మెరుగ్గా రాణించి అత్యధిక పతకాలు సాధించాలని అభినందించారు.

# కాళేశ్వరం విచారణలో తొలి అడుగు

## హైదరాబాద్‌కు సిబిఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్..!!




హైదరాబాద్ :కాళేశ్వరం అవినీతి అంశంపై మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ మేరకు సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ హైదరాబాద్ కు వచ్చారు.కోఠీలోని సీబీఐ బ్రాంచ్ ఆఫీసులో అధికారులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికపై విచారణ నేపథ్యంలో ఆయన ఆకస్మికంగా హైదరాబాద్‌కు ప్రధాన్యతను సంతరించుకుంది. కాగా, కాళేశ్వరంపై కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిన విషయం విదితమే. ఎన్డి ఎస్ఏ, రిపోర్ట్ ఆధారంగా జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ ఇచ్చిన కాళేశ్వరం నివేదికపై సీబీఐ ఎంక్వైరీ చేయాలని విజ్ఞప్తి చేసింది. కాళేశ్వరం కార్పొరేషన్, అంతరాష్ట్ర అంశాలపై విచారించాలని ప్రతిపాదనలు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయంపై విచారించాలని లేఖలో ప్రస్తావించారు. అదేవిధంగా కాళేశ్వరంలో భారీగా అవకతవకలు జరిగాయని, ప్రాజెక్టుల డిజైన్, క్వాలిటీ, లోపాల వల్లే నిర్మాణ వైఫల్యమని ఎన్ డి ఎస్ఏ, రిపోర్టు ఇచ్చిందని తెలిపారు. ప్రజాప్రతినిధుతో పాటు ప్రాజెక్టులలో భాగస్వాములైన కాంట్రాక్టర్లు, అధికారులు, ప్రైవేట్ కంపెనీలపై విచారణ జరపాలని సీబీఐకి రాసిన లేఖలో తెలంగాణ సర్కార్ కోరింది.

ఎవరీ ప్రవీణ్ సూద్?

ప్రవీణ్ సూద్ కర్ణాటక కేడర్‌కు చెందిన 1986 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఈయన కర్ణాటక డైరెక్టర్ జనరల్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్. . ప్రవీణ్ సూద్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ సిబిఐ, కు కొత్త డైరెక్టర్‌గా నియమితులై 25 మే 2023న బాధ్యతలు స్వీకరించారు. మరో రెండేళ్ల పాటు ఆయన ఆ పదవిలో కొనసాగుతారు. సుబోధ్ జైస్వాల్ తర్వాత దేశంలో అత్యంత సీనియర్ ఐపీఎస్ అధికారి ప్రవీణ్ సూద్ కావడం విశేషం.ఫస్ట్ అటెంప్ట్‌లోనే సివిల్స్ సాధించి..ప్రవీణ్ సూద్ 1964లో హిమాచల్ ప్రదేశ్‌లో జన్మించారు. ఆయన తండ్రి, దివంగత ఓం ప్రకాష్ సూద్ ఢిల్లీలో ఓ ప్రభుత్వ గుమాస్తా పనిచేసేవారు. ఆయన తల్లి దివంగత కమలేష్ సూద్, ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలు. ప్రవీణ్ పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఐఐటీ జేఈఈ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. అనంతరం ఐఐటీ ఢిల్లీలో సీటు సంపాదించి అక్కడే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఫస్ట్ అటెంప్ట్‌లోనే ప్రవీణ్ సూద్ యూపీఎస్సీ సివిల్స్, పరీక్షలో ర్యాంక్ సాధించారు. 1989లో మైసూరులో తొలి పోస్టింగ్ పొందారు. అక్కడ ఆయన వినూత్నమైన, నిజాయితీ గల పోలీసు అధికారిగా పేరు పొందాడు.వివిధ హోదాల్లో:ప్రవీణ్ సూద్ 1999లో మారిషస్ ప్రభుత్వానికి పోలీసు సలహాదారుగా మూడేళ్లు అక్కడే విధులు నిర్వర్తించారు. ఆ తరువాత మైసూర్ పోలీస్ కమిషనర్ 2004 నుంచి 2007 వరకు పనిచేశారు. 2008, 2011లో బెంగళూరు కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా, అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కంప్యూటర్ వింగ్‌కు అధిపతిగా ఉన్నారు. అదేవిధంగా 2013 నుండి 2014 వరకు కర్ణాటక రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగారు. అనంతరం కర్ణాటక హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా, ఆ రాష్ట్ర డీజీపీగా పనిచేసిన అనుభవం ప్రవీన్ సూద్ సొంతం.

## అనంత పద్మనాభవ్రతం సందర్భంగా శాస్త్రోక్తంగా చక్రస్నానం



**తిరుమల, సెప్టెంబర్ – 7:**

తిరుమలలో అనంత పద్మనాభవ్రతం సందర్భంగా శనివారం ఉదయం శ్రీవారి పుష్కరిణిలో శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు.అనంత పద్మనాభ వ్రతాన్ని ప్రతి ఏటా తిరుమలలో భాద్రపద శుక్ల చతుర్దశి నాడు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో ఉదయం పూజలు చేసిన తరువాత శ్రీ సుదర్శన చక్రత్తాళ్వారును ఆలయం నుండి ఊరేగింపుగా తీసుకెళ్లి శ్రీ వరాహస్వామి ఆలయం చెంత ఉన్న స్వామి పుష్కరిణిలో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేపట్టారు. అనంతరం చక్రస్నానం నిర్వహించారు.శ్రీ మహావిష్ణువు అనంతకోటి రూపాలలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి వారికి ఎంత ప్రాశస్త్యం ఉందో అదేవిధంగా శయన మూర్తిగా శ్రీ అనంత పద్మనాభస్వామికి అంతే వైశిష్ట్యం ఉంది. ప్రతి ఏటా ఈ పర్వదినాన దేశవ్యాప్తంగా ఉన్న 108 శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాలలో అనంత పద్మనాభ వ్రతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల 108 శ్రీ వైష్ణవ దివ్య దేశాలలో ప్రధానమైనది కావడంతో అనంత పద్మనాభ వ్రతాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరి రోజున, వైకుంఠ ద్వాదశి, రథసప్తమి, ఆనంత పద్మనాభవ్రతం పర్వదినాలలో మాత్రమే చక్రస్నానం నిర్వహిస్తారు.

## బి ఎస్ పి రాజకీయ శిక్షణ తరగతులు

నరసరావుపేట, సెప్టెంబర్ – 7

పల్నాడు జిల్లా పట్టణ కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ క్యాడర్ క్యాంపు పల్నాడు జిల్లా అధ్యక్షులు బుదాల బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా, బి ఎస్ పి స్టేట్ సెంట్రల్ కో ఆర్డినేటర్ లక్కెపోగు వందనకుమార్ పాల్గొని రాజకీయ శిక్షణా తరగుతులు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యా వంతులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆలయం మూసివేత

ఆదివారం ఏర్పడనున్న చంద్రగ్రహణం కారణంగా ఇంద్రకీలాద్రి ఆలయం మూసివేస్తున్నట్లు ఆలయాధికారులు ప్రకటించారు. మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 'కవాట బంధనం' చేయనున్నట్లు తెలిపారు. తిరిగి సోమవారం తెల్లవారుజామున ఆలయ పునఃప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. ఉదయం 8:30 వరకు ఆలయ శుద్ధి, స్నపనాభిషేకం, అర్చన వంటి పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు...

## హైదరాబాద్‌లో డ్రగ్స్ డెన్

### 12వేల కోట్ల మాదక ద్రవ్యాలు స్వాధీనం

హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ తయారీ కేంద్రం గుట్టురట్టయ్యింది. మేడ్చల్ జిల్లాలో శనివారం మహారాష్ట్ర క్రైమ్ బ్రాంచ్ స్పెషల్ ఆపరేషన్ నిర్వహించింది. మహారాష్ట్రలో తీగ లాగితే.. హైదరాబాద్ లో డ్రగ్స్ డొంక బయటపడింది. హహారాష్ట్ర క్రైమ్ బ్రాంబ్ దాడిలో పెద్దఎత్తున డ్రగ్స్ తయారుచేస్తున్నట్టు గుర్తించారు. మేడ్చల్ జిల్లా పరిధి చర్లపల్లిలోని ఓ కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ఈ దాడుల్లో రూ.12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ లభ్యమయ్యాయి. 32 వేల లీటర్ల రా మెటీరియల్ స్వాధీనం చేసుకున్నారు. 13 మందిని మహారాష్ట్ర పోలీసులు అరెస్ట్ చేశారు.

## సెప్టెంబరు 9న రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్సీపీ రైతు పోరు

విజయవాడ సెప్టెంబర్ – 7

ఈ నెల 9 న రాష్ట్రవ్యాప్తంగా వైకాపా రైతు పోరు నిర్వహించనున్నది. యూరియా, ఎరువులు దొరక్క రాష్ట్ర వ్యాప్తంగా క్యూ లైన్లలో అల్లాడుతున్న అన్నదాతలు. కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంపై వైయస్ఆర్సీపీ రైతు పోరు జరుపుతారు. యథేచ్ఛగా యూరియాని బ్లాక్ మార్కెట్కి తరలించి అధిక ధరలకి అమ్ముకుంటున్నారని రైతులతో సెప్టెంబరు 9న రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్సీపీ ఉద్యమం చేపట్టనుంది.

==============================

## అంగవైకల్యం చెందిన మహిళకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన సీఐ విజయలక్ష్మి



బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ – 7

కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని మద్దిరెడ్డిపల్లి గ్రామ నివాసి అయిన యాదవ కులానికి చెందిన లక్ష్మీదేవి, వయస్సు 50సం//లు,. ఈమెకు కాలికి చిన్న దెబ్బతగిలి, బొబ్బలు వచ్చి, షుగర్ వల్ల , ఆ గాయానికి పురుగులు పడటం వలన , కాలు బాగా చెడిపోయింది. అందువల్ల డాక్టర్ కాలు క్రింది భాగాన్ని తొలగించారు. ఈమెకు తల్లిదండ్రులు, భర్త ఢ పిల్లలు ఎవ్వరూ లేరు. అందువల్ల ఆర్థిక ఇబ్బందుల వల్ల మందులకు మరియు పూట గడవడానికి కష్టంగా ఉండడంతో గ్రామస్తులు ఫోన్ ద్వారా సిఐ జయలక్ష్మి కి సమాచారం ఇవ్వడంతో సిఐ విజయలక్ష్మి మానవ దృక్పథంతో మానవసేవే మాధవ సేవ గా భావించి రు.4000/నగదు, ఒక వెయ్యి రూపాయలు వంటసరుకులు వారి తండ్రి లెక్కల సిద్ధారెడ్డి చేతుల మీదుగా లక్ష్మీదేవి ఇంటిదగ్గర అందించడం జరిగినది.

# పత్తి పంటలో లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలి: మల్లేష్ కుమార్

**సి.బెళగల్ సెప్టెంబర్ – 7:**



రాబోయే కాలంలో ప్రతి ఒక్క రైతు తప్పకుండా నానో యూరియా, నానో డీఏపీలను వాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ అన్నారు. శనివారం సి.బెళగల్ మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) వారి సౌజన్యంతో రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ కుమార్ మాట్లాడుతూ రైతులకు నానో యూరియా మరియు నానో డీఏపీల వాడకాన్ని గురించి వివరించారు. రాబోయే కాలంలో ప్రతి రైతు తప్పకుండా నానో యూరియా, డిఎపీలను మరియు ఇతర ఎరువుల వాడకం గురించి రైతులకు తెలిపారు. అనంతరం జిల్లా వనరుల కేంద్రం, మండల వ్యవసాయ అధికారి వెంకట రంగా రెడ్డి మాట్లాడుతూపత్తి పంటలో గులాబీ పురుగు నివారణకు తీసుకోవాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు తెలిపారు. ఎండాకాలంలో లోతు దిక్కులు చేసుకొనుట ద్వారా కోశస్థ దశల నుంచి పురుగును నాశనం చేసుకోవచ్చని, పొలం చుట్టూ తుత్తర బెండ, ఉమ్మెత్త లాంటి కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. సేంద్రియ ఎరువులు, నత్రజని ఎరువుల సమతుల్యతను పాటించి, గులాబి రంగు పురుగు ఉధృతిని తగ్గించవచ్చని తెలిపారు. అలాగే మొక్కజొన్న పంటలో విధ్వంసకరమైన కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ యాజమాన్య పద్ధతులు ఎకరానికి ఒక దీప ఎరని ఏర్పాటు చేసుకోవాలని, ఒక ఎకరమునకు ఐదు నుంచి ఆరు లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకొని రెక్కల పురుగు ఉనికిని గమనించాలని తెలిపారు. ఎర్ర పంట లుగా ఆముదం, బంతి మొదలైనవి పొలం చుట్టూ నాటుకోవాలని తెలిపారు. అనంతరం కత్తెర పురుగు ఎక్కువగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన నివారణ చర్యలను రైతులకు వివరించారు. అనంతరం రైతులకు వ్యవసాయ అధికారులు పలు సలహాలు, సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఆసిఫ్, ఎంపీఈఓ వెంకటేశ్వర్లు, రైతులు పెద్దరాజు, నరసింహారెడ్డి, రామాంజనేయులు, మిన్నెల, తదితరులు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డునువ్యతిరేకిస్తూ 26 మంది రైతులు హైకోర్టులో న్యాయపోరాటం



**బహ్మంగారిమఠం సెప్టెంబర్ – 7**

మైదుకూరు టు తాటిచెర్ల 167టుబీ రోడ్డు వెడల్పులో భాగంగా వనిపెంట గ్రామంలో వెళ్లే ప్రధాన రోడ్డుకాదని కేవలం 100 మీటర్ల దూరంలో రైతు కుటుంబాల ఉపాధిమీద దెబ్బ కొట్టి బైపాస్ రోడ్డు పేరుతో నేషనల్ హైవే, రెవెన్యూ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ26 మంది వనిపెంట గ్రామ రైతులు రాష్ట్ర హైకోర్టులో న్యాయపోరాటం చేస్తూ ఏప్రిల్ నెల25వ తేదీ 2025 సంవత్సరం రైతులు వేసిన కేసురిజిస్ట్రేషన్ జరిగింది. కేస్ నెంబర్ 10942గా జరిగినదని కడప జిల్లా బార్అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది బొగ్గుల గుర్రప్ప నాయుడు, రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి. రమణ ఈరోజు రైతులతో కలిసి కడుపలో మీడియాకు ఈరోజు తెలియజేయడం జరిగింది. పై ఇ రువూరు మాట్లాడుతూ మొదట గ్రామంలో సర్వే చేసి మార్కు వేసిన నేషనల్ హైవే అధికారులు గ్రామంలో ఎవరు అబ్జెక్షన్ లేకపోయినా ప్రధాన రోడ్డుకు కేవలం 100 మీటర్ల దూరంలోనే బైపాస్ పేరుతోరైతు కుటుంబాల ఉపాధిమీద దెబ్బ కొట్టే నిర్ణయాన్ని తీసుకున్న నేషనల్ హైవే ,రెవెన్యూ అధికారులపై న్యాయపోరాటం చేస్తామని న్యాయస్థానాన్ని కాదని బలవంతంగారైతుల పొలాల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తే రైతులకు అండగా రైతు సేవా సమితి, గ్రామ ప్రజలు, న్యాయవాదులు కలసి ఎదురొడ్డి నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరుమార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వనిపెంట గ్రామ రైతు కటారి వీరన్న, రైతులు కామిశెట్టి శివ. భూమిరెడ్డి శ్రీనివాసులు, రైతు సేవ సమితి మైదుకూరు పట్టణ అధ్యక్షుడుకాన గూడూరు.రామ్మోహన్ పాల్గొన్నారు.

## రైతుల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

- ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు...
- రైతన్నకు బాసటగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.....
- మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష



కడప (బ్రహ్మంగారిమఠం) కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషా కార్యాలయంలో, జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో రైతు విభాగం జిల్లా అధ్యక్షులు సమ్మటూరు ప్రసాద్ రెడ్డి రైతు విభాగం నగర అధ్యక్షులు రూప అశోక రెడ్డిలు పాల్గొన్నారు.మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా గారు మాట్లాడుతూ.. "కూటమి ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూపుతోంది. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా ఒక్క వ్యవసాయ పథకం కూడా అమలు కాలేదు. ప్రభుత్వం కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతోంది."ఈ సమావేశంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా ఎరువుల కొరత, ప్రభుత్వ నిబంధనలు, వ్యవసాయ పథకాల్లో ఆలస్యం వంటి అంశాలపై నేతలు తీవ్ర విమర్శలు చేశారు.రైతులకు అండగా: నిరసన ర్యాలీ సెప్టెంబర్ 9వతేదీ 2025 ఉదయం 9:30 గంటలకు వైఎస్ఆర్ జిల్లా కార్యాలయం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకుర్యాలీ గా వెళ్లి రైతుల సమస్యలపై వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు.



## ఫుల్ సెక్యూరిటీతో తాడిపత్రిలోకి పెద్దారెడ్డి ఎంట్రీ

అనంతపురం సెప్టెంబర్ 7

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎట్టకేలకు తాడిపత్రిలో అడుగు పెట్టారు. కొంత కాలంగా ఆయన తాడిపత్రిలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తూ ఉన్నా.. జేసీ ప్రభాకర్ రెడ్డి వర్గం దాడులు చేస్తుందన్న కారణంగా పోలీసులు ఎప్పటికప్పుడు ఆపుతూ వస్తున్నారు. శాంతిభద్రతల సమస్యలు వచ్చే అవకాశం ఉండటంతో పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ఓ సారి హైకోర్టు అనుమతి ఇచ్చినప్పటికీ ఆయన అడుగుపెట్టలేకపోయారు. తర్వాత హైకోర్టు కూడా అనుమతి నిరాకరించింది. దాంతో ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లి అనుమతి తెచ్చుకున్నారు. భద్రత ఖర్చు తానే పెట్టుకుంటానని సుప్రీంకోర్టుకు భరోసా ఇచ్చారు. దాంతో మూడు వందల మంది పోలీసుల భద్రతకు ఆయన ఖర్చులు చెల్లించి.. తాడిపత్రిలోకి అడుగుపెట్టారు. తాడిపత్రి రాజకీయ చరిత్రలో వైసీపీ, తెలుగుదేశం పార్టీ మధ్య తీవ్ర ఘర్షణలు సర్వసాధారణంగా మారాయి.

# సరూర్నగర్ చెరువు కట్ట మీద గణేష్ నిమజ్జనంలో అపశృతి..!

## క్రేన్ హుక్ జారీ ట్రక్ మీదనే పడిపోయిన వినాయక విగ్రహం




**ఎల్బీనగర్, సెప్టెంబర్ 07 (భారత శక్తి):**
ఎల్బీనగర్ నియోజకవర్గంలోని లింగోజిగూడ డివిజన్ ధర్మపురి కాలనీలోని, ధర్మపురి కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం కోసం శనివారం తెల్లవారుజామున సరూర్నగర్ చెరువు వద్దకు వచ్చారు.అయితే చెరువు వద్ద ఏర్పాటు చేసిన క్రేన్ నం.7 వద్ద గణేష్ నిమజ్జనం జరుగుతున్న సమయంలో క్రేన్ సిబ్బంది నిర్లక్ష్యం వలన గణేష్ విగ్రహం పూర్తిగా కింద పడిపోయింది.అదృష్టం కొద్దీ విగ్రహం తెచ్చిన ట్రక్ పైన ఎవరూ లేకపోవడం వలన పెద్ద ప్రమాదం తప్పింది. దీంతో అసోసియేషన్ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమాచారం అందుకున్న గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ జోన్ డీసీపీ సిహెచ్. ప్రవీణ్ కుమార్ సరూర్నగర్ సీఐ సైదిరెడ్డి, జిహెచ్ఎంసి సరూర్నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి. శ్రీనివాస్ హాజరై అసోసియేషన్ సభ్యులతో చర్చించడం జరిగింది.ధర్మపురి కాలనీ యూత్ అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన మేరకు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. క్రేన్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అటు పిమ్మట పోలీసులు,అధికారులు, జిహెచ్ఎంసి అధికారులు గణేష్ విగ్రహం నిమజ్జనం చేశారు.

# బీఎస్ఆర్ కాలనీ గణపతి లడ్డు రూ.2,00,616..



అమీన్ పూర్, సెప్టెంబర్ (భారత శక్తి ):అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీఎస్ఆర్ కాలనీ లో ఏర్పాటు చేసిన గణపతి లడ్డును శనివారం వేలం పాట నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు సోమేశ్వరరావు ఆధ్వర్యంలో లడ్డు వేలం పాట జరిగింది. బీఎస్ఆర్ కాలనీ రోడ్ నెంబర్ 7 లో నివాసం ఉండే సుధాకర్ రూ.2,00,616(రెండు లక్షల ఆరు వందల పదహారు)లకు లడ్డును వేలం పాటలో దక్కించుకున్నారు. అనంతరం గణేష్ నిమజ్జనాన్ని ఆట పాటల మధ్య అత్యంత వైభవంగా ఉత్సాహంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ... నవరాత్రులు ముగించుకొని గంగమ్మ ఒడికి బయలుదేరుతున్న గణనాథుని లడ్డు వేలంపాటలో సొంతం చేసుకున్నాను,ప్రతి ఏటా బి ఎస్ ఆర్ కాలనీలో నిర్వహించే గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుని ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు ఆటపాటలతో చక్కని కోలాటాల నడుమ గణేష్ ఊరేగింపు కన్నుల పండుగ జరుగుతుంది.
ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా ముగిసిన రుద్రారం సిద్ధి గణపతి వార్షిక బ్రహ్మోత్సవాలురథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





**పటాన్చెరు సెప్టెంబర్ 7 (భారత శక్తి):**
ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గ్రామంలో గల ప్రసిద్ధ శ్రీ సిద్ధి గణపతి దేవాలయంలో వినాయక చవితిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు పాండు,
సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, ఆలయ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, ఈవో లావణ్య , ఆలయ కమిటీ డైరెక్టర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రకృతి సంరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం: జిల్లా కలెక్టర్..





**సంగారెడ్డి, సెప్టెంబర్ 7 (భారత శక్తి ):** శనివారం కొండాపూర్ మండలం తొగరపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆవరణలో మెగా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు- వనమహోత్సవం కార్యక్రమం విద్యార్థులకు పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా మాట్లాడారు. పరీక్షలకు ముందుగానే అన్ని అంశాలపై విద్యార్థులు పట్టు సాధించి శత శాతం ఫలితాలు సాధించేలా పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. శత శాతం ఫలితాల సాధనకు విద్యార్థులకు సరైన మార్గదర్శనం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది అన్నారు. తొగరపల్లి ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ కింద స్పోర్ట్స్ మెటీరియల్ కంప్యూటర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. కంప్యూటర్ పరిజ్ఞానంపై విద్యార్థులు పట్టు సాధించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇటీవల నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలలో అమలవుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పథక కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం
కలెక్టర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని, బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు అందుకున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు సరఫరా ఐన బెడ్ షీట్లు , దుప్పట్ల ను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను చదివినయోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా క్రమశిక్షణ పౌరులుగా రూపొందాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలాల స్మార్ట్ కిచెన్ పనులు వేగవంతంగా పూర్తి చేయండి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**వైయస్సార్ కడప జిల్లా, సెప్టెంబర్ 7(భారతశక్తి):** మండలాల స్మార్ట్ కిచెన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాలోనీ మండలాల్లో స్మార్ట్ కిచెన్ ల నిర్మాణాల అంచనాలు,టెండర్లు, మెటీరియల్ సంబంధిత అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీసీ ద్వారా నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇప్పటికే కడప, సి కె దిన్నే, జమ్మలమడుగు మూడు మండలాల్లో స్మార్ట్ కిచెన్ లను విజయవంతంగా ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందచేస్తున్నామని తెలిపారు. మిగిలిన 33 మండలాలలో వివిధ స్కూళ్లలో స్మార్ట్ కిచెన్ల నిర్మాణాలకు సంబంధించి టెండర్లు పిలిచి రానున్న మూడు నెలల్లో పూర్తి చేసే విధంగా అధికారులు ప్లాన్ అఫ్ యాక్షన్ తయారు చేయాలని ఆదేశించారు. ప్రతి స్మార్ట్ కిచెన్ 1200 చదరపు అడుగులలో నిర్మాణాలు చేపట్టాలన్నారు అలాగే స్మార్ట్ కిచెన్ కు సంబంధించిన మెటీరియల్ ఆయా మండలాలలో విజయవంతమైన వ్యక్తులను గుర్తించి పి 4 భాగస్వామ్యంతో అందించే విధంగా కృషి చేయాలన్నారు. బద్వేల్ నియోజకవం-గం లోని అన్ని మండలాల్లో ఇప్పటికే పి4 భాగస్వామ్లను గుర్తించామని అదేవిధంగా మిగిలిన మండలాలు త్వరితగతన గుర్తించాలన్నారు.స్మార్ట్ కిచెన్ లకు అవసరమైన ప్రకృతి వ్యవసాయ కూరగాయలు, ఆకుకూరలు అందజేయడానికి స్వయం సహాయక గ్రూపులను భాగస్వామ్యం చేయాలన్నారు. అలాగే స్మార్ట్ కిచెన్ పరిధిలోని పాఠశాలలకు ఆహార పదార్థాలను సరఫరా చేయడానికి ఏజెన్సీల ద్వారా వాహనాలను గుర్తించాలన్నారు. ప్రతి స్మార్ట్ కిచెన్ కు కిచెన్ మేనేజర్ నియమించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ డిఎం జోయల్ విజయ్ కుమార్,డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, డిఇఓ శంషుద్దీన్,డ్వామా పిడి ఆదిశేషారెడ్డి, సీపీఓ హజరతయ్య, పంచాయతీ రాజ్ ఎస్ ఈ మద్దన్న, తదితర అధికారులు పాల్గొన్నారు.

# నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్





**అమీన్ పూర్ సెప్టెంబర్ 7 (భారత శక్తి):** భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అమీన్ పూర్ మున్సిపల్టీలో ఏర్పాట్లను ఎప్పటిక ప్పుడు పర్యవేక్షిస్తున్నామని జిల్లా అడిషనల్ కలెక్టర్ అమీన్ పూర్ స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం నాడు అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని జయలక్ష్మి నగర్ నిమజ్జనం పాయింటును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రులు పూజలు అందుకున్న వినాయకుడికి ఘనంగా వీడ్కోలు పలికేందుకు భక్తులు సిద్ధమవుతుండగా ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర సాగేందుకు జిల్లా యంత్రాంగం తో పాటు మున్సిపాలిటీ పోలీస్ మరియు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారని ఆయన అన్నారు. ప్రధానంగా అమీన్పూర్ వ్యాప్తంగా అన్ని కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకులు పెద్ద ఎత్తున నిమజ్జనానికి సిద్ధంగా ఉన్నాయని దానికి అనుగుణంగా మున్సిపల్ యంత్రాంగం మరియు పోలీస్ శాఖ విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉన్నారని ఎక్కడ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయడం సంతోషకరమని ఆయన అన్నారు. ఆయనతో పాటు స్థానిక మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, అమీన్పూర్ సిఐ నరేష్, వివిధ శాఖల అధికారు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను నెంబర్ వన్ స్థాయికి తీసుకురావాలి:


## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, సెప్టెంబర్ 7(భారత శక్తి) :** ఏడేళ్లలో జరిగిన అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకుని మరో ఏడాదిలో వైఎస్ఆర్ కడప జిల్లాను జాతీయ స్థాయిలో నెంబర్ వన్ స్థాయికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు.
ఆకాంక్ష జిల్లా, ఆకాంక్ష బ్లాకుల్లో ఆరు విభాగాల్లో లక్ష్యాలను సాధించిన నేపథ్యంలో సంబంధిత భాగస్వామ్య శాఖల అధికారులు, ఫ్రంట్ లైన్ అధికారులు, సిబ్బందిని అభినందిస్తూ కడప మాధవి కన్వెన్షన్ హాలులో "సంపూర్ణత అభియాన్ సత్కార కార్యక్రమం" ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా.. ఆకాంక్ష జిల్లా, బ్లాకుల లక్ష్య సాధనకు చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి ఆయా శాఖలు ప్రదర్శించిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటైన సభలో.. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లు ఎడిపి భాగస్వామ్య శాఖల అధికారులు, ఫ్రంట్ లైన్ అధికారులు, సిబ్బందికి పథకాలను, ప్రశంసా పత్రాలను బహుకరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కడప ఆకాంక్ష జిల్లాలో ఎంపిక కాబడిన చింతకొమ్మదిన్నె, జమ్మలమడుగు ఆకాంక్ష బ్లాక్ లలో నీతీ ఆయోగ్ గుర్తించిన 6 అంశాల్లో "సంపూర్ణత అభియాన్" కార్యక్రమాన్ని సంభందిత శాఖలైన వైద్య ఆరోగ్య, శిశు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యసాయ, పట్టణాభివృద్ధి మొదలైన శాఖల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వము గుర్తించిన ఆరు ముఖ్యమైన ఇండికేటర్స్ (జీవన ప్రమాణాలు మెరుగు పరచుటలో) సంబంధించి సంతృప్తికర స్థాయిని పొందడమే సంపూర్ణత అభియాన్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.
అయితే ఫిబ్రవరి 2024 నాటికి ఆకాంక్ష జిల్లా, బ్లాకుల్లో వైద్య ఆరోగ్య రంగంలో ప్రెగ్నన్ట్ ఉమెన్ సమస్యలను, ఐసిడిఎస్ లో బాలింత తల్లుల పోషకాహార సమస్యలు, విద్య శాఖలో ఎడ్యుకేషన్ లో మౌలిక సదుపాయలు, వ్యవసాయంలో సాయిల్ హెల్త్ కార్డులు పంపిణి, గ్రామీణాభివృద్ధి రంగాలలో %ూ౦+ూ% గ్రూపులకు బ్యాంకు రుణాలు అందజేయడం.. వంటి ఆరు అంశాల్లో జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకుని వచ్చే సంపూర్ణత అభియాన్ అభివృద్ధి లక్ష్యాన్ని 100% సంతృప్తికర స్థాయిలో సాధించినందులకు గాను నీతి ఆయోగ్ మన జిల్లాకు మొదటి ర్యాంకును ప్రకటించడం జరిగిందన్నారు.
ఆరు ప్రమాణికాల్లో అభివృద్ధిని ఆకాంక్షిస్తూ.. 2018 నుండి ఇప్పటి వరకు పూర్తిస్థాయి అభివృద్ధిని సాధించడం జరిగిందన్నారు. అందుకు కృషి చేరిన ఆయా శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందిని అభినందిస్తున్నామన్నారు. ఇంకా కొన్ని పారామీటర్లకు సంబంధించి.. క్షేత్ర స్థాయిలో సంత్రుప్త స్థాయిని అలాగే కొనసాగించేందుకు సంబందిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి... అధిగమించిన లక్ష్యాల రేటింగ్ ను తిరిగి క్రిందకు పడిపోకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై వుందన్నారు. మౌలిక వసతులు, ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ ఎడ్యుకేషన్, లర్నింగ్ పర్ఫార్మెన్స్ లో ఇంకా ప్రగతి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఫైనాన్సియల్ ఇంక్లుషన్స్ మరింత సమ-ర్థవంతంగా సాగేందుకు అన్ని రకాల బ్యాంకింగ్ రంగ అధికారులు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు కృషి చేయాల్సి ఉందన్నారు. అనున్న మరో మాసంలో.. జిల్లాలో మండల, గ్రామ స్థాయి వరకు అన్ని అంశాల్లో అందుబాటులో ఉన్న డేటా సహాయంతో అన్ని శాఖల అధికారులు.. ఎంత అభివృద్ధి సాధించాం, ఆ ప్రగతి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎంత మే-రకు సాధించాం, ఇంకా సాధించాల్సిన వనరులు, ఆర్థిక అవసరాలకు సంబంధించిన పూర్తి స్థాయి వివరాలతో.. నివేదికలు తయారు చేసి త్వరలో జరిగే రివ్యూ సమావేశంలో సమర్పించాలన్నారు. ఈ విషయంలో ఆయా అంశాలకు సంబంధించి మనకు అందుబాటులో ఉన్న యంగ్ ప్రొఫెషనల్స్ సహాయ సహకారాలు తీసుకొని.. క్షేత్ర స్థాయిలో సంతృప్త స్థాయి-ిలో లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు.
ఆకాంక్ష జిల్లా, బ్లాకుల్లో రాబోవు ఆరు నెలల్లో మనం సాధించవలసిన లక్ష్యాలను సంతృప్త స్థాయిలో అధిగమించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పి4 పథకంలో భాగంగా "స్టార్ట్ అప్ కడప" ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్ నిర్మాణం కోసం పునాది వేయడం జరిగింది. జిల్లాలో 85 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగులో ఉన్నాయని, జిల్లా అధిక వృద్ధిలో ఉద్యాన పంటలు కీలక పాత్ర పోషిస్తోందనడంలో అతిశయోక్తి లేదన్నారు. అలాగే సూక్ష్మనీటి సాగు పథకం ద్వారా జిల్లాలో ఉద్యాన పంటలకు మంచి సహకారం అందివ్వడం జరుగుతోంది. డ్వామా పథకం ద్వారా జిల్లాలో నీటిని పొదుపు చేస్తూ.. వాటర్ హార్వెస్టింగ్ పనులను లక్ష్యాలను అధిగమించి పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని కెనాల్స్ పరిధిలోని చెరువులను పునరుద్ధరించి భూగర్భ జలాలను రిస్టోర్ చేయడం జరుగుతోందన్నారు. అభ్యసన సమర్థ్యాలను మె-రుగు పరచడంలో జిల్లా ముందంజలో ఉందన్నారు. ఫైనాన్సియల్ ఇంక్లుషన్ లో భాగంగా 6 పారామీటర్లకు సంబంధించి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా అన్ని రకాలుగా ముందంజలో ఉన్నామన్నారు. స్కిల్ దేవెలప్మెంట్ కు సంబంధించి రూరల్, అర్బన్ లెవెల్ లో అనేక నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. రానున్న ఆరు నెలల్లో మరిన్ని సాంకేతిక నైపుణ్య అబివృద్ధి కార్యక్రమాలను నిర్వహించి అనేక రకాల విద్యా ఉపాధి, ఉద్యోగ అవకాశాలను జిల్లా యువతకు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు అభివృద్ధి సాధనకు చిహ్నంగా హస్త ముద్రికలను అద్దాడంతో పాటు.. జిల్లాకు హాష్ ట్యాగ్ కొటేషన్లను కూడా ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమములో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి హజరతయ్య, డిఎంహెచ్ఓ డా. శ్రీ నాగరాజు, ఐసిడిఎస్ పిడి రమాదేవి, డీఈవో శంశుద్దీన్, డిఏవో చంద్రా నాయక్, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, ఎల్డిఎం జనార్దనం, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, నీతి ఆయోగ్ యంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగాల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యం: దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి సెప్టెంబర్ 7 (భారత శక్తి):**
శనివారం , జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లాలోని కేజీబీవీ మోడల్ స్కూల్స్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన మౌలిక వసతులు కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా , వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు . జిల్లాలో ఉన్న కేజీబీవీ, మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థుల హాస్టల్ నిర్వారణకు అవసరమైన సదుపాయాల కల్పన బెడ్స్, కిచెన్ సామాగ్రి, టేబుల్స్, ప్లేట్స్, పుస్తకాలు, డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు, స్పోర్ట్స్ కిట్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పనపై సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులు వేగంగా పూర్తి చేయాలని మంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో ఉన్న అన్ని కేజీబీవీ పాఠశాలలు మోడల్ పాఠశాలలో రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థులకు కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా ప్రభుత్వ రంగంలోని అన్ని పాఠశాలలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య రంగాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎంతగానో ప్రాధాన్యమిస్తుందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో కావాల్సిన వసతులు పై సమగ్ర నివేదిక రూపొందించాలని, వాటి ప్రాధాన్యాన్ని అనుసరించి సిఎస్ఆర్ నిధులు కేటాయించి మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో ఆయా పరిశ్రమలు చేపట్టిన పనులను ఆయా శాఖల అధికారులు నిరంతరం తనిఖీ చేసి పనులు నాణ్యతతో జరిగేలా చూడాలని మంత్రి అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటుతో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ కు దీటుగా అభివృద్ధి చెందుతాయన్నారు. సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో అవసరమైన ఫర్నిచర్ కిచెన్స్ సామాగ్రి స్పోర్ట్స్ కిట్ లు ,సి ఎస్ ఆర్ నిధులతో అందుబాటులో ఉంచారు అన్నట్లు మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ ,జడ్పీ సీఈఓ జానకిరెడ్డి , జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జానాయక్,సిపి ఓ బాలశౌరి , పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, టి ఎస్ ఈ డబ్ల్యు ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు .

# ఎన్నికల్లో బీసీ డిక్లరేషన్ సంబరాలు..



కామారెడ్డి జిల్లా, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 07: ఎన్నికల్లో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన వేదిక పైనే, అసెంబ్లీలో తీర్మానం చేసి దాన్ని అమలు చేసుకుని సంబరాలు చేసుకుంటూ ఈనెల 15న కామారెడ్డి పట్టణంలో బహిరంగ సభ ఏర్పాట్లు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నివాసంలో బహిరంగ సభ సన్నాహక సమావేశంలో పాల్గొన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇన్చార్జ్ మంత్రి సీతక్క,7-9-25 నాడు కామారెడ్డి పట్టణంలో ఇన్చార్జి మంత్రి సీతక్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కామారెడ్డి పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నారు.బహిరంగ సభలో పాల్గొననున్న రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య, జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొనే అవకాశం.కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చిన విధంగా 42% రిజర్వేషన్ అమలు చేయడానికి శాసనసభ సమావేశాల్లో బిల్లు పై ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్ కు పంపించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బలహీన వర్గాల సోదరులు ఆశలు నెరవేరుస్తు ఎన్నికల్లో వారికి 42% రిజర్వేషన్ తో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుంది, కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు పెట్టుకున్న నమ్మకం నిలుపుకుంది, నాడు కులగణన సర్వే జరుగుతుంటే, బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు తమ వివరాలు ఇవ్వద్దని బహిరంగంగా పిలుపునిచ్చారు.వివరాలను ఎలా ఇస్తాం? ఎవరికి పడితే వారికి ఎలా ఇస్తాం? అంటూ మాట్లాడారు.ప్రతిపక్ష నాయకులు ప్రజలను మిస్‌లీడ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బలహీన వర్గాల సంఘాలు పిలిచి మరి బహిరంగ సభ పెట్టి సంబరాలు జరుపుకుంటాం అన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆఫ్ మీడియా వెల్ఫర్ సొసైటీ వారిని ఘనంగా సత్కరించిన మాజీ జడ్పీటీసీ..



బూర్గంపాడు సెప్టెంబర్ 07(భారతశక్తి): మండల పరిధిలోని సారపాక ముత్యాలమ్మ నగర్ లో గల సత్యనారాయణ స్వామి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చెసిన బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మన వెల్ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ అక్షరాల రూపంలో వందల మదిలో సత్యం అనే కదలిక కలిగించే ఓ జర్నలిస్ట్ అన్నలకి ముందుగా జర్నలిస్ట్ డే శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక బాధ్యతగా జీతం లేని ఉద్యోగంలో అన్నిటికీ ముందుండే జర్నలిస్ట్ అన్న కి సమాజం పట్ల ఉండే బాధ్యత గొప్పదన్నారు. ఒక రాజకీయ నాయకుడు చేసే సేవలను వారు చేసే అన్యాయాలని ప్రశ్నించాలన్న తన కలం తో పాటు తనకేం జరుగుతుందో అని కూడా ఆలోచించకుండా ప్రజలదృష్టికి తీసుకెళ్లే వారే విలేకరి అన్నారు.ప్రభుత్వంలో జరిగే లోటుపాట్లను, అన్యాయాల్ని అక్రమాలను వేలెత్తి చూపేవారన్నారు. ఈ కార్యక్రమంలో సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, టౌన్ యూత్ ప్రెసిడెంట్ సోము లక్ష్మి చైతన్య రెడ్డి, భూక్యా కృష్ణ, ఉద్యాకారులు పొడియం నరేందర్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బెజ్జంకి కనక చారి, తుపాకుల రవి, పంగి సురేష్, మరియు మండల నాయకులు, కార్యకర్తలు, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల వలన జరిగిన నష్టానికి గల కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి- జిల్లా కలెక్టర్..



కామారెడ్డి జిల్లా,(భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 07: జిల్లాలో కురిసిన అధిక వర్షాల వలన జరిగిన నష్టానికి గల కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈనెల 12వ తేదీలోగా రిపోర్ట్ అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీఓలు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, అగ్రికల్చర్, హౌసింగ్, పంచాయతీ, ఆర్ డబ్లూ ఎస్, విద్యుత్, మున్సిపల్ ఇతర శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ, ఈనెల 4వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వరదల నియంత్రణకు శాశ్వత పరిష్కారాలను చూపాలని ఆదేశించారని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి వరదలు సంభవిస్తే నష్టం తీవ్రత తగ్గించేలా ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలని ఆదేశించారన్నారు. శాశ్వత పరిష్కారం కోసం లోతట్టు ప్రాంతాలు, ఈమధ్య అధిక వర్షాలతో దెబ్బతిన్న పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని కాలనీలో, ఆవాసాలలో వరద తీవ్రత రావడానికి కారణం గుర్తించి ఆక్రమణలు తొలగించాలని సూచించారు. సీఎం ఆదేశించిన విధంగా జిల్లాలో వరదలతో దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించేందుకు వెంటనే చేయవలసిన పనులకు, శాశ్వత పనులకు మరొకసారి ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు.డివిజన్ స్థాయిలలో సబ్ కలెక్టర్/ ఆర్డిఓ ల నేతృత్వంలో కమిటీని పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, మండల స్థాయి అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులతో కమిటీ వేస్తున్నామని ఆ కమిటీ ఆయా డివిజన్లలో పర్యటించి అధిక వర్షాల వలన దెబ్బతిన్న ఇరిగేషన్ ప్రాజెక్టులు, రహదారులు, పంట చేలు, గృహాలు, వరద బాధిత గ్రామాలు, కాలనీలను సందర్శించి అధిక వర్షాల సమయంలో వచ్చిన వరదలతో ముంపుకు గురవ్వడానికి, ఆయా వనరులు దెబ్బతినడానికి గల కారణాలను తెలుసుకొని భవిష్యత్తులో అధిక వర్షాలు వచ్చిన తీవ్ర నష్టం సంభవించకుండా శాస్త్రీయంగా సలహాలు సూచనలు అందించాలని అన్నారు. అదనంగా కల్వర్టులు, చెక్ డ్యామ్ లు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. కామారెడ్డి పట్టణం, రాజంపేట మండలాల్లో నష్ట తీవ్రత ఎక్కువ ఉందని అదేవిధంగా జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా స్టడీ చేయాలని అన్నారు. ఆక్రమణలను స్వాధీనం చేసుకోవడం, అక్రమ నిర్మాణాలను తొలగించడం లేదా రిపోర్ట్ చేయాలని అన్నారు. ఈనెల 12వ తేదీలోగా రిపోర్ట్ అందజేయాలని అన్నారు. జిల్లా స్థాయి ఫ్లడ్ మేనేజ్మెంట్ కమిటీలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పి , ఏసీ ఎల్బి, సీఈ ఇరిగేషన్, డివిజన్ స్థాయిలో లాగానే జిల్లా స్థాయిలో కూడా సంబంధిత అధికారులు కమిటీలు ఉంటారని ఏసి రెవెన్యూ కన్వీనర్ గా ఉంటారని తెలిపారు. బాధితులకు వివిధ ఎన్జీవోలు అందించే రిలీఫ్ మెటీరియల్ ఎక్కువ నష్టం వాటిని ప్రాంతాల్లో సరిగా అందేలా చూడాలని అన్నారు. ఇసుక మేటల వలన దెబ్బతిన్న పంటల వివరాలను డిఆర్డిఓ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు వ్యవసాయ అధికారులు సేకరించి గ్రామ సభలో చర్చించి అందించాలని, జిల్లావ్యాప్తంగా దెబ్బతిన్న దాదాపు 1600 ఇండ్లను పరిశీలించి అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకం కోసం ప్రపోజల్ చేయాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, కామారెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవోలు వీణ, పార్థ సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలల న్యాయం, పిల్లల రక్షణ చట్టాల అమలులో సమస్యలు మరియు సవాళ్లు



కడప, సెప్టెంబర్ 7(భారత శక్తి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా డాక్టర్ సి.యామిని, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప మరియు ఎస్. బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప కోర్టు ప్రాంగణంలో గల న్యాయ సేవ సదన్ నందు "బాలల న్యాయం మరియు పిల్లల రక్షణ చట్టాల అమలులో సమస్యలు మరియు సవాళ్లు" మొదలగు అంశాలపై జిల్లా అధికారులతో "జిల్లా స్థాయి సమావేశము" నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ "బాలల న్యాయం మరియు పిల్లల రక్షణ చట్టాల అమలులో సమస్యలు మరియు సవాళ్లు" మొదలగు అంశాలపై జిల్లా అధికారులతో చర్చించడం జరిగినది. జేజేబి చట్టము 2015, ఫోక్సో చట్టం 2012, పిసిఎంఏ 2006, బాల కార్మిక (నిషేధ మరియు నియంత్రణ) చట్టము 1986, పిసి మరియు పిఎన్డిటి చట్టము 1994, ఆర్టీఈ 2009, హెచ్ ఏ ఎం ఏ చట్టము 1956, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వికాస చట్టం 1977, ఎంటిపి చట్టము 2021, అంగీకారాలు ఉన్న వ్యక్తుల హక్కుల చట్టం 2016 మొదలగు చట్టాల అమలులో సమస్యలు మరియు సవాళ్లు మొదలు అంశాలపై చర్చించడం జరిగినది. డిపార్ట్మెంట్ ల వారిగా సమస్యలు మరియు సవాళ్లు అంశాలను ఇవ్వడం జరిగినది, బాల్య వివాహాలు, గర్భధారణ, పిల్లల ఆరోగ్యం విద్య పునరావాసం, ప్రభుత్వ పథకాలు, దూరప్రాంతాల పిల్లల సదులయాలు మొదలగంశాలపై చర్చించడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456 మొదలగు అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి కె.భార్గవి, ఫస్ట్ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కడప కం ప్రిన్సిపల్ మెజిస్ట్రేట్ జ్యువెలర్స్ బోర్డ్, కడప, కడప జిల్లా డిస్టిక్ రెవెన్యూ అధికారి, కడప జిల్లా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, అన్నమయ్య జిల్లా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీస్, కడప, జాయింట్ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కడప, కడప అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్, అసిస్టెంట్ డైరెక్టర్ దృష్టికి ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వైఎస్ఆర్ కడప జిల్లా, అన్నమయ్య జిల్లా ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్, వైఎస్ఆర్ కడప జిల్లా మరియు అన్నమయ్య జిల్లా సర్వ శిక్ష అభియాన్ అధికారులు, వైఎస్ఆర్ కడప జిల్లా మరియు అన్నమయ్య జిల్లా డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు, చైర్మన్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వైఎస్ఆర్ అన్నమయ్య జిల్లా మరియు జిల్లా జేజేబి మెంబర్స్, డిస్టిక్ ప్రొఫెషన్ ఆఫీసర్, వైఎస్ఆర్ కడప జిల్లా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కడప, చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం కడప మొదలగు వారు పాల్గొన్నారు.

# మాతృభాషలో విలువలతో కూడిన విద్యను బోధించాలి చౌడూరి నరసింహారావు..



హైదరాబాద్, (భారత్ శక్తి) సెప్టెంబర్ 7 : సామాన్య అధ్యాపకుడు దేశానికి అధ్యక్షత వహించగలరని నిరూపించిన మహోన్నత వ్యక్తి, నైతిక విలువలకు నిలువెత్తు నిదర్శనం, భారత రాష్ట్రపతి భారతరత్న ఆచార్య సర్వేపల్లి రాధాకృష్ణ పండితుడని, ఆ మహనీయుని స్ఫూర్తి తో ఉపాధ్యాయులు పనిచేయవలసిన అవసరమున్నదని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ.. విద్యారంగంలో నేడు జరుగుతున్న అనూహ్య మైన మార్పులు చూస్తుంటే కొంత ఆనందం కలిగిస్తున్నా ఆందోళన మాత్రం కలగక మానదని, నైతిక విలువలను బోధించే పాఠశాల అవశ్యకత నేడు ఎంతైనా ఉందని, విలువలతో కూడిన విద్యను బోధించాలని, అదికూడా మాతృభాషలో బోధించాలని, నేటి విద్యార్థులలో అమ్మానాన్నల పట్ల, పెద్దలపట్ల వినయ విధేయతలను పెంపొందించే విధంగా టీచర్లు ప్రేమ వాత్సల్యాలతో బోధించాలని, సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర గురుతరమైనదని గుర్తు చేస్తూ.. ఉపాధ్యాయులు అందుకు నడుం బిగించాలని ప్రముఖ విద్యావేత్త, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత, విశ్రాంత సంస్కృత విభాగాధిపతి (కార్పోరేట్ కళాశాలలు), సాహిత్య కళా విభూషణ చౌడూరి నరసింహారావు అభిప్రాయపడ్డారు. హైటెక్ సిటీ లోని దేవ్ గురు పాఠశాల ప్రాంగణంలో శుక్రవారంనాడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన టీచర్స్ డే వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని కీలక ఉపన్యాసం చేస్తూ పై విధంగా అభిప్రాయపడ్డారు. స్వాతి హై స్కూల్, దేవ్ గురు హై స్కూల్ వంటి పాఠశాలలు విద్యార్థులలో నైతిక విలువలను, క్రమశిక్షణను పెంపొందించటంలో తమ వంతు కృషిని కొనసాగించడం అభినందనీయమని పాఠశాలల యాజమాన్యాన్ని, టీచర్స్ ను అభినందించారు. మరొక అతిథి రాష్ట్రపతి అవార్డు గ్రహీత, బీవీపీ ప్రాంత సంపర్క ప్రముఖ్ రఘు సతీష్ కుమార్ మాట్లాడుతూ.. స్కూల్స్ అధినేత ఫణి కుమార్ గత నాలుగు దశాబ్దాలుగా విద్యారంగంలో ఎనలేని కృషిని కొనసాగిస్తూ స్కూలును చక్కగా నిర్వహిస్తున్నారని స్కూల్స్ యాజమాన్యాన్ని ప్రశంసించారు. మరొక అతిథి చైతన్య కళాశాలల సీఈవో డి ఆర్ కె రావు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న కార్పోరేట్ విధానం జరుగుతున్న మార్పులను గురించి మాట్లాడారు. పిమ్మట ముఖ్య అతిథి ప్రధాన వక్త చౌడూరి నరసింహారావును స్కూల్స్ అధినేత ఊట్ల ఫణి కుమార్ స్కూల్స్ హెడ్ మిస్ట్రెస్ పద్మజా మేడంలు మకుటం, శాలువా, పూల కుండీ, జ్ఞాపికలతో పూల వర్షాన్ని కురిపిస్తూ ఘనంగా సన్మానించారు. ఇలాగే మిగిలిన అతిథులను సత్కరించారు. తనను ఘనంగా సత్కరించినందుకు స్కూల్స్ అధినేత పణి కుమార్ కు చౌడూరి నరసింహారావు ధన్యవాదాలు తెలిపారు. ఈ సభలో ప్రముఖ చేతి వ్రాత నిపుణులు బివిపి ఆర్యభట్ట శాఖ పాటర్న్ బి. సుదర్శన్, బివిపి ఆర్యభట్ట శాఖ ట్రెజరర్ యోగానందం, స్వాతి స్కూల్ సెంటర్ హెడ్ చంద్రిక రాణి, ఇన్చార్జ్ మౌనిక, దేవ్ గురు స్కూల్ సెంటర్ హెడ్ రమణ్ దీప్ కౌర్, ఇన్చార్జ్ సంధ్య తో పాటు స్కూల్స్ లో పనిచేస్తున్న టీచర్స్ అందరూ పాల్గొన్నారు. స్థలాభావం వల్ల పదవ తరగతి విద్యార్థులు మాత్రమే పాల్గొన్నారు. తొలుత స్కూల్స్ అధినేత పణి కుమార్, హెడ్ మిస్ట్రెస్ పద్మజ లను ఉపాధ్యాయులంతా ఘనంగా సత్కరించారు. తదుపరి టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ను స్కూల్స్ అధినేత పణి కుమార్ హెడ్ మిస్ట్రెస్ పద్మజ లు ఒక్కొక్కరిని పిలిచి సత్కరించారు. అంతకు మునుపు స్టూడెంట్స్ ప్రదర్శించిన కల్చరల్ ప్రోగ్రామ్స్ అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి అందరికీ చక్కటి విందు భోజనాన్ని స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసింది ఆద్యంతం ఈ సభ ఉత్సాహంగా ఉల్లాసంగా సాగింది.

# ఘనంగా జర్నలిస్ట్ వేడుకలు నిర్వహించిన మణుగూరు ప్రెస్ క్లబ్..



మణుగూరు, సెప్టెంబర్ 07 (భారతశక్తి): మండల పరిధిలోని సింగరేణి ఇల్లందు క్లబ్ నందు మణుగూరు ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో జర్నలిస్ట్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సింగరేణి ఏరియా జియం దుర్గం రామచందర్, డిఎస్పీ రవీందర్ రెడ్డి, తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు, ఎంపిఓ వెంకటేశ్వరరావు, సిఐ పాటి నాగబాబు ముఖ్య అతిధులుగా హాజరై ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు సాదరంగా ఆహ్వానించారు. విచ్చేసిన అతిధులు మీడియా మిత్రులకు జర్నలిస్ట్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా వ్రాస్తూ ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పని చేసే అలుపెరుగని కలం కార్మికులని కొనియాడారు. పినపాక నియోజకవర్గంలో ఏ ఎమ్మెల్యే ఇంత వరకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. గతంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి వారి చేత గృహ ప్రవేశాలు చేయించానని గుర్తు చేశారు. ఇప్పుడూ కూడా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, అవసరమైన వారు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకుంటే ఎమ్మెల్యే కోటాలో ఇండ్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నానని తెలిపారు. జర్నలిజంలో డిజిటల్ సాంకేతికత వచ్చిన తర్వాత వివిధ రకాల ఛానెల్స్, పిడిఎఫ్ పత్రికలు పెరిగి అనేక గ్రూపులుగా ప్రెస్ క్లబ్ లు ఉన్నాయన్నారు. కానీ మణుగూరు లో మాత్రం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కలిసి 110 మందితో స్నేహ పూర్వక వాతావరణంలో ఐక్యత చాటుకొని జర్నలిస్ట్ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అలానే ఎల్లప్పుడూ కొనసాగించాలని కోరారు. వచ్చే సంవత్సరం జర్నలిస్ట్ వేడుకలను నేనే ఘనంగా నిర్వహిస్తానని ఎమ్మెల్యే పాయం హామీ ఇచ్చారు. మణుగూరు విలేకరుల గురించి గ్రూపులుగా ఉన్న మండలాల్లో విలేకరులకు ఐక్యతగా ఉండాలని చెపుతానన్నారు. సోషల్ మీడియాలో వచ్చిన వాటిని నిజానిజాలు తెలుసుకోకుండా వార్తలు ప్రచురించ కూడదని డిఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు. అలాంటి వాటి వలన పోలీస్ కేసుల బారిన పడి ఇబ్బందులు పడతారని తెలిపారు. మణుగూరు విలేకరులు మంచికి మారుపేరు అని కొనియాడారు. సమసమాజ స్థాపనకు వాస్తవిక కథనాలు ఉండాలని, తప్పుడు ఆరోపణలతో కథనాలు వ్రాయొద్దని ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు హితవుపలికారు. మణుగూరు లో ప్రెస్ క్లబ్, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు అనువైన స్థలాలు పరిశీలించి త్వరలో ఇస్తామని తహశీల్దార్ అద్దంకి నరేష్ తెలిపారు. సింగరేణి సేఫ్ నిధుల ద్వారా ప్రభావిత ప్రాంతాలోని ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేశామని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ గుర్తు చేశారు. అనంతరం అతిధుల చేత కేక్ కటింగ్ చేసి ప్రెస్ క్లబ్ మీడియా మిత్రులకు తినిపించారు. ఈ వేడుకలకు విచ్చేసిన వారందరికీ సింగరేణి ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్వో టు జియం శ్రీనివాస చారి, డిజియం పర్సనల్ అధికారి ఎస్ రమేష్, ఎస్సై రంజిత్, పట్టణ ప్రముఖులు, దోసపాటి వెంకటేశ్వరరావు, దండా రాధాకృష్ణ, ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పిండిగా వెంకట్, మార్త శ్రీనివాస్, కోశాధికారి సాబీర్ పాషా, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ మోహన్, పొనగంటి కృష్ణ, గౌరవ అధ్యక్షులు పూజారి చందు, ఈరెల్లి కిషోర్, మల్లిడి భాస్కర్, భాస్కర్, మాచర్ల శ్రీనివాస్, వంగూరి నాగేశ్వరరావు, సతీష్, దామళ్ల వెంకన్న, కనుకు రమేష్, స్టాలిన్, శ్యామ్, మూర్తి, రాజేంద్రప్రసాద్, లోకేశ్వరావు, సుధీర్, రాబిన్, ఉల్లోజు బాబురావు, పాపారావు, ప్రేమ్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వతగా డ్రైనేజీ సమస్య పరిష్కరించిన గురిజాల గోపి



మణుగూరు సెప్టెంబర్ 07 (భారతశక్తి): మండల పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో గల టేకు చెట్ల ఏరియా, ముత్యాలమ్మ గుడి సమీపంలో కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ వ్యవస్థ లేక పోవడంతో అస్తవ్యస్తంగా మారింది. డ్రైనేజీ లేకపోవడంతో వర్షాలకు వచ్చే వరద నీరు, మురికి నీరు ఇండ్లలోకి చేరి దుర్గంధం వెదజల్లుతుంది. స్థానికులు అనారోగ్య బారిన పడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం పై అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లిన పట్టించుకున్న పాపనపోలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. స్థానిక ప్రజానీకం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గురిజాల గోపి దృష్టికి తీసుకెళ్లడంతో శనివారం ఆయన సొంత ఖర్చులతో డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. దింతో స్థానికులు సొంత ఖర్చులతో సామాజిక సేవ చేసిన ఆయనను ప్రశంసించి, హర్షం వ్యక్తం చేశారు. పరిష్కారం చూపిన గురిజాల గోపీకి స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రేణుక అక్షర మహిళ మండలి సభ్యులు పాల్గొన్నారు.


# రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్దే ధ్యేయం: మంత్రి కొండా సురేఖ..

వరంగల్ (ప్రతినిధి), (భారత శక్తి) సెప్టెంబర్ 7: రూ. 4.35 కోట్ల వ్యయం



తో వరంగల్ (తూర్పు) లోని 6 దేవాలయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి.రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ తో ముందుకు సాగుతోందని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు.శనివారం మంత్రి కొండా సురేఖ వరంగల్ (తూర్పు) నియోజకవర్గంలోని ఆరు దేవాలయాలకు 4.35 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా దేశాయిపేటలోని శ్రీ రంగనాథస్వామి ఆలయంలో స్వామి వారి జన్మదినం సందర్భంగా కోటి దీపాలను వెలిగించే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొని ఒత్తులు వెలిగించారు.అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మట్టేవాడ భోగేశ్వర స్వామి దేవాలయం, దేశాయిపేట రంగనాయక స్వామి దేవాలయం, కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, గోవిందరాజుల గుట్ట వద్ద ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం, కాశీ విశ్వేశ్వర రంగనాయక స్వామి దేవాలయం కాశిబుగ్గ, అబ్బని కుంట లోని మహేశ్వరి దేవాలయాల అభివృద్ధి నవీకరణ పనులకు శనివారం శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోనిప్రతి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.భక్తులకు సౌకర్యార్థంగా ఉండే విధంగా ప్రణాళికబద్ధంగా ఆలయాల్లో నిర్మాణాలు చేపట్టాలని, ఆలయాలకు రంగులు వేసి కొత్తదనాన్ని తీసుకోరావాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు.తూర్పు నియోజకవర్గానికి 18 దేవాలయాల అభివృద్ధి పనులకు మంజూరు చేశామని, అందులో భాగం గా నేడు ఆరు దేవాలయాల అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.మిగిలిన దేవాలయాల అభివృద్ధి పనులను త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు.దశలవారీగా అన్ని ఆలయాల అభివృద్ధి, నవీకరణ, పునరుద్ధరణ చేయడతామని తెలిపారు.కాతీయుల కాలం నాటి చారిత్రాత్మక దేవాలయాలు వరంగల్ లో అధికంగా ఉన్నందున వాటిని పునరుద్ధరణ చేసి భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.పురావస్తు, పర్యాటక శాఖలకు సంబంధించిన దేవాలయాలను కూడా అభివృద్ధి చేయుటకుగాను ఆయా శాఖల నుండిఅనుమతి కొరకు జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.పురావస్తు శాఖ వారి అనుమతి మంజూరైన తదుపరి ఆయా దేవాలయం అభివృద్ధి చేస్తామని, దేవదాయ శాఖకు సంబంధించిన అన్ని దేవాలయాలకు, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రిగా తాను నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నామని ఈ సందర్భం గా మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు రామ తేజస్వి శిరీష్, కావేటి కవిత, చింతాకుల అనిల్ కుమార్, ఓని స్వర్ణలత భాస్కర్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్,ఎండోమెంట్ అధికారి సునీత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఘనంగా గణేష్ నిమజ్జనం కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి..




సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి)సెప్టెంబర్ 7: సంగారెడ్డి పట్టణంలో ఓల్డ్ బస్టాండ్ గణేష్ నిమజ్జన మహోత్సవంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, పాల్గొన్నారు.

స్థానిక రామాలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథున్ని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు నిర్వహించి, రకరకాల వాయిద్యాలతో ఊరేగింపు చేశారు. నిమజ్జన కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చిన ప్రజలకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఊరేగింపుగా మొదలైన గణేష్ విగ్రహాల్ని స్థానిక మెహబూబ్ సాగర్ చెరువులో నిమజ్జనం చేశారు.

ఈ సందర్భంగా అధికారులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# శంకరవరప్రసాద్ ఆటాపాటా



కథానాయకుడు చిరంజీవి.. దర్శకుడు అనిల్ రావిపూడి కలయికలో రూపొందుతున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. వెంకటేశ్ ప్రత్యేక పాత్రలో కనువిందు చేయనున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా శుక్రవారం నుంచి కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించు కున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. సెప్టెంబరు 19వరకు కొనసా గనున్న ఈ షెడ్యూల్‌లో రెండు పాటల్ని చిత్రీకరించ నున్నారు. ఇక అక్టోబరు 5నుంచి మొ దలు కానున్న మరో షెడ్యూల్‌లో వెం కటేశ్ భాగం కానున్నట్లు నిర్మాత సాహు గారపాటి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. వినోదం, యాక్షన్ అంశాల మేళవింపుతో రూపొందుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సంక్రాంతి సందర్భంగా థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతమంది స్తుండగా.. సమీర్ రెడ్డి ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.



# నువ్వే చెప్పు చిరుగాలి..

## ఆకట్టుకుంటున్న హీరోహీరోయిన్ కెమిస్ట్రీ

ఎస్ఆర్ఎస్ మూవీ క్రియేషన్స్, ఇందిరా దేవీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపాశ్రీ కొపురు నిర్మిస్తున్న చిత్రం 'ఓ.. చెలియా'. ఈ మూవీకి ఎం. నాగ రాజశేఖర్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా.. నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్య రెడ్డి ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు చిత్ర బృందం. ఇందులో భాగంగా రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతుల మీదుగా 'ఓ.. చెలియా' నుంచి 'నువ్వే చెప్పు చిరుగాలి' అంటూ సాగే ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేయించారు. పాటను రిలీజ్ చేసిన అనంతరం చిత్ర యూనిట్‌కి మనోజ్ చిత్ర బృందానికి అభినందనలు తెలియజేశారు. ఈ పాటను సాయి చరణ్ ఆలపించగా.. ఎంఎం కుమార్ బాణీని అందించారు. లిరికల్ వీడియో ద్వారా ఇది మంచి ప్రేమ కథా చిత్రంగా అర్థం అవుతుండగా.. ఈ సాంగ్‌లో హీరో హీరోయిన్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుంది.



# న్యాయవాది కీర్తి సురేశ

పెళ్లి తర్వాత తన రాబోయే ప్రాజెక్టుల్ని పరుగులు పెట్టిస్తోంది అందాల తార కీర్తి సురేశ్. ఇప్పుడీ తార మరో మహిళా ప్రాధాన్య కథతో ప్రేక్షకుల్ని అలరించడానికి సిద్ధమైంది. ఆమె ఓ కోర్టు రూమ్ డ్రామాలో ప్రధాన పాత్రలో నటిస్తుంది. దర్శకుడు మిస్కిన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రవీణ్ ఎస్ విజయ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ.. ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది నిర్మాణ సంస్థ డ్రమ్‌స్టిక్స్ ప్రొడక్షన్స్. 'తీర్పు గురించి చెప్పలేం కానీ మలుపులు మాత్రం కచ్చితంగా ఉంటాయ"నే వ్యాఖ్యను జోడించింది. ఇంకా పేరు ఖరారు కానీ ఈ చిత్రంలో ఒక శక్తిమంతమైన మహిళా న్యాయవాదిగా కనిపించనుంది కీర్తి. సంక్లిష్టమైన కేసులు, ఊహించని మలుపులతో ఆసక్తికరంగా దీన్ని తీర్చిదిద్దుతున్నారని, త్వరలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాల్ని వెల్లడించనున్నారని చిత్ర వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం కీర్తి 'రివాల్వర్ రీటా'తో బిజీగా ఉంది.



## కోట్లు సంపాదిస్తున్నా రష్మికాకి దొరకని సంతృప్తి!

నేషనల్ క్రష్ రష్మికా మందన్నా కెరీర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. జెట్ స్పీడ్ తో టాలీవుడ్..బాలీవుడ్ లో దూసుకుపోతుంది. అవకాశాలతో బిజీగా ఉంది. కోట్ల రూపాయలు పారితోషికం అందుకుంటుంది. మరో వైపు వాణిజ్య ప్రకటనలతోనూ బాగానే జుర్రుతోంది. ఇలా రెండు చేతులా సంపాదనే. నటిగా రష్మిక కూడా ఊహించని స్థానానికి చేరిపోయింది. ఇక బాలీవుడ్ లో స్టార్ లీగ్ లో చేరడమే ఆలస్యం. అందుకు ఎంతో దూరంలో కూడా లేదు. సరైన రెండు బ్లాక్ బస్టర్లు పడితే అక్కడికి చేరిపోతుంది.

ఆ విషయం మాత్రం చెప్పలేదుగా:ప్రస్తుతం అమ్మడు ఆ పనిలోనే బిజీగా ఉంది. అందుకోసం ఎంతో కష్టపడుతుంది కూడా. ఆ కష్టం నుంచే ఇలా తెల్లవారు జామున లేచి ప్రయాణాలు చేయడం ఇబ్బందిగా ఉందంటోంది. ఉదయం 3:50 గంటలకు విమానంలో ప్రయాణి స్తోన్న సమయంలో విండో దగ్గర నుంచి తీసిన ఓ ఫోటోని షేర్ చేసింది. ఈ జర్నీ ఎంతో దారుణంగా ఉదంటూ చెప్పుకొచ్చింది. పగలో...రాత్రో కూడా అర్థం కాలేదంటూ అసహనంగా కనిపించింది. కానీ ఎక్కడ నుంచి ఎక్కడికి ప్రయాణం చేస్తుంది? అన్న వివరాలు మాత్రం రివీల్ చేయలేదు.

# సంయుక్త వెరీ స్పెషల్..

కన్నడ చిత్ర పరిశ్రమలో తన నటనతో గుర్తింపు పొందిన సంయుక్తా హెురనాడ్.. సినిమాలతో పాటు ప్రాణుల సంక్షేమం కోసం అద్భుతమైన పనులు చేస్తోంది. ఆమె స్థాపించిన 'ప్రాణా యానిమల్ ఫౌండేషన్' ద్వారా 4000 కంటే ఎక్కువ ప్రాణులను రక్షించి మానవత్వాన్ని చాటుతోంది.

ప్రాణా యానిమల్ ఫౌండేషన్..

సంయుక్తా హెురనాడ్ 2007లో 'ఆ దినగలు' సినిమా నుంచి 2024లో వచ్చిన 'మార్క్స్' వరకు తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఐతే.. నటన తన జీవితంలో ఒక భాగం మాత్రమే. తన అసలైన అభిరుచి ప్రాణుల సంక్షేమం. ఈ దిశగా ఆమె చేస్తున్న పనులు సామాన్యులకు స్ఫూర్తిదాయకం. ఒకరోజు ఒక కాలవలో చిక్కుకున్న కుక్కపిల్లను చూసింది. ఆ పిల్లను రక్షించి 'గుండా' అని పేరు పెట్టి దత్తత తీసుకుంది. ఐతే.. కొంతకాలానికి అది చనిపోయింది. ఆ ఇన్సిడెంట్ తనలో ప్రాణుల పట్ల బాధ్యతను మరింత బలపరిచింది. 'ప్రాణా యానిమల్ ఫౌండేషన్' స్థాపించేలా ప్రేరేపించింది.

బెస్ట్ యానిమల్ రైట్స్ ఎన్జీఓ..సంయుక్త ప్రాణా అనిమల్ ఫౌండేషన్‌ను 2022లో స్థాపించింది. ఈ సంస్థ ప్రధాన లక్ష్యం వీధి ప్రాణులను రక్షించడం, పునరావాసం కల్పించడం, వాటికి ఇళ్లను సమకూర్చడం. బెంగళూరులోని కనకపుర రోడ్డు సమీపంలో ఈ సంస్థ ఒక పిల్లుల పునరావాస, దత్తత కేంద్రాన్ని నడుపుతోంది. వీధిలో తిరిగే, వదిలివేయబడిన పిల్లులకు చికిత్స, శస్త్రచికిత్స అనంతర సంరక్షణ, దత్తత సౌకర్యాలను అందిస్తుంది. ప్రాణా యానిమల్ ఫౌండేషన్ కేంద్రం 2025లో 7వ సీఎంఎస్బీ నేషనల్ అవార్డులలో 'బెస్ట్ యానిమల్ రైట్స్ ఎన్జీఓ'గా గుర్తింపు పొందింది.





ఉచిత యానిమల్ యాంబులెన్స్..

ఈ ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు 4000 కంటే ఎక్కువ ప్రాణులను రక్షించింది సంయుక్త. ఇందులో కుక్కలు, పిల్లులు మాత్రమే కాకుండా చిరుతలు, ఎలుగుబంట్లు, ఏనుగులు, కోతులు, పాములు, గుడ్లగూబలు, ఉడుములు, టైగర్లు, సింహాలు, ఏనుగులు, పెంగ్విన్‌ల కూడా ఉన్నాయి. తాను సినిమాల్లో నటిస్తే వచ్చే ఆదాయంలో కొంత మొత్తాన్ని ఈ ప్రాణుల రక్షణ, పునరావాసం కోసం ఉపయోగిస్తుంది. సంయుక్తా ఫౌండేషన్ ఒక వినూత్న చర్యగా 2023లో బెంగళూరులో 24/7 ఉచిత యానిమల్ యాంబులెన్స్ సేవను కూడా ప్రారంభించింది.

వైల్డ్‌లైఫ్ అంబాసిడర్..

సామాజిక మాధ్యమాలను ప్రాణుల హక్కుల కోసం ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగిస్తుంది సంయుక్త. తన సోషల్ మీడియాలో మిగతా సినీ నటుల మాదిరిగా స్కిన్‌కేర్ లేదా యాడ్స్ గురించి కాకుండా.. ఎప్పుడూ ప్రాణుల సంక్షేమం గురించే పోస్ట్ చేస్తుంది. నటిగా తనకున్న గుర్తింపు స్వచ్ఛంద సేవకులను ఆకర్షించడానికి, నిధులు సేకరించడానికి సహాయపడేలా చూస్తుంది. పీపుల్ ఫర్ యానిమల్స్, వైల్డ్‌లైఫ్ వంటి సంస్థలకు అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ దక్షిణ భారత దేవాలయాల్లో ఏనుగులకు బదులు యాంత్రిక ఏనుగులను ఉపయోగించాలని పెటా ఇండియాకు మద్దతు ఇచ్చింది.

## ఆ సినిమా 60 సార్లు చూశాను: సందీప్ వంగా



'బాహుబలి 2' ఇంటర్వెల్ సీన్ చూసిన తర్వాత తనకు 'అర్జున్ రెడ్డి' విషయంలో భయం వేసిందని దర్శకుడు సందీప్ వంగా అన్నారు. 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమంలో సందీప్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నటుడు జగపతి బాబు హెూస్ట్‌గా వ్యవహరిస్తున్న ఈ టాక్ షో 'జీ 5' )లో స్ట్రీమింగ్ అవుతోంది. తాజా ఎపిసోడ్‌కు రామ్ గోపాల్ వర్మ, సందీప్ వంగా అతిథులుగా హాజరయ్యారు. రామ్ గోపాల్ వర్మ గురించి సందీప్ మాట్లాడుతూ.. "ఆయన ఎన్నో విషయాల్లో నాకు గురువు. ఆయన ( చిత్రాలు చూసి తెలియని విషయాలు నేర్చుకున్నా. 'సత్య' సినిమా 50, 60 సార్లు చూశాను. అది చూసే ఎడిటింగ్ నేర్చుకున్నా" అని చెప్పారు.

"నేను ఇప్పటి వరకూ చూసిన సినిమాల్లో 'బాహుబలి 2' ఇంటర్వెల్ హైలైట్. దానికి మించిన ఇంటర్వెల్ సీన్ ఇప్పటి వరకూ లేదు. అది చూసి నా స్టూడియోకు వచ్చి 'అర్జున్ రెడ్డి' ఇంటర్వెల్ సీన్ చూశాను. ప్రేక్షకులకు నచ్చుతుందా లేదా అని ఒక్క నిమిషం భయం వేసింది. ఇంటర్వెల్ కూడా గొప్పగా ఉండాలని రాజమౌళి నిరూపించారు. 'అర్జున్‌రెడ్డి' ట్రైలర్ విడుదలయ్యాక ప్రేక్షకుల స్పందన చూసి నాకు ధైర్యం వచ్చింది" అని చెప్పారు.

ప్రభాస్ హీరోగా తాను తెరకెక్కించనున్న 'స్పిరిట్' అప్‌డేట్‌ను సందీప్ షేర్ చేశారు. "ఏ సినిమాకు అయినా షూటింగ్ కంటే ముందే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సిద్ధం చేసుకుంటే చాలా సమయం మిగులుతుంది. ఈ విషయం నాకు 'అర్జున్ రెడ్డి' సమయంలో తెలియలేదు. 'యానిమల్' చిత్రీకరణకు ముందే 80 శాతం మ్యూజిక్ వర్క్ పూర్తి చేశాం. ఇప్పుడు 'స్పిరిట్'కు అదే పని చేస్తున్నా. ఇప్పటి వరకూ 70 శాతం బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ రెడీ అయి-పోయింది. ప్రభాస్ స్వీట్ పర్సన్. పెద్ద స్టార్ కాబట్టి అతడితో వర్క్ చేయడం ఎలా ఉంటుందో అనుకున్నాను. కానీ, ఎలాంటి ఇబ్బందులు ఉండవని అర్థమైంది. త్వరలోనే షూటింగ్ ప్రారంభించనున్నాం ). అప్పుడు ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు పంచుకుంటాను" అని సందీప్ వంగా తెలిపారు.

## అందుకే ఎన్టీఆర్, మహేశ్ గోనగన్నారెడ్డి పాత్ర చేయలేదు



: అందుకే ఎన్టీఆర్, మహేశ్ గోనగన్నారెడ్డి పాత్ర చేయలేదు కమర్షియల్ సినిమాలతో పాటు, పౌరాణిక, చారిత్రక నేపథ్యం ఉన్న సినిమాలు తీసి, ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు గుణశేఖర్. చిరంజీవితో 'చూడాలని ఉంది' తీసిన ఆయన మహేశ్‌తో 'ఒక్కడు' వంటి బ్లాక్ బస్టర్ తీశారు. అంతేకాదు, వరుసగా మహేశ్‌తో మూడు సినిమాలు తీసి రికార్డు సృష్టించారు. ఇక ఆయన కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన చిత్రం 'రుద్రమదేవి' (%=బంతీఝు-ఝుంవజఊ వీశీజఊవ%). అనుష్క, రానా, అల్లు అర్జున్ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్నే అందుకుంది.

ఈ సినిమాలో రుద్రమదేవి పాత్ర తర్వాత సినిమాకే హైలైట్‌గా నిలిచిన పాత్ర గోనా గన్నారెడ్డి. అల్లు అర్జున్ నటన అటు అభిమానుల్ని, ఇటు ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. అయితే ఈ పాత్ర పోషించడానికి ఎన్టీఆర్, మహేశ్‌లు కూడా ఆసక్తి చూపారని గుణశేఖర్ ఓ సందర్భంలో చెప్పారు. "రుద్రమదేవి సినిమా తీయడానికి నాకు స్ఫూర్తిని ఇచ్చిన చిత్రం 'బ్రేవ్‌హార్ట్'. ఆ స్ఫూర్తితోనే రుద్రమదేవి కథ చేయాలని నాకు అనిపించింది. అయితే, డైరెక్టర్‌గా నాకు మంచి మార్కెట్ ఉన్నప్పుడు చేయాలని అనుకున్నా. 'ఒక్కడు' తర్వాత దక్షిణాదిలో ఏ దర్శకుడు తీసుకోలేనంత పెద్ద పారితోషికాన్ని నాకు ఆఫర్ చేశారు. అప్పుడు 'రుద్రమదేవి' చేయాలని నిశ్చయించుకుని పలువురు నిర్మాతలకు కథ చెప్పా. 'కాకతీయుల నేపథ్యంలో గుణశేఖర్ చిత్రం' అంటూ పేపర్‌లో ప్రకటన కూడా వచ్చింది. కథ విన్న నిర్మాతలు బాగుందని అన్నారు కానీ, హీరోయిన్ ఓరియెంటెడ్‌గా కాకుండా హీరో నేపథ్యంగా కథ మార్చమని అడిగారు. నేను కుదరదని చెప్పా. అలా ఆ సబ్జెక్ట్ పక్కకు వెళ్లిపోయింది. దాంతో నేనే నిర్మాతగా మారి 'రుద్రమదేవి' తీశా"."మహేశ్‌తో 'ఒక్కడు' తర్వాత ఎన్టీఆర్‌తో ఒక సినిమా చేద్దామనుకున్నా. దాదాపు సెట్స్‌పైకి వెళ్లాలనుకునే సరికి కథ సరిగ్గా కుదరలేదనిపించింది. 'రుద్రమదేవి' అనుకున్నప్పుడు కూడా ఎన్టీఆర్, మహేష్‌పేర్లు బాగా వినిపించాయి. ఎందుకంటే వాళ్లిద్దరితోనూ నేను పని చేశా. వాళ్లకు ఆ పాత్ర గురించి బాగా తెలుసు. వాళ్లే స్వయంగా గోన గన్నారెడ్డి పాత్ర చేయడానికి ఆసక్తి చూపారు. కానీ, పరిస్థితులు అనుకూలించలేదు. అనంతరం అల్లు అర్జున్ ఆ పాత్ర పోషించారు. భవిష్యత్‌లో తప్పకుండా నేనూ-ఎన్టీఆర్ పనిచేస్తాం. అయితే అన్నీ కుదరాలి కదా" అని గుణశేఖర్ చెప్పుకొచ్చారు.

# రామ్ ఆ సినిమాకు అన్నీ..?



ఆంధ్రా కింగ్ తాలూకా అంటూ వస్తున్నాడు ఎనర్జిటిక్ స్టార్ రామ్. మహేష్ డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాలో భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తుంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు వివేక్ మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ సినిమాకు రామ్ కేవలం హీరోగా మాత్రమే కాదు చాలా వాటిల్లో తన ఇన్వాల్వ్ మెంట్ చూపిస్తున్నాడట. అదేంటి అంటే రామ్ ఈమధ్య హిట్ కోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నాడు. తను చేస్తున్న ప్రయత్నాలు అన్నీ కూడా వర్క్ అవుట్ అవ్వట్లేదు.

నువ్వుంటె చాలు సాంగ్..

రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలోని ఒక సాంగ్ కి లిరిక్స్ ఇచ్చాడు. నువ్వుంటె చాలు సాంగ్ రామ్ రాయడం క్రేజీగా అనిపించింది. రామ్ లో ఈ రేంజ్ టాలెంట్ ఎప్పటినుంచి అనేలా షాక్ ఇచ్చాడు. ఇక రామ్ మరో పాటని తానే స్వయంగా పాడాడు. ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాకు అది ఇది అని కాదు అన్నీ తానై నడిపిస్తున్నట్టు ఉన్నాడు రామ్. స్క్రిప్ట్ విషయంలో కూడా యువ దర్శకుడు మహేష్ బాబుకి కావాల్సిన ఇన్ పుట్స్ కూడా రామ్ ఇచ్చాడని తెలుస్తుంది.

రామ్ ఆంధ్రా కింగ్ తాలూకాతో సూపర్ హిట్ టార్గెట్ పెట్టుకున్నాడు. అందుకే సినిమాకు ఏం కావాలన్నా తాను రెడీ అనేస్తున్నాడు. ఇక మూవీలో రామ్ యంగ్ లుక్స్ తో ఉన్న ప్రమోషనల్ కంటెంట్ అదిరిపోగా సినిమాలో రామ్ మరో లుక్ ఉంటుందని దాన్ని రివీల్ చేయట్లేదని తెలుస్తుంది. అంతేకాదు సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర కూడా క్యామియో రోల్ చేస్తున్నారు. తప్పకుండా ఈ సినిమాలో ఆయన రోల్ కూడా ఇంప్రెస్ చేస్తుందని అంటున్నారు.

రామ్, భాగ్య శ్రీ జోడీ..

ఇక ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో బాగా హైలెట్ అయ్యేలా ఉన్న మరో అంశం . ఇద్దరి మధ్య కెమిస్ట్రీ బాగా కుదిరిందట. ఈ సినిమా సూపర్ హిట్ అయితే ఈ జోడీ మళ్లీ మళ్లీ కలిసి నటిస్తే బాగుంటుందని అనిపిస్తుందట. రామ్ తో ఏ కొత్త హీరోయిన్ అయినా సరే జోడీ అదు-ర్స్ అనిపిస్తుంది. రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా విషయంలో ఈ ఫ్యాక్టర్స్ అన్నీ కూడా సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. మరి రామ్ కోరుకున్న సూపర్ హిట్ గా ఈ సినిమా టర్నవుతుందా లేదా అన్నది చూడాలి.

రామ్ మాత్రం ఆంధ్రా కింగ్ తాలూకా మీద సూపర్ కాన్ ఫిడెంట్ గా ఉన్నాడు. ఈ సినిమాను నవంబర్ 29 రిలీజ్ లాక్ చేశారు. దాదాపు ఆ డేట్ కి ఇది సోలో రిలీజ్ అయ్యే ఛాన్స్ కనిపిస్తుంది. మహేష్ బాబు మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి తర్వాత చేస్తున్న సినిమా కాబట్టి డైరెక్టర్ కి కూడా ఈ సినిమా మంచి బ్రేక్ ఇస్తుందని ఆశిస్తున్నాడు.

# సరూర్నగర్ చెరువు కట్ట మీద గణేష్ నిమజ్జనంలో అపశృతి..!

* క్రేన్ హుక్ జారీ ట్రక్ మీదనే పడిపోయిన వినాయక విగ్రహం




ఎల్బీనగర్, సెప్టెంబర్ 07 (భారత శక్తి): ఎల్బీనగర్ నియోజకవర్గంలోని లింగోజిగూడ డివిజన్ ధర్మపురి కాలనీలోని, ధర్మపురి కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం కోసం శనివారం తెల్లవారుజామున సరూర్నగర్ చెరువు వద్దకు వచ్చారు.అయితే చెరువు వద్ద ఏర్పాటు చేసిన క్రేన్ నం.7 వద్ద గణేష్ నిమజ్జనం జరుగుతున్న సమయంలో క్రేన్ సిబ్బంది నిర్లక్ష్యం వలన గణేష్ విగ్రహం పూర్తిగా కింద పడిపోయింది.అదృష్టం కొద్దీ విగ్రహం తెచ్చిన ట్రక్ పైన ఎవరూ లేకపోవడం వలన పెద్ద ప్రమాదం తప్పింది. దీంతో అసోసియేషన్ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమాచారం అందుకున్న గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి వెంటనే స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ జోన్ డీసీపీ సిహెచ్.ప్రవీణ్ కుమార్ సరూర్నగర్ సీఐ సైదిరెడ్డి, జిహెచ్ఎంసి సరూర్నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి. శ్రీనివాస్ హాజరై అసోసియేషన్ సభ్యులతో చర్చించడం జరిగింది.ధర్మపురి కాలనీ యూత్ అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన మేరకు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. క్రేన్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అటు పిమ్మట పోలీసులు అధికారులు, జిహెచ్ఎంసి అధికారులు గణేష్ విగ్రహం నిమజ్జనం చేశారు.




## ముగిసిన మహా నిమజ్జన కార్యక్రమం..

* శాంతియుతంగా జరిగిన కార్యక్రమం..
* అధికారులు, పోలీసుల పాత్ర అమోఘం..
* నిమజ్జన వివరాలు వెల్లడించిన అధికారులు..

హైదరాబాద్, భారత శక్తి : గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ప్రశాంతమైన వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మహా గణపతి నిమజ్జన కార్యక్రమం ముగిసింది.. ఇప్పటి వరకూ దాదాపు 2 లక్షల 32 వేల 520 గణేష్ ప్రతిమల నిమజ్జనం చేశారని తెలుస్తోంది.. జీహెచ్ఎంసీ యంత్రాగం క్షేత్ర స్థాయిలో అన్ని నిమజ్జన పాయింట్ లలో ప్రతిమల నిమజ్జనం సాఫీగా, సురక్షితంగా జరిగేలా కృషి చేసింది.. పోలీసుల సహకారం మరువలేనిదని అధికారులు తెలిపారు..

* జోన్ల వారిగా నిమజ్జన వివరాలను అధికారులు అందించారు..

* ఎల్.బీ.నగర్ జోన్ లో 1.5 అడుగుల నుంచి 3 వరకు విగ్రహాలు 13654, అలాగే 3 అడుగుల పైన 20633 మొత్తం 34287 విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి..
* చార్మినార్ జోన్ లో 1.5 అడుగుల నుంచి 3 వరకు విగ్రహాలు 9623, అలాగే 3 అడుగుల పైన 9168 మొత్తం 18791 విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి..
* ఖైరతాబాద్ జోన్ లో 1.5 అడుగుల నుంచి 3 వరకు విగ్రహాలు 21578, అలాగే 3 అడుగుల పైన 28625 మొత్తం 50203 విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి..
* శేరిలింగంపల్లి జోన్ లో 1. 5 అడుగుల నుంచి 3 వరకు విగ్రహాలు 11652, అలాగే 3 అడుగుల పైన 26484 మొత్తం 38136 విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి..
* కూకట్ పల్లి జోన్ లో 1.5 అడుగుల నుంచి 3 వరకు విగ్రహాలు 9721, అలాగే 3 అడుగుల పైన 49126 మొత్తం 58847 విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి..
* సికింద్రాబాద్ జోన్ లో 1. 5 అడుగుల నుంచి 3 వరకు విగ్రహాలు 18765, అలాగే 3 అడుగుల పైన 13491 మొత్తం 32256 విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి..
* మొత్తానికి 1.5 అడుగుల నుంచి 3 వరకు విగ్రహాలు 84993, అలాగే 3 అడుగుల పైన 147527 మొత్తం 232520 విగ్రహాలు నిమజ్జనం అయ్యాయని అధికారులు తెలియజేశారు..

# బీసీల అభివృద్ధి కల్వకుంట్ల కవితతోనే సాధ్యం..

* తెలంగాణ జాగృతిలో చేరిన బీసీ ఉద్యమ నేత కోలా శ్రీనివాస్..



హైదరాబాద్, భారత శక్తి : బీసీల కోసం పోరాటం చేస్తున్న జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసే అలుపెరుగని పోరాటంతో ఆమె నాయకురాలుగా ఎన్ని అడ్డంకులు వచ్చినా పట్టు విడవకుండా గత 19 నెలలుగా బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్.. అదే విధంగా పూలే విగ్రహం, కులగణన ఇలా ప్రతి విషయంలో కూడా ఎక్కడ కూడా వెను తిరగకుండా పోరాటం చేస్తూ.. బీసీలకు రాజ్యాధికారం రావాలని ఆకాంక్షతో ఆమె చేస్తున్న పోరాటానికి, గత 30 సంవత్సరాలుగా బీసీల కోసం పోరాటం చేస్తున్న తాను ఎన్ని ప్రయత్నాలు చేసినా.. బీసీలకు రాజ్యాధికారం ఇంతవరకు రాలేదు. మా ఎంబిసి సంచార జాతుల కోసం ఇంతవరకు ఎవరు కూడా అసెంబ్లీ, శాసన మండలిలో మాకు న్యాయం కలిగే విధంగా ఎవరూ మాట్లాడలేదు.. కానీ కల్వకుంట్ల కవిత సంచార జాతులకు డీ. ఎన్. టి. సర్టిఫికెట్లు ఇవ్వాలని శాసనమండలిలో మాట్లాడిన మాటలు నిజంగా మా జీవితాలకు ఒకవెలుగునిస్తుందని ఆశాభావంతో కచ్చితంగా మాలాంటి సంచార జాతుల ఎంబీసీలకు, బీసీలకు న్యాయం జరుగుతుంది.. అదేవిధంగా రాజకీయంగా కవిత చేసే పోరాటానికి పూర్తిగా మద్దతిస్తూ ఈరోజు తెలంగాణ ఉద్యమకారులు, అదేవిధంగా మేధావులు, కుల సంఘ నాయకులు, రాజకీయంగా నాయకులు ఆమె వెంట మేమున్నామని రావటం నిజంగా సంతోషకరం.. ఇది ఒక చరిత్రగా సామాజిక తెలంగాణ బహుజన తెలంగాణ గా భావించి తాము జాగృతి సంస్థలో చేరడం జరిగిందని కోలా శ్రీనివాస్ తెలిపారు.. కాగా మమ్మల్ని గుర్తించి ఉన్నత స్థానం కల్పించినందుకు కవితకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.. తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం. తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ, డీ ఎన్ టి, సంగం. తెలంగాణ వాణిజ్య వర్ధక సంఘ రాష్ట్రకన్వీనర్ కోలా శ్రీనివాస్ తెలిపారు..

## బీసీల గురించి బండి సంజయ్, అర్వింద్ ఎందుకు మాట్లాడట్లేదు?



కామారెడ్డి, సెప్టెంబర్ 06 (భారత శక్తి) : : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకాకుండా భాజపా అడ్డుకుంటోందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. ఆ పార్టీ ఎప్పుడూ మతం, దేవుడి పేరు చెప్పి రాజకీయాం చేస్తోందన్నారు. కామారెడ్డిలో ఈ నెల 15న బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు నిర్వహించిన సన్నహాక సమావేశంలో మహేశ్‌గౌడ్ మాట్లాడారు. ''కామారెడ్డి గడ్డమీద బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాం. హామీ ప్రకారం మూడు బిల్లులు చేసి కేంద్రానికి పంపించాం. ఈ రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోంది. బీసీల గురించి బండి సంజయ్, ధర్మపురి అర్వింద్ ఎందుకు మాట్లాడటం లేదు?అవినీతి సొమ్ము పంపకాల్లో తేడా రావడంతో కవిత బయటపెట్టింది. ఇదే విషయం ఐదేళ్ల క్రితం చెప్పి ఉంటే కవితను ప్రజలు నమ్మేవారు''అని చెప్పారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## సంపూర్ణ చంద్రగ్రహణం: యాదాద్రిలోని పలు ఆలయాల మూసివేత

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 06 (భారత శక్తి) : : సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో ఆలయాలు మూసివేశారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు స్వయంభూ పంచ నారసింహుల దేవాలయంతో పాటు, అనుబంధ శివాలయం, పాతగుట్ట శ్రీలక్ష్మీ నారసింహ స్వామి ఆలయాలను మూసివేశారు.సోమవారం ఉదయం 3.30 గంటలకు ప్రధాన ఆలయాన్ని తెరిచి సంప్రోక్షణ చేయనున్నారు. నిత్య కైంకర్యాల అనంతరం భక్తులను యథావిధిగా అనుమతించనున్నారు. గ్రహణం నేడు(ఆదివారం) రాత్రి 9.56 గంటలకు ప్రారంభమై అర్ధరాత్రి 1.26 గంటలకు

## భాజపాను నమ్ముకుంటే భారత రాష్ట్ర సమితి


# భవిష్యత్తు దెబ్బతింటుంది: కూనంనేని



హైదరాబాద్, సెప్టెంబర్ 06 (భారత శక్తి) : భాజపాభారత రాష్ట్ర సమితికి మధ్య అవగాహన ఒప్పందం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో భారాస ఎవరికి ఓటు వేస్తుందో చెప్పాలన్నారు. భాజపాని నమ్ముకుంటే భారత రాష్ట్రసమితి భవిష్యత్తు దెబ్బతింటుందని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం అవినీతిపై పారదర్శక విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును తిరిగి చేపట్టాలి ప్రభుత్వానికి సూచించారు. ప్రాంతీయ పార్టీలతో పొత్తులు పెట్టుకొని, వారి కుటుంబాలను భాజపా చీల్చుతుందని సీపీఐ సీనియర్ నేత నారాయణ విమర్శించారు. ''జమ్ముకశ్మీర్, తమిళనాడు, మహారాష్ట్రలోనూ కుటుంబాలను చీల్చింది. లిక్కర్ కేసు అంటూ కవితను జైలుకు పంపించారు. చివరకు కవిత సొంత పార్టీ పెట్టుకునే పరిస్థితి వచ్చింది. ఉపరాష్ట్రపతి ఎన్నికలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వలేదంటే భాజపాభారత రాష్ట్ర సమితి మధ్య ఒప్పందం ఉన్నట్లేనని భావించాలి''అని అన్నారు.

## కూకట్‌పల్లిలో సినీనటి మీనాక్షి చౌదరి సందడి

హైదరాబాద్, సెప్టెంబర్ 06 (భారత శక్తి) : కూకట్‌పల్లిలోని పాపారాయుడునగర్‌లో సినీనటి మీనాక్షి చౌదరి ఓ సెలూన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నటిని చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వేదికపై పాటలకు స్టెప్పులు వేసి అభిమానుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం వారితో సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు.



## 'ట్రిపుల్ ఆర్' అలైన్‌మెంట్ మారాలంటే ప్రభుత్వమే మారాలేమో : ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్ 06 (భారత శక్తి) : : ''రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్)లో భూములు కోల్పోతున్న చౌటుప్పల్ డివిజన్ (ఉత్తర బాగం) రైతులు తొక్కని గడపలేదు. దిల్లీలో పెద్దలను కలిసినా వారికి న్యాయం జరగలేదు. ఓ కంపెనీ కోసం గత ప్రభుత్వం హయాంలో అలైన్ మెంట్ మార్చారు. ఇప్పుడు దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారాలంటే ఉత్తర భాగం మారాలి. ఉత్తర భాగం మారాలంటే ప్రభుత్వమే మారాలేమో'' అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాట్ కామెంట్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ట్రిపుల్ ఆర్ భూనిర్వాసితులతో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఆదివారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తనకు అన్యాయం జరిగినా ఊరుకున్నానని, ప్రజలకు జరిగితే ఎంత దూరమైనా వెళ్తానని చెప్పారు. అవసరమైతే ట్రిపుల్ ఆర్ రద్దయినా సరే భూనిర్వాసితులకు అన్యాయం జరగనివ్వనని భరోసానిచ్చారు. ఎక్కడికక్కడ ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తేనే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ప్రజలే తన బలం.. బలగమని, వారి కోసం ఎలాంటి పోరాటానికైనా, అవసరమైతే ఎంత త్యాగం చేయడానికైనా సిద్ధమన్నారు. అందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. తాను అధికార పార్టీ ఎమ్మెల్యేను.. అయినా సరే ప్రజలకు అన్యాయం జరిగితే ప్రభుత్వంతో పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ''నేను లాలూచీపడి ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి పదవి ఇస్తే చప్పుడు చేయకుండా కూర్చోను. నాకు మా ప్రాంత ప్రజలే ముఖ్యమని సీఎంకు చెబుతా. రాజగోపాల్‌రెడ్డి గట్టి వాడు కొట్లాడటానికి వెనుకాడరనే మీ నమ్మకాన్ని వమ్ము చేయను. భూమికి రైతుకు మధ్య భావోద్వేగ అనుబంధం ఉంటుంది.. అది విడదీయలేనిది. భూమి అంటే వ్యవసాయం ఒక్కటే కాదు అది ఒక స్టేటస్. ట్రిపుల్ ఆర్‌లో మునుగోడు నియోజకవర్గ ప్రజలే ఎక్కువ భూమిని కోల్పోతున్నారు. వీరి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా.. అవసరమైతే కేంద్ర మంత్రులను కలుస్తా. మీకు న్యాయం జరిగేంత వరకు శాసనసభ్యుడిగా మీతో పాటు కలిసి పోరాడుతా'' అని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సమావేశంలో నారాయణపురం మండలానికి చెందిన భూనిర్వాసితులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సమరమే లక్ష్యం.. 15న కామారెడ్డిలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

హైదరాబాద్, సెప్టెంబర్ 06 (భారత శక్తి) : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, బీసీ ఓటు బ్యాంకును తమ వైపు తిప్పుకోవడానికి అధికార కాంగ్రెస్ పార్టీ భారీ ప్రణాళిక రచించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ఈ నెల 15న కామారెడ్డిలో 'బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ'ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సభ ద్వారానే స్థానిక ఎన్నికల ప్రచారానికి శంఖారావం పూరించాలని భావిస్తోంది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యలను ముఖ్య అతిథులుగా ఆహ్వానించనున్నారు. లక్ష మందికి పైగా జనసమీకరణ చేసి, ఈ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సభా నిర్వహణ ఏర్పాట్లపై చర్చించేందుకు శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నివాసంలో ముఖ్య నేతలు సమావేశమయ్యారు. ఈ భేటీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క పాల్గొని జన సమీకరణ, సభా ఏర్పాట్లపై చర్చించారు. దీనికి కొనసాగింపుగా ఆదివారం కామారెడ్డి పట్టణంలో మరో ముఖ్యమైన సన్నాహక సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు సమీపంలోని కరీంనగర్, మెదక్, సిద్దిపేట జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొంటారు. అనంతరం పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించనున్నారు.

*** కామారెడ్డి వేదికనే ఎందుకు ఎంచుకున్నారంటే?**

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కామారెడ్డి నుంచి రేవంత్ రెడ్డి పోటీ చేశారు. ఆ సమయంలో కామారెడ్డిలో జరిగిన కాంగ్రెస్ సభలోనే కర్ణాటక సీఎం సిద్ధరామయ్య 'బీసీ డిక్లరేషన్' ప్రకటించారు. అధికారంలోకి వస్తే కులగణన చేపట్టి, బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. ఆ హామీకి అనుగుణంగానే, రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదానికి పంపింది. ఏ వేదికపై అయితే హామీ ఇచ్చారో, అదే వేదికపై నుంచి విజయోత్సవ సభ జరపడం ద్వారా బీసీ వర్గాలకు బలమైన సందేశం పంపవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది.

## ట్రంప్ దుందుడుకు చర్యలు... ఐటీ సంస్థలకు కేంద్రం భరోసా

అమెరికా , ఫ్టెంబర్ 06 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఔట్‌సోర్సింగ్‌పై కఠిన వైఖరి అవలంబించవచ్చనే భయాలు పెరుగుతున్న నేపథ్యంలో భారత్ కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సుమారు 300 బిలియన్ డాలర్ల విలువైన దేశీయ టెక్నాలజీ పరిశ్రమను, దానిపై ఆధారపడిన లక్షలాది ఉద్యోగాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం పక్కా వ్యూహంతో ముందుకు వెళుతున్నట్లు కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. ఐటీ ఉద్యోగుల భవిష్యత్తుకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా చూసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన భరోసా ఇచ్చారు. అమెరికాలోని ట్రంప్ మద్దతుదారులు 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (MAGA)' నినాదంతో అవుట్‌సోర్సింగ్‌కు వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు. దీనిపై ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్విని వైష్ణవ్ స్పందించారు. "భారత్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు), భారీ సేవా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బహుళజాతి సంస్థలతో మేం నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. అదే సమయంలో అమెరికా, యూరప్, జపాన్, ఆగ్నేయాసియా దేశాల ప్రభుత్వాలతోనూ చర్చిస్తున్నాం. అత్యున్నత నాణ్యతతో కూడిన ఉపాధిని అందిస్తున్న ఈ కీలక పరిశ్రమ చెక్కుచెదరకుండా, మరింత వృద్ధి చెందేలా చూడటమే మా లక్ష్యం" అని ఆయన వివరించారు. ఇటీవల, ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో చేసిన వ్యాఖ్యలు ఈ ఆందోళనలకు మరింత ఆజ్యం పోశాయి. విదేశీ రిమోట్ వర్కర్లపై టారిఫ్‌లు (పన్నులు) విధించాలని, అమెరికాకు రిమోట్‌గా సేవలు అందించే దేశాలు కూడా వస్తువుల మాదిరిగానే పన్నులు చెల్లించాలని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఇది నేరుగా భారతదేశ విదేశీ మారకద్రవ్య ఆర్జనపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. భారత ఐటీ సేవల రంగంలో ప్రస్తుతం 56 లక్షల మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. దేశ ఎగుమతి ఆదాయంలో ఈ రంగం వాటా చాలా కీలకం. అయితే, కేవలం సేవల ఎగుమతులపైనే ఆధారపడకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను కూడా బలోపేతం చేస్తోందని మంత్రి వైష్ణవ్ తెలిపారు. "దేశీయంగా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాన్ని శక్తిమంతం చేస్తున్నాం. స్మార్ట్‌ఫోన్ల తయారీలో మన వాటా గణనీయంగా పెరిగింది. ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించిన అన్ని పరికరాలను ఒక్కొక్కటిగా దేశంలోనే తయారు చేసేలా సరఫరా గొలుసును స్థానికీకరిస్తున్నాం" అని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న ఐటీ ఉద్యోగాలను కాపాడుకుంటూనే, దేశంలోని నైపుణ్యం కలిగిన యువతకు తయారీ రంగంలో కొత్త అవకాశాలు సృష్టించడమే తమ ద్వంద్వ వ్యూహమని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ ఐటీ పరిశ్రమల సంస్థ నాస్కామ్ అంచనాల ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరంలో భారత టెక్నాలజీ రంగం 5.1 శాతం వృద్ధితో 282.6 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించనుంది. 2026 ఆర్థిక సంవత్సరం నాటికి ఇది 300 బిలియన్ డాలర్ల మైలురాయిని దాటుతుందని అంచనా. ఈ రంగంలో కొత్తగా 1,26,000 ఉద్యోగాలు కూడా రానున్నాయని నాస్కామ్ తన నివేదికలో పేర్కొంది.

## వరంగల్‌లో థ్రిల్లర్ సీన్.. భారీ వర్షంతో వరదలో చిక్కుకున్న బస్సులు..

హైదరాబాద్, సెప్టెంబర్ 06 (భారత శక్తి) : వరంగల్‌లో ఈ ఉదయం కురిసిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. నగరంలోని రైల్వే అండర్ బ్రిడ్జి కిందకు భారీగా వరద నీరు చేరడంతో ఆ మార్గంలో వెళ్తున్న రెండు ఆర్టీసీ బస్సులు పూర్తిగా చిక్కుకుపోయాయి. బస్సుల్లో ఉన్న సుమారు వంద మంది ప్రయాణికులు ప్రాణభయంతో ఆర్తనాదాలు చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అన్నారం, మహబూబాబాద్ ప్రాంతాల నుంచి వస్తున్న రెండు ఆర్టీసీ బస్సులు ప్రయాణికులతో వరంగల్ చేరుకున్నాయి. అయితే, ఉదయం కురిసిన కుండపోత వానకు రైల్వే అండర్ బ్రిడ్జి పూర్తిగా జలమయమైంది. లోతును అంచనా వేయలేక ముందుకు వెళ్లిన బస్సులు వరద నీటిలో చిక్కుకోవడంతో ఇంజిన్లు ఆగిపోయి మధ్యలోనే నిలిచిపోయాయి. నీటిమట్టం క్రమంగా పెరుగుతుండటంతో బస్సుల్లోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురై కేకలు వేశారు. పరిస్థితిని గమనించిన స్థానికులు తక్షణమే మిల్స్ కాలనీ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. స్థానికుల సహకారంతో ఒక పెద్ద తాడును బస్సుల వద్దకు చేరవేసి, దాని సాయంతో ప్రయాణికులను ఒక్కొక్కరిగా సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. సుమారు వంద మందిని కాపాడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన అనంతరం పోలీసులు ముందుజాగ్రత్త చర్యగా ఆ మార్గాన్ని పూర్తిగా మూసివేశారు. వాహన రాకపోకలను మరో దారికి మళ్లించారు. పోలీసుల సత్వర స్పందనతో పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు, స్థానికులు తెలిపారు.

## రాష్ట్రపతికి ప్రధాని బ్రీఫింగ్: మోదీ పాటిస్తున్న సంప్రదాయం..

ఢిల్లీ, సెప్టెంబర్ 06 (భారత శక్తి) : దేశ ప్రధాని ఒక ముఖ్యమైన విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన తర్వాత, ఆ వివరాలను రాష్ట్రపతికి తెలియజేయడం అనేది ఒక గౌరవప్రదమైన సంప్రదాయం. అయితే, ఈ చిన్న ప్రోటోకాల్‌ను పాటించడం, విస్మరించడం మధ్య దేశ రాజకీయాలపై ఎంతటి ప్రభావం ఉంటుందో చరిత్ర స్పష్టంగా చూపిస్తోంది. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ ఈ సంప్రదాయాన్ని నిబద్ధతతో పాటిస్తుండగా, ఇదే విషయాన్ని విస్మరించి నాటి ప్రధాని రాజీవ్ గాంధీ తీవ్ర రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొన్నారని ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త, తుగ్లక్ పత్రిక సంపాదకులు ఎస్. గురుమూర్తి గుర్తుచేశారు. శనివారం చైనా, జపాన్ పర్యటనల నుంచి తిరిగి వచ్చిన వెంటనే ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి ద్రౌపదీ ముర్మూతో సమావేశమయ్యారు. చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (SCO) శిఖరాగ్ర సదస్సు వివరాలను, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లతో జరిపిన ద్వైపాక్షిక చర్చల సారాంశాన్ని ఆయన రాష్ట్రపతికి వివరించారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రతి విదేశీ పర్యటన అనంతరం రాష్ట్రపతికి ఇలా బ్రీఫింగ్ ఇవ్వడాన్ని మోదీ ఒక నియమంగా పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్. గురుమూర్తి 'ఎక్స్' వేదికగా చేసిన ఒక పోస్ట్ తీవ్ర చర్చనీయాంశమైంది. "ప్రధాని మోదీ విదేశీ పర్యటనల తర్వాత రాష్ట్రపతికి బ్రీఫింగ్ ఇచ్చే ఈ ప్రోటోకాల్‌ను చూసినప్పుడల్లా, నాటి ప్రధాని రాజీవ్ గాంధీ తనను ఎలా అవమానించారో అప్పటి రాష్ట్రపతి జైల్ సింగ్ నా వద్ద కన్నీళ్లు పెట్టుకున్న రోజులు గుర్తొస్తాయి. అహంకారంతో వ్యవహరించిన రాజీవ్ తన పతనాన్ని తానే కొనితెచ్చుకున్నారు" అని గురుమూర్తి పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ తీరుతో తీవ్రంగా నొచ్చుకున్న జైల్ సింగ్, ప్రధానికి తన ఆవేదనను తెలియజేస్తూ ఒక లేఖ రాయడానికి తన సహాయం కోరారని గురుమూర్తి గుర్తుచేసుకున్నారు. తాను రాసిన ఆ లేఖను 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' సంపాదకీయ సలహాదారు ముల్గావ్‌కర్ మెరుగుపరిచారని, అది 1987 మార్చి 31న ప్రచురితమైందని తెలిపారు. "ఆ లేఖ రాజీవ్ ప్రభుత్వంపై పేలిన మొదటి బాంబు. ఆ తర్వాత వారం రోజులకే ఫెయిర్‌ఫ్యాక్స్, ఆ వెంటనే హెచ్‌డీడబ్ల్యూ లంచాల కుంభకోణం, ఆపై వీపీ సింగ్ రాజీనామా, కొద్ది రోజులకే బోఫోర్స్ బాగోతం బయటపడ్డాయి. కేవలం 40 రోజుల్లో జరిగిన ఈ పరిణామాల నుంచి రాజీవ్ గాంధీ మళ్లీ కోలుకోలేకపోయారు" అని గురుమూర్తి వివరించారు. రాజీవ్ గాంధీ హయాంలో దేశంలోని రెండు అత్యున్నత రాజ్యాంగ పదవుల మధ్య ఏర్పడిన అగాధం తీవ్ర సంక్షోభానికి దారితీసింది. దీనికి భిన్నంగా, ప్రధాని మోదీ తన హయాంలో రాష్ట్రపతులుగా ఉన్న రామ్‌నాథ్ కోవింద్ నుంచి నేటి ద్రౌపదీ ముర్మూ వరకు అందరితోనూ రాజ్యాంగబద్ధమైన గౌరవాన్ని, సామరస్యాన్ని కొనసాగిస్తున్నారు. ఇది కేవలం మర్యాదపూర్వక చర్యే కాదని, ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని నిలబెట్టే ఒక ముఖ్యమైన సంకేతమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అధికారం అనేది అహంకారంతో కాకుండా, వినయం, నిబద్ధతతో ముడిపడి ఉంటుందనడానికి ఇది నిదర్శనమని వారు పేర్కొంటున్నారు.

## గురుకులాలను నరక కూపాలుగా మార్చారు

(మొదటిపేజీ తరువాయి)

తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్, పాముకాట్లు, విష జ్వరాల బారిన పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు స్పందిస్తూ.. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయి. కల్తీ ఆహారం పెడితే జైలుకేనని చేసిన హెచ్చరికలు గాలి మాటలయ్యాయి" అని ఎద్దేవా చేశారు. గురుకులాల్లో పనిచేస్తున్న దాదాపు 2500 మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి గత రెండు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దారుణమని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఆడంబరపు ప్రకటనలు ఇచ్చే బదులు, వారికి సకాలంలో జీతాలు చెల్లించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రస్తుత పరిస్థితిని పోలుస్తూ, కేసీఆర్ హయాంలో గురుకులాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని హరీశ్ రావు గుర్తుచేశారు. "నాడు కేసీఆర్ గురుకులాల సంఖ్యను 294 నుంచి 1024కి, విద్యార్థుల సంఖ్యను లక్షా 90 వేల నుంచి ఆరున్నర లక్షలకు పెంచి నాణ్యమైన విద్యను అందించారు. విద్యపై పెట్టే ఖర్చును ఆయన పెట్టుబడిగా భావించారు. కానీ, కాంగ్రెస్ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి పడిపోయింది" అని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి గాడితప్పిన గురుకుల వ్యవస్థను చక్కదిద్దాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సిబ్బంది జీతాలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.


## చంద్రగ్రహణం ఎఫెక్ట్.. మూతపడిన తిరుమల శ్రీవారి ఆలయం

తిరుమల, సెప్టెంబర్ 06 (భారత శక్తి) : చంద్రగ్రహణం కారణంగా తిరుమల శ్రీవారి ఆలయ ద్వారాలు మూతపడ్డాయి. ఆదివారం నాడు ఏకాంత సేవ ముగిసిన వెంటనే, ఆగమశాస్త్ర సంప్రదాయం ప్రకారం ఆలయానికి తాళాలు వేశారు. సన్నిధి గొల్ల బంగారు వాకిలికి తాళం వేయడంతో ఆలయ మూసివేత ప్రక్రియ పూర్తయింది. ఈ ప్రభావంతో సుమారు 12 గంటలకు పైగా శ్రీవారి దర్శనాలు పూర్తిగా నిలిచిపోనున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించిన వివరాల ప్రకారం, సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు ఆలయాన్ని తిరిగి తెరుస్తారు. అనంతరం ఆలయంలో శుద్ధి, పుణ్యాహవచనం వంటి సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆ తర్వాత శ్రీవారికి నిర్వహించే నిత్య సేవలను ఏకాంతంగా పూర్తి చేసి, భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. సర్వదర్శనం కోసం వచ్చే భక్తులను సోమవారం వేకువజామున 2 గంటల నుంచి క్యూలైన్లలోకి అనుమతించనున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. శ్రీవారి ఆలయంతో పాటు తిరుమలలోని ఇతర ఉప ఆలయాలను కూడా మూసివేశారు. అంతేకాకుండా, భక్తులకు నిరంతరం సేవలు అందించే లడ్డూ ప్రసాదాల కౌంటర్లు, అన్నప్రసాద కేంద్రాలను కూడా గ్రహణం ముగిసే వరకు మూసివేస్తున్నట్లు ప్రకటించారు. గ్రహణం కారణంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. సుమారు 50 వేల పులిహోర ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచింది. కాగా, ఆదివారం శ్రీవారిని 27,525 మంది భక్తులు దర్శించుకున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు.

## ఒవైసీకి థాంక్స్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి

తిరుమల, సెప్టెంబర్ 06 (భారత శక్తి) : ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇండియా కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదివారం ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఫోన్ చేసి చేసిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ పరిణామంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఒవైసీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. "జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జస్టిస్ సుదర్శన్ రెడ్డి గారికి మద్దతుగా ముందుకు వచ్చినందుకు అసదుద్దీన్ ఒవైసీ భాయ్‌కి ధన్యవాదాలు" అని రేవంత్ రెడ్డి తన పోస్టులో పేర్కొన్నారు. అంతకుముందు, ముఖ్యమంత్రి తనతో ఫోన్‌లో మాట్లాడి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని కోరినట్లు ఒవైసీ వెల్లడించారు. హైదరాబాదీ అయిన సుదర్శన్ రెడ్డికి ఎంఐఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. తాను జస్టిస్ రెడ్డితో కూడా మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఒవైసీ పేర్కొన్నారు. వాస్తవానికి, ఎంఐఎం పార్టీ ఇండియా కూటమిలో భాగస్వామి కానప్పటికీ ఈ మద్దతు ప్రకటించడం గమనార్హం. మరోవైపు, "తెలుగు ఆత్మగౌరవం" నినాదంతో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని రాజకీయ పార్టీలను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అయితే, తెలంగాణలోని ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ ఇంకా ఏ అభ్యర్థికి మద్దతిచ్చేది ప్రకటించలేదు. రాష్ట్రానికి యూరియా కొరతను తీరుస్తామని హామీ ఇచ్చిన వారికే తమ మద్దతు ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గతంలో వ్యాఖ్యానించారు. రాజ్యసభలో బీఆర్ఎస్‌కు నలుగురు సభ్యులు ఉన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి భిన్నంగా ఉంది.

## ఏ క్షణంలో అయినా వెనుజువెలాపై అమెరికా దాడి!



కరేబియన్, సెప్టెంబర్ 06 : కరేబియన్ సముద్రంలో ఒక్కసారిగా యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలున్న వెనుజువెలాను లక్ష్యంగా చేసుకుని అమెరికా తన సైనిక బలగాలను భారీ ఎత్తున మోహరించింది. అత్యాధునిక యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, ఫైటర్ జెట్‌లతో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టడంతో ఏ క్షణంలోనైనా వెనుజువెలాపై దాడి జరగవచ్చనే ఆందోళనలు అంతర్జాతీయంగా వ్యక్తమవుతున్నాయి. తన హయాంలో ఏడు యుద్ధాలను ఆపానని గొప్పగా చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇప్పుడు మరో దేశంపైకి సైన్యాన్ని నడిపిస్తుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వెనుజువెలా నుంచి మాదకద్రవ్యాల ముఠాలు అమెరికాలోకి ప్రవేశిస్తున్నాయని, వాటిని అణిచివేసేందుకే ఈ సైనిక చర్య అని ట్రంప్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ డ్రగ్స్ మాఫియాతో వెనుజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోకు ప్రత్యక్ష సంబంధాలున్నాయని తీవ్ర ఆరోపణలు చేసింది. అంతటితో ఆగకుండా, మదురో ఆచూకీ తెలిపిన వారికి 50 మిలియన్ డాలర్ల (సుమారు రూ.430 కోట్లు) భారీ నజరానాను కూడా ప్రకటించింది. ఇటీవలే అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియా వేదికగా "మదురో ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి" అని నేరుగా హెచ్చరించడం గమనార్హం. మదురో ఎన్నికను తాము గుర్తించడం లేదని వైట్ హౌస్ స్పష్టం చేయడంతో, అమెరికా చర్యల వెనుక అసలు ఉద్దేశం వేరే ఉందన్న అనుమానాలు బలపడుతున్నాయి. అయితే, అమెరికా వాదనలను అంతర్జాతీయ విశ్లేషకులు కొట్టిపారేస్తున్నారు. ఇది కేవలం డ్రగ్స్ మాఫియాపై పోరాటం కాదని, వెనుజువెలాలో ఉన్న అపారమైన చమురు నిక్షేపాలపై ఆధిపత్యం కోసమే అమెరికా ఈ వ్యూహం పన్నిందని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం వెనుజువెలా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుని, రాజకీయంగా అస్థిరంగా ఉంది. ఇదే అదునుగా భావించి, ఆ దేశాన్ని ఆక్రమించుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని వారు ఆరోపిస్తున్నారు. సైనిక బలగాలను చూపించి బెదిరించే (గన్‌బోట్ డిప్లమసీ) ధోరణి ట్రంప్‌కు కొత్త కాకపోయినా, ఈసారి క్షేత్రస్థాయిలో సైన్యాన్ని మోహరించడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్న ప్రపంచ దేశాలు, సంయమనం పాటించాలని అమెరికాకు సూచిస్తున్నాయి. ఈ ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే కరేబియన్ ప్రాంతంలో తీవ్ర పరిణామాలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఆరోగ్య శాఖలో... అవినీతి అనారోగ్యం..

(స్పెషల్ కరస్పాండెంట్)

**హైదరాబాద్, సెప్టెంబర్ 06 (భారత శక్తి):** ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఆరోగ్య శాఖ అత్యంత కీలకమైనది. సాధారణంగా ఒక దేశం అభివృద్ధి స్థాయిని కొలవడంలో ఆరోగ్య సదుపాయాల నాణ్యత ప్రధాన ప్రమాణంగా పరిగణిస్తారు. కానీ విచారకరమైన విషయం ఏమిటంటే, మన దేశంలోనే కాదు, ముఖ్యంగా తెలంగాణ ఆరోగ్య శాఖలో అవినీతి ఒక మహమ్మారిలా వ్యాపించింది. ఇది కేవలం ఆర్థిక నష్టం కాదు, నేరుగా ప్రాణాలపై ప్రభావం చూపించే ఒక మానవతా సంక్షోభం.






* **అప్రతిహతంగా మందులు, పరికరాల దందా :**

ప్రభుత్వ ఆసుపత్రులకు మందులు కొనుగోలు చేసే సమయంలో అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై నాణ్యత లేని ఔషధాలను అధిక ధరలకు సరఫరా చేస్తున్నారు. ఈ ఔషధాలు రోగులకు ఉపయోగం లేకపోవడంతో ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులవైపు వెళ్ళక తప్పని పరిస్థితి ఏర్పడింది..

పరికరాల కొనుగోళ్లలో కూడా ఇదే దృశ్యం కనిపిస్తోంది.. కోట్ల రూపాయల విలువ చేసే పరికరాలు సరఫరా అవుతాయి కానీ అవి పని చేయక మూల గదుల్లో మృత వస్తువుల్లా పడి ఉంటాయి. చివరికి నష్టపోయేది పేద ప్రజలే.

**ఇక నియామకాల్లో అంతులేని అవినీతి :**

డాక్టర్లు, నర్సులు, టెక్నీషియన్ల నియామకాలలో లంచం ప్రధాన ప్రమాణంగా మారింది. ఫలితంగా అర్హులైనవారు అవకాశాలు కోల్పోతున్నారు. అనర్హులు పదవులు సంపాదించి రోగులకు సరైన చికిత్స ఇవ్వలేకపోతున్నారు. ఒక వైపు ఉద్యోగ రాహిత్యం, మరో వైపు అనారోగ్యం.. ఈ రెండింటి భారం సాధారణ ప్రజలపైనే పడుతోంది.

**పథకాల దుర్వినియోగం :**

ఆరోగ్యశ్రీ వంటి పథకాలు పేదలకు వరంలా ఉండాలి. కానీ అవినీతిపరుల చేతుల్లో లూటీ చెయ్యడానికి అనువైన సాధనాలుగా మారాయి. బోగస్ రోగులను చూపించి.. తప్పుడు బిల్లులు వేసి.. కోట్ల రూపాయలు కాజేస్తున్నారు. ఫలితంగా నిజంగా అవసరమైన వారికి ఆ సాయం చేరడం లేదు.




తెలంగాణ డయాగ్నొస్టిక్స్
Telangana Diagnostics

* **ఈ అవినీతి ప్రజలపై అత్యంత ప్రభావం చూపుతోంది :**

ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం దెబ్బతినడం.. ప్రైవేటు ఆసుపత్రులపై ఆధారపడాల్సి రావడం.. పేదలపై ఆర్థిక భారం పెరగడం నాణ్యమైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోవడం.. ఈ ప్రభావం కేవలం వ్యక్తులకే పరిమితం కాదు. దేశం మొత్తానికీ ఇది ఒక ఆరోగ్య సంక్షోభంగా మారుతుండటం ఆందోళన కల్గించే విషయం..

* **ముఖ్యమైన పరిష్కార మార్గాలు :**

ఆరోగ్య శాఖలో అవినీతిని అరికట్టాలంటే కఠిన చర్యలు తప్పనిసరి. పారదర్శక ఈ టెండర్లు తప్పనిసరి చేయాలి. స్వతంత్ర ఆడిట్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలి. విజిల్బ్లోయర్లకు రక్షణ కల్పించాలి. ప్రతి ఆసుపత్రిలో సోషల్ ఆడిట్లు అనుమతించాలి. అవినీతి నిరూపితమైన వారిపై కఠిన శిక్షలు అమలు చేయాలి.

చివరగా చెప్పుకోవాల్సింది ఏమిటంటే.. ఆరోగ్య రంగంలో అవినీతి అనేది కేవలం ఆర్థిక నష్టం కాదు; ఇది ప్రాణహత్యతో సమానం. ఒక డాక్టర్ చేతిలో ఉన్న ప్రాణం, ఒక ఆసుపత్రి నడవాల్సిన బాధ్యత.. ఇవి నేరుగా అవినీతి వలలో చిక్కుకుంటే, సమాజం మొత్తమే దెబ్బతింటుంది. అందువల్ల ఆరోగ్య శాఖలో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలి. ప్రజల ఆరోగ్యం రక్షించడం ప్రభుత్వ ధర్మం. అది విఫలమైతే, మనం సమాజంగా విఫలమైనట్టే.. సమసమాజం కోసం ఆరోగ్యశాఖ అవినీతిపై పోరాటం సాగిస్తున్న " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థతో చేతులు కలపండి "..

## మన బంగారం మంచిదైతే
# కంసాలి వద్దకు ఎందుకు వెళుతుంది

* **మన రెవిన్యూ అధికారులు అవినీతి మానుకొని నిజాయితీగా పనిచేస్తే!**
* **ఈ రాజకీయ గద్దలు ఏమి చేస్తాయి.**
* **ప్రభుత్వ భూములు ఎక్కడికి వెళతాయి**

**(మద్ది కాయల బలరామిరెడ్డి రచయిత పోరుమామిళ్ల)**



**పోరుమామిళ్ల, భారత శక్తి, సెప్టెంబర్ 7:** తెల్లారి లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు మన రెవెన్యూ అధికారులు చేతులు తడుపుకుంటూనే ఉంటారు. రైతులు వివిధ పనులపై ఉదయం లేచినప్పటి నుంచి అధికారుల చుట్టూ తిరుగుతూ వారు అడిగిన ముడుపులు చెల్లించుకుంటూ ఉంటారు. ఎన్ని రోజులు తిరిగిన తమ పని చేయకుండా తిప్పుకుంటూ ఉండటంతో చేసేది ఏమీ లేక అప్పో... సప్పో.... లేక.... ఆలి మెడలోని తాలిబొట్టు సైతం, తాకట్టు పెట్టి అధికారులకు మాత్రం ముడుపులు చెల్లించుకుంటారు. కానీ కనికరం లేని ఈ అధికారులు అప్పటికి కూడా పలికి పలకనట్లు చేస్తాం.... చూస్తాం.. అంటూ ఉంటారు. అరకొర చదువులతో వచ్చిన వీఆర్వోలు అవినీతికి భారీ స్థాయిలో తెర లేపుతున్నట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. తనతోపాటు ఆర్ ఐ కి , సీనియర్ అసిస్టెంట్ కు ,జూనియర్ అసిస్టెంట్ కు, డిప్యూటీ ఎమ్మార్వో కు, తాసిల్దార్ కు ఇవ్వాలని అందరి పేర్లు చెప్పి ఈ వీఆర్వోలు రైతులను జలగల్ల పీల్చి పిప్పి చేసి ముడుపులు వసూలు చేసుకుంటున్నట్లు తెలిసింది. కొందరు వీఆర్వోలు ఇంకో అడుగు ముందుకేసి మీకు 20 నుంచి 30 ఎకరాలు పట్టా చేయిస్తామని అందుకు 5 లక్షలదాక ఖర్చు అవుతుందని కొందరు అమాయకులను నమ్మించి లక్షలాది రూపాయలు వసూలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. చివరకు రైతులకు పట్టాలు కాదు... కదా...?. పలకరింపు కూడా కరువై లబోదిబోమంటున్నారు. నేను డబ్బులు ఇచ్చాను... నాకు పట్టా చేయిస్తామన్నారు ఏమైంది అని అడిగితే చేస్తామయ్యా! భూమి ఎక్కడుందో చూడాలి. అందరితో మాట్లాడుకోవాలి. ఎమ్మార్వోకు డబ్బులు ఇవ్వాలి. ఆర్ ఐ కి ఇవ్వాలి... నీవేమో! నమో! నమో. అంటూ కాస్త నా చేతిలో పెట్టిపోతే అది నాకే సరిపోయే! నేను వారికి ఎక్కడి నుంచి తెచ్చి ఇవ్వను.. నీకు పట్టాలు ఎలా వస్తాయి. అని మొఖాన చెప్పుతూ ఉండడంతో డబ్బులు ఇచ్చిన రైతులు తెల్ల మొహం వేసుకొని తిరిగి ఇంటికి వెళ్లి ఇంట్లో ఉన్న కాస్తో ....కూస్తో బంగారాన్ని తాకట్టు పెట్టి తిరిగి విఆర్ఓ చేతిలో పెడుతున్నారు. ఆ విఆర్ఓలు మాత్రం మంది సొమ్ముతో జల్సాలు చేసుకుంటూ... నిన్న మొన్నటి వరకు ఇల్లు గడవడమే కష్టంగా ఉన్న ఈ వీఆర్వోలు నేడు మంది సొమ్ముతో కోట్లకు పడగలెత్తినట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీఆర్వోల పరిస్థితి అలా ఉంటే డబ్బులు ఇచ్చిన రైతులు మాత్రం హుసురుమంటూ వారి చుట్టూ తిరుగుతున్నారు. ప్రతి వి ఆర్ ఓ . ఒక అసిస్టెంట్ను ప్రైవేటుగా నియమించు కున్నారు ... ఆ ప్రైవేట్ వ్యక్తి!

రాసిన రికార్డులపై వీఆర్వో సంతకం చేస్తాడు. ఎందుకంటే ఏ వి ఆర్ ఓ కు సబ్జెక్టు లేదన్నమాట.... సబ్జెక్టు తెలిసిన వ్యక్తిని ప్రవేట్ గా తాను అసిస్టెంట్గా పెట్టుకుని ప్రజలపై ఆకర్చును రుద్దుతూ పెత్తనం చెలాయిస్తున్నట్లు తెలిసింది.. ఇలాంటి తడి తక్కువ, తపన ఎక్కువ గల వీఆర్వోలతో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. ఎందుకంటే వీఆర్వో నియమించుకున్న అసిస్టెంట్ కు డబ్బులు ఇవ్వాలి. విఆర్ఓకు ఇవ్వాలి. వీఆర్వో చెప్పిన వారందరికీ ఇవ్వాలి. దీంతో ప్రజల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైపోయింది. బద్వేల్ నియోజకవర్గం లో పనిచేస్తున్న ఏ పంచాయతీ విఆర్ఓ కూడా స్వయంగా రికార్డులు రాసిన పాపాన పోవడం లేదు. ఇంటిగుట్టు బయట పెట్టారు అన్నచందంగా కార్యాలయపు రికార్డులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి వారితో రికార్డులు రాయించడంతో రెవెన్యూ శాఖలో అవినీతికి భారీ స్థాయిలో తెర లేపారు. ప్రైవేట్ గా నియమించు కున్న వ్యక్తులు రికార్డులు రాస్తే వీఆర్వోలు కేవలం సంతకాలకే పరిమితమైపోయారు. ఈ ప్రైవేట్ వ్యక్తులు ఇదే తడువుగా రికార్డులు తమ వద్ద ఉంచుకొని వారి ఇష్టానుసారంగా పందిని ....నందిని.... నందిని పందిని చేస్తూ రికార్డులను తారుమారు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.( సమాచార హక్కు చట్టం కింద సెక్షన్ 2(జె)(1) ప్రకారం ప్రభుత్వ కార్యాలయాలలోని రికార్డులను ఒక గంట సేపు ప్రజలు ఉచితంగా తనిఖీ చేసే హక్కు ఉంది . ప్రజలు చైతన్యవంతులై ఈ విధంగా తనిఖీ చేస్తే అధికారుల అసలు బాగోతం బయటపడుతుంది. కానీ ఈ విషయం తెలియని అమాయక ప్రజలు.. వీఆర్వోలు ఆ పై స్థాయి అధికారులు ఆడిన ఆటలకు బలైపోతున్నారు) ఈరోజు చూసిన రికార్డులు రేపు చూసేసరికి సక్రమంగా ఉండటం లేదు .ఉదాహరణకు ఈరోజు ఎల్లయ్య పేరు ఉంటే అదే స్థానంలో రేపు మల్లయ్య పేరు ఉంటుంది ....రాత్రికి రాత్రే ఈ ప్రైవేటు వ్యక్తులు వీఆర్వోల వత్తాసుతో ఇలా చేస్తున్నట్లు ఆయా మండలాల ప్రజలు వాపోతున్నారు.. దీంతో గ్రామాలలో కక్షలు కార్పన్యాలు పెరిగిపోతున్నాయని, ఫలానా భూమి నాది అంటే నాది అని వాదోపవాదాలతో పాటు ప్రాణాలు తీసుకునేందుకు సైతం వెనకాడటం లేదని పలువురు వాపోతున్నారు. రెవెన్యూ అధికారులు నిక్కచ్చిగా వ్యవహరిస్తే ఈ భూ కుంభకోణాలు, దొంగ పట్టాల వ్యవహారం నడిచేదే కాదు... కానీ అధికారుల ధన దాహంతో ప్రభుత్వ భూములను భూ బకాసురులకు అప్పజెప్పి లక్షలాది రూపాయలు వెనకేసుకొన్నట్లు తెలుస్తోంద రెవెన్యూ అధికారుల సపోర్టు లేకపోతే కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల, బి కోడూరు, బద్వేలు గోపవరం అట్లూరు మండలాల పరిధిలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి రాజకీయ నాయకుల చేతుల్లోకి ఎలా వెళుతుంది.? గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంత నాయకుని ప్రధాన అనుచరుల భూ1 కుంభకోణాల సూత్రధారులని తెలిసిపోయినప్పటికీ వారి పైన ఎలాంటి చర్యలు తీసుకొనక పోవడం గమనారహం.. కంటి తుడుపు చర్యగా కాసినాయన మండలంలో దాదాపు 400 ఎకరాలు స్వాధీనం చేసుకున్నారు.. తప్ప మిగతా మండలాలలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను ఇంతవరకు అధికారులు స్వాధీనం చేసుకునేందుకు ముందుకు రావడం లేదు.. దీనికి కారణం రాజకీయ వత్తిల్లా? లేక ముడుపుల మాయాజాలమా? అని నియోజకవర్గ ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు. ఈ అవినీతికి నియోజకవర్గం లోని కొందరు తాసిల్దారులు ప్రధాన కారకులని తెలుస్తోంది. కొందరు తాసిల్దార్లు పొలంలో ఒకరు బోర్లు వేసుకుని కరెంటు బిగించుకుని గత 20 సంవత్సరాలుగా సాగులో ఉంటే..లక్షలాది రూపాయలు తీసుకొని మరొకరికి సాగు ఉన్నట్లుగా చూపి ఎన్ఓసీలకు సిఫారసు చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో స్పందించి క్షేత్రస్థాయిలో విఆర్ఓ వద్ద నుంచి తాసిల్దార్ వరకు ఏ మాత్రం నిజాయితీగా పని చేస్తున్నారు . ఎంతమంది అవినీతికి పాల్పడుతున్నారు. అనే విషయంపై విచారించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని నియోజకవర్గ ప్రజలు వేడుకుంటున్నారు.



## అనాథ విద్యార్థి గృహ అధ్యక్షులు మార్గం రాజేష్ కు" స్ఫూర్తి పురస్కారం 2025 " ప్రధానం

ఎల్బీనగర్, సెప్టెంబర్ 07 (భారత శక్తి): తెలంగాణ ప్రాంత " భారత్ వికాస్ పరిషత్ " ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ కోఠి లోని యంగ్ మెన్స్ ఇంప్రూవ్మెంట్ లైబ్రరీలో ప్రాంతీయ గురు వందన చాత్ర అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో సాహిత్యం, కళలు, విద్యా, సామాజిక సేవా మరియు వివిద రంగాల్లో కృషి చేసిన ప్రముఖులను సన్మానించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి డా.అన్నదానం సుబ్రహ్మణ్యం హైదరాబాద్ ఎల్బీనగర్ లోని అనాథ విద్యార్థి గృహ విద్యార్థులకు గత 33 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్న గృహ అధ్యక్షులు మార్గం రాజేష్ ను " స్ఫూర్తి పురస్కారం 2025 "తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు జీవీసీఏ కన్వీనర్ చౌదూరి నర్సింహారావు మాట్లాడుతూ, ఎల్బీనగర్ లోని అనాథ విద్యార్థి గృహాన్ని ప్రత్యక్షంగా చూశామని రెండు తెలుగు రాష్ట్రాల అనాథ విద్యార్థులకు అధ్యక్షులుగా మార్గం రాజేష్ అందిస్తున్న సేవలు అమోఘమని, ఒక తండ్రిగా, ఒక అన్నగా అన్ని భాద్యతలను భుజాన వేసుకుని అన్ని సౌకర్యాలు కల్పించి వారి అభివృద్ధికి, వారు ఉన్నత స్థానాల్లోకి చేరుటకు, నిస్వార్థంగా, స్వచ్ఛందంగా చేస్తున్న మార్గం రాజేష్ సేవలను గుర్తించి " స్ఫూర్తి పురస్కారం 2025" కు ఎంపిక చేశామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత అధ్యక్షులు నాగ శేఖర్ గుప్తా, కార్యదర్శి శివరామకృష్ణ , సంస్కార్ వేదిక కన్వీనర్ నర్సింహాచార్యులు దక్షిణ భారత పరిషత్ అధ్యక్షులు ప్రసాద్ ఎల్బీ నగర్ కార్యదర్శి శివకుమార్ హాజరైనారు.

## బాలాపూర్ గణేష్ లడ్డూ ను దక్కించుకున్న లింగాల దశరథ గౌడ

బాలాపూర్ : మహేశ్వరం, సెప్టెంబర్ 7 (భారత శక్తి ప్రతినిధి) : బాలాపూర్ గణేష్ ఉత్సవాల్లో భాగంగా జరిగిన లడ్డూ వేలంలో 35 లక్షల రూపాయల విలువైన లడ్డూను విజయవంతంగా దక్కించుకున్న హైదరాబాద్ కర్మాన్ ఘాట్ ప్రాంతానికి చెందిన శ్రీ లింగాల దశరథ్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన ఈరోజు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచంద్రరావుని గౌరవప్రదంగా, మర్యాదపూర్వకంగా కలుసుకుని లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.



ఈ సందర్భంగా ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి పుణ్యకార్యాల్లో మరింత భాగస్వామ్యం అవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంపాపేట్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.


# భారత్ శక్తి ®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 18 సంచిక: 273 గుంటూరు, 8-9-2025 , సోమవారం పేజీలు: 8 వెల: 1.00

## నిండుకుండలా నాగార్జునసాగర్ జలాశయం.. 14 గేట్లు ఎత్తి నీటి విడుదల

నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను మరోసారి తెరిచారు. 14 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో 1,67,702 క్యూసెక్కులు వస్తుండగా, అంతే మొత్తంలో ఔట్‌ఫ్లోగా వదులుతున్నారు. కుడి కాల్వకు 9,500 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 8,454 క్యూసెక్కులు, పవర్‌హౌస్‌కు 33,942 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 589.80 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 311.44 టీఎంసీలుగా నమోదైంది.




- కార్యనిర్వాహక వ్యవస్థ సహజ న్యాయ సూత్రాలను పాటించాలి
- సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ స్పష్టీకరణ

దిల్లీ: తొందరపాటుతో చేస్తున్న లోపభూయిష్టమైన చట్టాలవల్లే కోర్టుల్లో కేసులు పెరుగుతున్నాయని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ అభిప్రాయపడ్డారు. చట్టాలను లోపరహితంగా తీర్చిదిద్దడానికి భాగస్వాములందరితో సంప్రదించాలని సూచించారు. దురదృష్టవశాత్తూ ఇటీవలి కాలంలో ఈ కసరత్తు తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 'క్షేత్రస్థాయి వాస్తవాలు, రాజ్యాంగ సవరణలు, చట్టాల ప్రభావాలను ఎప్పటికప్పుడు అంచనా వేయాల్సి ఉంది. చట్టాలు అమల్లోకి వచ్చిన దశాబ్దాల తర్వాతైనా ఏ సవరణలు నిజంగా ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొచ్చాయన్న అంశాన్ని నిపుణులు, మేధావులు విశ్లేషించాలి.
దీనిద్వారా ఆ మార్పులు కేవలం లాంఛనప్రాయంగానే ఉన్నాయా.. వ్యవస్థ ఉద్దేశాన్ని నెరవేర్చాయా.. వాటిని తదుపరి సవరించాల్సిన అవసరం ఉందా.. అని నిర్ధారించుకోవాల్సి ఉంది' అని అభిప్రాయపడ్డారు. తమిళనాడులోని కట్టన్‌కులత్తూర్‌లో ఉన్న ఎస్ఆర్ఎం స్కూల్ ఆఫ్ లాలో శనివారం 'లెక్స్‌పోజియం 2025- ద క్రాడిల్ ఫర్ ఫ్యూచర్ జ్యూరిస్ట్స్' పేరుతో నిర్వహించిన జాతీయ కాంక్లేవ్‌లో ఆయన కీలకోపన్యాసం చేశారు. ఈ కాంక్లేవ్‌లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్, మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యు.యు.లలిత్, సీనియర్ న్యాయవాది, ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ పాల్గొన్నారు.

## రెండో తరగతి విద్యార్థినితో.. 100 గుంజీలు తీయించిన టీచర్

క్రమశిక్షణ పేరుతో ఓ టీచర్ రెండో తరగతి విద్యార్థినితో 100 గుంజీలు ) తీయించింది. దీంతో ఆ చిన్నారి తీవ్ర అనారోగ్యానికి గురైంది. ఛత్తీస్‌గఢ్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రతాప్‌గఢ్‌లోని ఓ పాఠశాలలో అడగకుండా టాయిలెట్‌కు వెళ్లిందనే కారణంతో బుధవారం ఎనిమిదేళ్ల బాలికతో ఉపాధ్యాయురాలు నమ్రతా గుప్తా బలవంతంగా 100 గుంజీలు తీయించింది. అనంతరం చిన్నారిని కర్రతో కొట్టింది. బాలిక తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో కుటుంబసభ్యులు ఆమెను ఆస్పత్రికి తరలించారు. ఎక్కువ మొత్తంలో గుంజీలు తీయడంతో బాలిక కాళ్లలో కండరాలు దెబ్బతిన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ఈ విషయంపై పాఠశాల ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని విద్యార్థిని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు.




బెంగళూరు: ఇంట్లో పనిమనిషిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో హాసన మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు యావజ్జీవ శిక్ష పడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పరప్పన అగ్రహార జైలులో ఉన్న ఆయనకు.. లైబ్రరీ క్లర్క్‌గా పనిని కేటాయించినట్లు జైలు అధికారులు పేర్కొన్నారు. తోటి ఖైదీలకు పుస్తకాలు జారీ చేయడం, వాటికి సంబంధించిన వివరాల రికార్డులను నిర్వహించడం వంటి బాధ్యతలు అప్పగించారు.ప్రతి పని దినానికి రూ.522 జీతంగా ప్రజ్వల్‌కు అందిస్తామని అధికారులు పేర్కొన్నారు. జైలు నిబంధనల ప్రకారం.. జీవిత ఖైదు అనుభవిస్తున్న వారు జైల్లో ఏదో ఒక రకమైన పని చేయాల్సి ఉంటుందని.. వారి నైపుణ్యాలను బట్టి నియామకాలు చేపడతామన్నారు. ప్రజ్వల్ ఆఫీస్ వర్క్‌ను ఎంచుకోవడంతో లైబ్రరీ క్లర్క్‌గా పని కేటాయించామన్నారు. జైల్లో ఖైదీలు సాధారణంగా నెలకు కనీసం 12 రోజులు, వారానికి మూడు రోజులు తప్పకుండా పని చేయాలనే నిబంధనలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.
కేసు నేపథ్యం..గతేడాది లోక్‌సభ ఎన్నికల వేళ హాసన సెక్స్ కుంభకోణం కర్ణాటకలో ప్రకంపనలు సృష్టించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఓ మహిళ షాకింగ్ విషయాలు వెల్లడించింది. తన తల్లిపై కొన్నేళ్ల క్రితం బెంగళూరులోని నివాసంలో ప్రజ్వల్ రేవణ్ణ (%ూతీఖ- యఖశ్రీ =వఖఅఖ%) అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపించింది. దీనికి సంబంధించి సిట్ అధికారుల ఎదుట వాంగ్మూలాన్ని ఇచ్చింది.




%అమరావతి: కొందరు ఏసీ గదుల్లో కూర్చొని అమరావతిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ విమర్శించారు. రాజధాని పరిధిలోని నేలపాడులో గెజిటెడ్ అధికారుల ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. పనుల పురోగతిపై సీఆర్‌డీఏ ఇంజినీర్లు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేయాలని సూచించారు.
"అమరావతి మునిగిపోయిందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. అబద్ధాలు మాట్లాడితే ప్రజలే ఛీకొడతారు. రాజధాని నిర్మాణానికి మిగతా భూమిని భూసేకరణ ద్వారా తీసుకునేందుకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. భూసేకరణ కంటే భూసమీకరణ వల్ల రైతులకు ఎక్కువ లాభం. గెజిటెడ్ అధికారులకు 14 టవర్స్‌లో 1,440 ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. టైప్-1లో 384 ఇళ్లు, టైప్-2లో 336 ఇళ్లు నిర్మిస్తున్నాం. గ్రూప్-డి అధికారుల కోసం 720 ఇళ్లు నిర్మిస్తున్నాం. డిసెంబర్ 31 లోగా అన్ని టవర్లు పూర్తి చేస్తాం. అమరావతిలో రోడ్లు, డ్రెయిన్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. ఫిబ్రవరి నాటికి నిర్మాణం పూర్తి చేసి అధికారులకు అప్పగిస్తాం. ఐఏఎస్ అధికారుల టవర్ల నిర్మాణం దాదాపు పూర్తయింది. ట్రంక్ రోడ్డు, లేఅవుట్ రోడ్లు, ఐకానిక్ టవర్ల పనులు జరుగుతున్నాయి" అని నారాయణ వివరించారు.

## విజయవాడ ఉత్సవ్

- దసరా సందర్భంగా 22 నుంచి వేడుకలు
- సినీ, సంగీత, సాంస్కృతిక, క్రీడోత్సవాలు
- 12 ఏళ్ల తర్వాత మళ్లీ ఎగ్జిబిషన్ ఆరంభం

అమరావతి: దసరా సందర్భంగా విజయవాడ ఉత్సవ్ పేరుతో సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకు విజయవాడ నగరంలో పెద్దఎత్తున వేడుకలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. పర్యాటకానికి జవసత్వాలు అందించేలా.. ఈ వేడుకలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు. ప్రముఖ సినీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ శ్రేయాస్ మీడియా ఆధ్వర్యంలో విజయవాడలోని కృష్ణానదీ తీర ప్రాంతం, తుమ్మలపల్లి కళాక్షేత్రం, గొల్లపూడిలోని ఎగ్జిబిషన్ మైదానం, ఘంటసాల సంగీత కళాశాల, ఇందిరాగాంధీ మైదానాల్లో సినీ, సంగీత, సాంస్కృతిక, క్రీడలకు సంబంధించిన కార్యక్రమాలను నిరంతరాయంగా 11రోజులు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా కృష్ణా నదిలో పడవల పోటీలు ఉంటాయి. జలక్రీడలు, డ్రోన్ షో, కిడ్స్ జోన్స్, అమ్యూజ్‌మెంట్ పార్క్, దుకాణ సముదాయాలు ఏర్పాటు చేయనున్నారు. పున్నమిఘాట్ వద్ద నిత్యం దేశంలోని ప్రముఖ మ్యూజిక్ బ్యాండ్ల ప్రదర్శనలు, ప్రముఖ సినీ నేపథ్య గాయకులు, జానపద కళాకారుల ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు.
రోజూ ప్రకాశం బ్యారేజీపై బాణసంచా వెలుగులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సాంస్కృతిక నృత్య, కళా ప్రదర్శనలు, నాటకాలు, బుర్రకథలు, ప్రవచనాలు కొనసాగనున్నాయి. 12 ఏళ్ల తర్వాత మళ్లీ విజయవాడ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. గొల్లపూడిలోని ఎగ్జిబిషన్ మైదానంలో స్టాళ్లతోపాటు వేదికపై ప్రతిరోజూ ఒక్కో సినీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు. సెప్టెంబరు 22న ఓజీతో





ఆరంభించనున్నారు. ఆ తర్వాత అఖండ-02, మన శంకరవరప్రసాద్‌గారు సినిమాల ప్రత్యేక పాటల విడుదల కార్యక్రమాలు, మ్యూజికల్ కాన్సర్ట్‌లు, లోకల్ డ్యాన్సర్లు, బ్యాండ్ల ప్రదర్శనలు జరగనున్నాయి. రోజూ ప్రముఖ సినీ నటులు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.మిస్ విజయవాడ, మారథాన్..ఉత్సవాల్లో భాగంగా మిస్ విజయవాడ, యువ గాయకులకు విజయవాడ ఐడల్ పోటీలు నిర్వహించనున్నారు. నగరంలో 2కే, 5కే, 20కే మారథాన్ రన్‌లు, హెలికాప్టర్, హాట్ ఎయిర్ బెలూన్ రైడ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. అగ్ని అవార్డుల పేరుతో.. సినీ పురస్కారాలతోపాటు సోషల్ మీడియా అవార్డులు ఇవ్వనున్నారు. దసరా ఉత్సవాల్లో విజయవాడకు ఏటా 10-15 లక్షల మంది భక్తులు వస్తుంటారు. దుర్గమ్మను దర్శించుకుని వెళ్లిపోవడమే తప్ప, వారికి మరే ఆకర్షణాలేదు. మైసూరు దసరా ఉత్సవాల తరహాలో విజయవాడలోనూ ఇకపై ఏటా అంగరంగ వైభవంగా ఉత్సవ్ నిర్వహించబోతున్నామని.. ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు.

## యూరియా అంశంపై 9న రాష్ట్రవ్యాప్త నిరసన: బొత్స



విశాఖపట్నం: యూరియా అంశంలో రైతులు పడుతున్న ఇబ్బందులపై వైకాపా నిరసన కార్యక్రమాలు చేపడుతుందని శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. విశాఖలోని క్యాంప్ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. "ఈనెల 9న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడతాం. భాజపా పాలిత రాష్ట్రాల్లో రాని ఇబ్బంది ఏపీలోనే ఎందుకు ఉంది? రైతులకు యూరియా అందడం లేదు. సంబంధిత శాఖ మంత్రి పరిస్థితిని సమీక్షించాలి. రుషికొండ ప్యాలెస్‌ను ప్రభుత్వ భవనంగా వినియోగించాలి. ఆదాయం నష్టపోతుంటే ప్రజా వేలం వేయాలి. స్టీల్ ప్లాంట్ అంశంపై అసెంబ్లీలో మాట్లాడతాం" అని బొత్స అన్నారు.

## చంద్రగ్రహణం.. తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత



తిరుమల: చంద్రగ్రహణం (కారణంగా ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు శ్రీవారి ఆలయాన్ని అధికారులు మూసివేశారు. ఇవాళ మధ్యాహ్నం 2 గంటల వరకు 27,525 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆదివారం అన్ని ఆర్జిత సేవలు రద్దు చేశారు. అర్ధరాత్రి 12 తర్వాత నిర్వహించే ఏకాంత సేవను మధ్యాహ్నం 3 గంటలకే పూర్తి చేశారు.
భూవరాహస్వామి ఆలయంతో పాటు, అన్న ప్రసాద వితరణ కేంద్రాలను సైతం మూసివేశారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా 50 వేల పులిహోర, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నారు. సోమవారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచి శుద్ధి చేశాక 3 గంటలకు సుప్రభాతంతో దర్శనాలు ప్రారంభిస్తామని, అప్పటి నుంచే సర్వదర్శనం క్యూలైన్‌లోకి భక్తులను అనుమతిస్తామని తితిదే అధికారులు తెలిపారు.
చంద్రగ్రహణం కారణంగా శ్రీశైలం మల్లన్న, ఒంటిమిట్ట కోదండరామస్వామి, భద్రాచలం సీతారామచంద్రస్వామి, సింహాచలం అప్పన్న, బెజవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ ఆలయం సహా తెలుగు రాష్ట్రాల్లోని దేవాలయాలన్నీ మూసివేశారు.

## చర్లపల్లి డ్రగ్స్ కేసు.. కార్మికుడిగా సంస్థలో చేరిన ముంబయి పోలీసు

హైదరాబాద్: చర్లపల్లి డ్రగ్స్ కేసులో కీలక అంశాలు వెలుగు చూస్తున్నాయి. వాగ్దేవీ ల్యాబొరేటరీస్‌పై ఆకస్మిక దాడులు చేయగా.. డ్రగ్స్ తయారీ యూనిట్ బయటపడిన విషయం తెలిసిందే. ఈ సంస్థ యాజమాని గతంలోనూ పోలీసులకు పట్టుబడినట్లు దర్యాప్తులో తేలింది. తన పలుకుబడితో డ్రగ్స్ కేసులో అరెస్టు కాకుండా చూసుకున్నాడు. ముంబయిలో డ్రగ్స్ సరఫరా చేస్తోన్న బంగ్లాదేశీ మహిళను అరెస్టు చేసి.. కేసు దర్యాప్తు చేస్తుండగా ఈ ల్యాబొరేటరీలో డ్రగ్స్ తయారీ యూనిట్ విషయం బయటపడింది. ఈ నేపథ్యంలో ముంబయి నార్కోటిక్ పోలీసులు వాగ్దేవీ ల్యాబొరేటరీస్‌పై నిఘాపెట్టారు. ముంబయి పోలీసుల్లో ఒకరు కార్మికుడిగా ల్యాబొరేటరీస్‌లో చేరారు. నెల రోజులపాటు ప్లాన్ చేసి వివరాలను పక్కాగా సేకరించారు. అనంతరం శనివారం పోలీసులు దాడి చేసి రూ.కోట్లు విలువ చేసే డ్రగ్స్, ఎండీ డ్రగ్స్ తయారీకి వినియోగించే 35,500 లీటర్ల ముడి సరుకును స్వాధీనం చేసుకున్నారు. 5.79కిలోల మెఫిడ్రోన్, 950 కిలోల పొడి పదార్థం, మిథైలెనెడియాక్సీ మెథాంఫెటమైన్‌ను స్వాధీనం చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## విశాఖలో పెట్రోలియం కంపెనీపై పిడుగు.. భారీగా చెలరేగిన మంటలు

విశాఖ: నగరంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో ఈస్ట్‌ఇండియా పెట్రోలియం కంపెనీపై పిడుగు పడింది. కంపెనీలోని పెట్రోల్ ఫిల్టర్ ట్యాంక్‌పై పిడుగు పడటంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పివేశారు. విశాఖలో అగ్నిప్రమాద ఘటనపై హోం మంత్రి అనిత స్పందించారు. అగ్నిమాపకశాఖ అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొనసాగుత ందన్నారు.



## విశాఖలో మహిళల ప్రపంచకప్.. తొలి మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా మంత్రి లోకేశ్: సానా సతీశ్

విశాఖపట్నం: మహిళల క్రికెట్ ప్రపంచకప్ 2025 మ్యాచ్‌లకు విశాఖ ఆతిథ్యమివ్వనుంది. ఈ నేపథ్యంలో ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో మహిళల ప్రపంచకప్ ట్రోఫీని ఏసీఏ ప్రధాన కార్యదర్శి సానా సతీశ్, ఏసీఏ సభ్యులు ఆవిష్కరించారు. ఈ టోర్నీలో ఐదు మ్యాచ్‌లు విశాఖలో జరగనున్నట్లు సానా సతీశ్ తెలిపారు. ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మహిళా క్రికెటర్లు విశాఖకు వస్తున్నట్లు చెప్పారు. తొలి మ్యాచ్‌కు మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. రాష్ట్రంలో మహిళా క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఆలోచనతో మంత్రి లోకేశ్ ముందుకు వెళు న్నారని తెలిపారు. క్రికెట్‌తోపాటు ఇతర క్రీడల్లోనూ మహిళలను ప్రోత్సహిస్తామన్నారు.


# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal


## కర్ణాటకలో మంత్రి లోకేశ్ పర్యటన..
## ఏపీలో సంవిత్ పాఠశాల ప్రారంభించాలని వినతి

అమరావతి: కర్ణాటక రాష్ట్రం మండ్య జిల్లాలోని ప్రముఖ సామాజిక, ఆధ్యాత్మిక కేంద్రం ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ సందర్శించారు. 1800 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ క్షేత్రంలోని శ్రీకాలభైరవస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మఠం ద్వారా చేపడుతున్న వివిధ సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మఠం 72వ పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ మహాస్వామీజీ ఆశీర్వాదం పొందారు. మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, మెడికల్ కాలేజీ, ఆసుపత్రి, యూనివర్సిటీని మంత్రి లోకేశ్ సందర్శించారు. సంవిత్ పాఠశాలల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.


సంపుటి: 18 సంచిక: 273 కడప, 8-9-2025, సోమవారం పేజీలు: 8 వెల: 1.00


హైదరాబాద్: సంపూర్ణ చంద్ర గ్రహణం కారణంగా ఇవాళ(ఆదివారం) తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన పలు దేవాలయాలను మూసివేశారు. ఈ రోజు రాత్రి 9.58 గంటల నుంచి చంద్రగ్రహణం ప్రారంభం కానుంది. రాత్రి 11 గంటల నుంచి అర్ధరాత్రి 12.22 గంటల దాకా సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడనుంది. ఈ 82 నిమిషాలపాటు చంద్రుడు పూర్తిగా భూమి నీడన ఉండనున్నాడు. తిరిగి రేపు(సోమవారం) తెల్లవారుజామున 2.25 గంటలకు గ్రహణం వీడనుంది. ఈ నేపథ్యంలో పలు ప్రముఖ ఆలయాలు మూతపడ్డాయి. గ్రహణం వీడిన తర్వాత ఆలయాలను తెరిచి సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు.

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు మూసివేశారు. ఈ మూసివేత సోమవారం తెల్లవారుజామున 3 గంటల వరకు కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు. సోమవారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచి శుద్ధి చేసిన తర్వాత 3 గంటలకు సుప్రభాతంతో దర్శనాలు ప్రారంభిస్తామని చెప్పారు. అలాగే.. శ్రీశైలం ఆలయాన్ని మధ్యాహ్నం ఒంటి గంటకు మూసివేసి సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు తెరవనున్నారు. సోమవారం ఉదయం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ పూజలు చేసిన అనంతరం ఉదయం 7.30 గంటల నుంచి భక్తులను దర్శనాలకు అనుమతిస్తామని అధికారులు తెలిపారు. వీటితో పాటు నంద్యాల జిల్లా శ్రీశైలం మల్లన్న ఆలయాన్ని చంద్రగ్రహణం కారణంగా ఇవాళ మధ్యాహ్నం ఒంటి గంటకు మూసివేశారు. సోమవారం ఉదయం 5 గంటల వరకు ఆలయాన్ని మూసివేయనున్నారు. విజయ-వాడ కనకదుర్గమ్మ ఆలయాన్ని మధ్యాహ్నం 3.30 గంటల నుంచి దుర్గగుడి కవాట బంధనంతో మూసివేశారు. సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు ఆలయ ద్వారాలను తెరిచి సంప్రోక్షణ, స్నపనాభిషేకం చేపట్టనున్నారు. అమ్మవారికి హారతి అనంతరం సోమవారం ఉదయం 8.30 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతించనున్నట్టుగా అధికారులు తెలిపారు. విశాఖపట్నంలోని సింహాచలం అప్పన్న ఆలయాన్ని కూడా ఉదయం 11:30 గంటలకు మూసివేసిన విషయం తెలిసిందే. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం రామాలయాన్ని సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా ఇవాళ ఒంటి గంటకు మూసివేసినట్లు అధికారులు తెలిపారు. తిరిగి సోమవారం తెల్లవారుజామున మూడు గంటలకు తెరవనున్నట్లు ప్రకటించారు. ఉదయం 7:30 గంటల నుంచి స్వామి సేవలు యథావిధిగా కొనసాగుతాయని పేర్కొన్నారు. వీటితో పాటు.. యాదాద్రి జిల్లాలోని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, ఏలూరు జిల్లాలోని ద్వారకా తిరుమల చిన్న వెంకన్న ఆలయాలు కూడా మూసివేయబడ్డాయి.

## రైతులను పరామర్శించేందుకు పంజాబ్‌లో 9న మోదీ పర్యటన



న్యూఢిల్లీ: పంజాబ్‌లో గత ఏభై ఏళ్లలో కనీవినీ ఎరుగని విధంగా వరదలు బీభత్సం సృష్టించడం, పెద్దఎత్తున ఆస్తి, పంటనష్టం సంభవించడం, లెక్కకు మిక్కిలిగా నిరాశ్రయులు కావడంతో ఆ రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటించ ˇనున్నారు. సహాయ, పునరావాస కార్యక్రమాలు, అక్కడి పరిస్థితిని సమీక్షించేందుకు సెప్టెంబర్ 9న ఆయన పంజాబ్‌లో పర్యటించనున్నట్టు బీజేపీ పంజాబ్ విభాగం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపింది. గురుదాస్‌పూర్‌లో ప్రధాని పర్యటించి వరద బాధిత ప్రజలు, రైతులను కలుసుకుంటారని పేర్కొంది. బాధితులను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటారని వివరించింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పంజాబ్ ప్రజలకు అండగా నిలుస్తుందని, కష్టకాలంలో పూర్తి సహకారాన్ని అందిస్తుందని, ఇందుకు ప్రధాని పంజాబ్‌లో పర్యటించనుండటమే నిదర్శనమని బీజేపీ పంజాబ్ యూనిట్ తెలిపింది.




విజయవాడ, సెప్టెంబర్ 07: దసరా ఉత్సవాలకు అదనపు శోభ తీసుకువచ్చేందుకు విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహిస్తున్నామని స్థానిక ఎంపీ, టీడీపీ నేత కేశినేని చిన్ని వెల్లడించారు. ఆదివారం పోరంకిలో విజయ-వాడ ఉత్సవ్ కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ.. దేశమంతా ఈ ఉత్సవాలను చూపించాలనే ఉద్దేశ్యంతో విజయవాడ ఉత్సవ్‌ను చేపడుతున్నట్లు వివరించారు. ఇది ప్రజల సహకారంతో.. ప్రజల కోసం జరిగే కార్యక్రమం అని ఆయన పేర్కొన్నారు. ఈ ఉత్సవ్ ద్వారా వ్యాపార రంగంతో సహా మిగిలిన అన్ని రంగాలు మరింత అభివృద్ధి జరిగేందుకు దోహదపడుతుందని ఎంపీ కేశినేని చిన్ని అభిప్రాయపడ్డారు.

విజయవాడ అంటే వైబ్రెంట్ నగరమని అభివర్ణించారు. ఇక్కడ నుంచి వెళ్లిన వ్యక్తులు లక్షల ఉద్యోగాలు కల్పించారని గుర్తు చేశారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా మాట్లాడుతూ.. విజయవాడ ఉత్సవ్‌ను విజయవంతం చేసేందుకు అందరూ కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. మైసూర్‌లో జరిగే దసరా ఉత్సవాలను మించి ఈ విజయవాడ ఉత్సవ్ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. విజయవాడ ప్రజలకు చేతకానిదంటూ ఏమీ లేదని చెప్పారు.

విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ.. విజయవాడ.. రాజకీయ చైతన్యం కలిగిన నగరమని పేర్కొన్నారు. రాజధాని అమరావతిని ఘనంగా నిర్మించుకుంటున్నామన్నారు.

పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ.. ఇంత పెద్ద కార్యక్రమం జరగబోతుందని తాను ఊహించలేదన్నారు. ప్రపంచాన్ని ఆకర్షించే విధంగా ఈ విజయ-వాడ ఉత్సవ్ జరగనుందని ఆయన పేర్కొన్నారు

.జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య మాట్లాడుతూ.. విజయవాడ ప్రమోట్ అయ్యేందుకు ఈ ఈవెంట్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఈ కర్టెన్ రైజర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ నటి సంయుక్త మీనన్, దివ్య హాజర య్యారు. ప్రత్యేక అతిథిగా ఫేమినా మిస్ ఇండియా 2020 మానసా వారణాసి హాజర య్యారు. రాష్ట్ర సాంస్కృతిక వారస త్వాన్ని ప్రతిబింబించేలా ఈ సందర్భంగా ప్రదర్శనలు నిర్వహించారు.

## జగన్ పాలనలో ఏపీకి తీరని నష్టం.. మంత్రి నిమ్మల ఫైర్




పశ్చిమగోదావరి, సెప్టెంబరు7 వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఏపీ ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి, అప్పుల పాల్జేశాడని ధ్వజమెత్తారు. ఇవాళ(ఆదివారం) పాలకొల్లు నియోజకవర్గంలో 53 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు మంత్రి నిమ్మల రామానాయుడు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడారు. జగన్ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధిని రద్దు చేయగా, చంద్రబాబు మానవత్వంతో పునరుద్ధరించారని ఉద్ఘాటించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన నష్టం కన్నా, జగన్ ఐదేళ్ల పాలనలోనే ఎక్కువ నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు మంత్రి నిమ్మల రామానాయుడు.

ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేసిందని నొక్కిచెప్పారు. తమ ప్రభుత్వంలో పెన్షన్ సొమ్ము పెంపు, మహిళలకు ఉచిత ప్రయాణం, తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ. 13 వేలు అందించామని స్పష్టం చేశారు. అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, గుంతలు లేని రోడ్లు, మత్స్యకారులకు రూ. 20 వేలు, తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.






విశాఖ: HPCLలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. %న్రూజూ% పరిధిలో ఉన్న EIPL ఎనర్జీ కంపెనీ పెట్రోలియం ట్యాంక్ ఫామ్‌లో ఒక్కసారిగా పిడుగు పడటంతో.. భారీగా మంటలు చెలరేగాయి. దీంతో అలర్ట్ అయిన కంపెనీ యాజమాన్యం ఉద్యోగులను వెంటనే బయటకు పంపించారు. ఈ మేరకు సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేస్తున్నారు. ఒక్కసారిగా భారీ ఎత్తున మంటలు ఎగిసి పడటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

ఈ అగ్ని ప్రమాదంపై హోం మంత్రి అనిత స్పందించారు. అగ్నిమాపక శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి.. వివరాలు తెలుసుకున్నారు. ఈ మేరకు మంటలు అదుపులోకి వచ్చాయని ఆమె తెలిపారు. సంఘటనా స్థలంలో ఉన్నతాధికారులు పర్యవేక్షణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని హోం మంత్రి అనిత భరోసా ఇచ్చారు.




## అమరావతిపై దుష్ప్రచారం

%అమరావతి, సెప్టెంబరు7 అమరావతి మునిగిపోయిందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి , అతని అనుచరులు దుష్ప్రచారం చేస్తున్నారని ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలే ఛీకొడతారని హెచ్చరించారు. అమరావతి గురించి ఏసీ రూముల్లో కూర్చుని కొంతమంది ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అమరావతిలో మిగిలిన కొద్ది భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు అథారిటీ ఆమోదించిందని చెప్పుకొచ్చారు మంత్రి నారాయణ. ఇవాళ(ఆదివారం) అమరావతిలో మంత్రి నారాయణ పర్యటించారు. నేలపాడులో నిర్మాణంలో ఉన్న గెజిటెడ్ అధికారుల టైప్ -1, టైప్ 2 ఇళ్లను పరిశీలించారు. పనుల పురోగతిపై సీఆర్డీయే ఇంజినీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పన వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. భూ సమీకరణతో రైతులకు ఎక్కువ లాభమని ఉద్ఘాటించారు. అమరావతిలో గెజిటెడ్, గ్రూప్-డీ అధికారుల కోసం మొత్తం 14 టవర్స్‌లో 1440 ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు మంత్రి నారాయణ.

టైప్ -1లో 384 ఇళ్లు, టైప్ - 2లో 336 ఇళ్లు, గ్రూప్ -డీ అధికారుల కోసం 720 ఇళ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు.




## సోనూసూద్ గొప్ప మనసు..
## ప్రాణాలకు రిస్క్ అని తెలిసినా కూడా

సోనూసూద్ మంచితనం గురించి ఎంత చెప్పినా తక్కువే. ప్రపంచ దేశాలను గడగడలాడించిన కోవిడ్ మహమ్మారి సమయం నుంచి ఇప్పటి వరకు లేదనకుండా అడిగిన వారికి సాయం చేస్తూనే ఉన్నారు. తన అవసరం ఉన్న చోటుకు నేరుగా వెళుతున్నారు. స్వయంగా తన చేతుల్తోనే సాయం చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన పంజాబ్‌లో ఉన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. వరదల కారణంగా నష్టపోయిన గ్రామాల్లో పర్యటించటమే కాకుండా సాయం కూడా అందించనున్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'భాగ్‌పూ-ర్, సుల్తాన్ పూర్, లోధి, ఫిరోజ్‌పూర్, ఫలిల్కా, అజ్‌నాలకు వెళతాను. ఆ ప్రాంతాల్లో తిరిగి అక్కడి పరిస్థితులను తెలుసుకుంటాను. వర్షాల కారణంగా ఇళ్లు కూలిపోయాయి. ప్రజలు అన్ని రకాలుగా దెబ్బతిన్నారు. ఇక్కడి ప్రజలకు సాయం చేయటం అన్నది వారంలోనో.. పది రోజుల్లోనే అయ్యే పని కాదు. పంజాబ్ కోలుకోవటానికి కొన్ని నెలల సమయం పడుతుంది. పంజాబ్ కోసం నిలబడే వారు మాకు చాలా అవసరం. ఇళ్లు కూలిపోయి ఇబ్బంది పడుతున్నవారికి మేము ఇళ్లు కట్టించే ప్రయత్నం చేస్తాం. నేను ఇప్పుడే వెనక్కు తిరిగి వెళ్లిపోవడానికి రాలేదు. వీలైనన్ని వరద ప్రభావిత గ్రామాల్లో పర్యటిస్తాను' అని స్పష్టం చేశారు. కాగా, పంజాబ్‌లోని వరద ప్రభావిత గ్రామాల పరిస్థితి దారుణంగా ఉంది. దాదాపు 1998 గ్రామాలు తీవ్రంగా నష్టపోయాయి. 48 మంది ప్రజలు చనిపోయారు. 1.45 లక్షల మంది ప్రజలపై వరద ప్రభావం పడింది. భారీగా పంట నష్టం కూడా సంభవించింది. 50 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో వరదలు బీభత్సం సృష్టించాయి. అక్కడ పరిస్థితులు ఇంకా సాధారణ స్థితిలోకి రాలేదు. వర్షం పడుతూనే ఉంది. ఇలాంటి సమయంలో అక్కడికి వెళ్లటం రిస్క్ అని తెలిసినా సోనూసూద్ వెనకడుగు వేయటం లేదు.